WWW.SAKSHYAM.COM

ప్రజాహితమే మా అభిమతం

# సాక్ష్యం

తెలుగు దినపత్రిక

Telangana

హైదరాబాద్
గురువారం, 24 ఏప్రిల్ 2025
Published from Hyderabad, Karim nagar & Nalgonda, Vijayawada.

సంపుటి: 16 | సంచిక: 115
పేజీలు: 08 | వెల: రూ.2:00



## దిగొచ్చిన బంగారం ధరలు

### 3వేలకు పైగా తగ్గిన రేట్లు

న్యూఢిల్లీ,ఏప్రిల్ 23(సాక్ష్యం): అంతర్జాతీయ పరిణామాలతో దేశీయ మార్కెట్‌లో ఆల్‌టైమ్ గరిష్ఠానికి చేరిన బంగారం ధర బుధవారం కాస్త దిగొచ్చింది. 10 గ్రాముల పుత్తడి ధర దాదాపు రూ.3వేలు తగ్గింది. బుధవారం 11 గంటల సమయంలో బులియన్ మార్కెట్‌లో 24 క్యారెట్ల పసిడి ధర రూ.98,700గా ఉంది. అటు- వెండి ధర కూడా స్వల్పంగా తగ్గింది. బులియన్ మార్కెట్‌లో కిలో వెండి ధర రూ.98,720గా

మిగతా 2 లో..



## అఘోరీకి లింగ నిర్ధారణ పరీక్షలు

### న్యాయమూర్తి ఆదేశాలు

సంగారెడ్డి,ఏప్రిల్ 23(సాక్ష్యం): చీటింగ్ కేసులో అరెస్టయిన అఘోరీకి సంగారెడ్డి జైలు అధికారులు షాక్ ఇచ్చారు. ఆడ, మగ తేలకుండా ఏ బ్యారక్‌లోనూ ఉంచలేమంటూ అధికారులు తేల్చి చెప్పారు. అఘోరీని తిరిగి పంపించిన సంగారెడ్డి జైలు అధికారులు.. లింగ నిర్ధారణ జరిగితే గాని ఇక్కడ ఉంచుకోలేమని స్పష్టం చేశారు. న్యాయమూర్తి ఆదేశాల మేరకు

మిగతా 2 లో..



# భారీ ఉగ్రకుట్ర!?

## కాశ్మీర్ వివాదాన్ని అంతర్జాతీయం చేసే కుట్ర

- వాన్స్ పర్యటనలో ఉండగా ఉగ్రదాడి
- క్లింటన్ పర్యటన సమయంలోనూ ఇదే తరహా ఘటన
- ఉగ్రమూకలు సైనికి దుస్తుల్లో వచ్చి కాల్పులు
- సైన్యాన్ని చూసి వణికిపోయిన బాధితులు
- పోల్చుకోలేక వదిలిపెట్టమని ప్రాధేయపడిన ఇల్లాలు
- ఉగ్రదాడిలో వైమానిక దళ సభ్యుడు మృతి
- తేజ్ హైల్యాంగ్‌గా గుర్తింపు



న్యూఢిల్లీ,ఏప్రిల్ 23(సాక్ష్యం): జమ్మూ కాశ్మీర్ వివాదాన్ని అంతర్జాతీయ స్థాయిలో తెలియజేసేందుకే విదేశీ అతిథుల భారత పర్యటనలో ఉండగానే ఉగ్రవాదులు దాడులు చేస్తున్నారనే అనుమానాలు బలపడుతున్నాయి. అయితే, ప్రధాని మోడీ విదేశీ పర్యటనలో ఉ ండటం.. అమెరికా వైస్ ప్రెసిడెంట్ జేడీ వాన్స్ భారత్‌లో పర్యటన కొనసాగుతున్న సమయంలో పహల్గాం దాడి జరగడం గమనార్హం. అయితే, ఇలాంటి ఘటన సుమారు పాతికేళ్ల క్రితం జరిగింది. అంటే, 20 మార్చి 2000వ సంవత్సరంలో అనంత్‌నాగ్ జిల్లాలో ఛత్తీసింగ్‌పొరలో ఉగ్రవాదులు సుమారు 36 మందిని చంపేశారు. నాడు సిక్కు కమ్యూనిటీలోని వారే ఉగ్రవాదులకు టార్గెట్ అయ్యారు. వాస్తవానికి అదే సమయంలో అమెరికా అధ్యక్షుడు బిల్ క్లింటన్ న్యూ ఢిల్లీ పర్యటనలో ఉండగా.. అప్పుడు జమ్మూకశ్మీర్ అంశాన్ని అంతర్జాతీయం చేయాలనే లక్ష్యంతోనే పాకిస్థాన్ ఈ దాడికి పాల్పడినట్లు–

మిగతా 2 లో..

జమ్మూకశ్మీర్‌లో జరిగిన ఉగ్రదాడిని భారత్ సీరియస్‌గా తీసుకుంది. పహల్గాం దాడి నేపథ్యంలో ప్రధాని నరేంద్ర మోదీ నేతృత్వంలో జరిగిన కేబినెట్ మీటింగ్‌లో పలు సంచలన నిర్ణయాలు తీసుకుంది. పాకిస్థాన్ పౌరులు వెంటనే భారత్‌ను వీడాలని కేంద్ర విదేశాంగ శాఖ తేల్చి చెప్పింది. పాకిస్థాన్ పర్యటకులు, పౌరులు వెంటనే వెళ్లిపోవాలని ఆ దేశ పౌరులను భారత్‌లోకి అనుమతించేది లేదని స్పష్టం చేసింది.అటు పాక్ హైకమిషనర్‌ను సైతం దేశం విడిచి వెళ్లిపోవాలని ఆదేశించింది. అటారీ చెక్‌పోస్టును తక్షణమే నిలిపివేస్తున్నట్లు చెప్పిన కేంద్రం ఇండస్ వాటర్ ఒప్పందాన్ని కూడా నిలిపివేస్తున్నట్లు ప్రకటించింది. ప్రత్యేక వీసాలను నిలిపివేస్తున్నట్లు స్పష్టం చేసింది. కేబినెట్ కమిటీలో చర్చించిన అంశాలకు సంబంధించి భారత విదేశాంగశాఖ కార్యదర్శి విక్రమ్ మిస్రీ ఈ వివరాలు వెల్లడించారు.

## ఉగ్రదాడిపై భగ్గుమన్న భారతావని

- ముక్తకంఠంతో ఖండించిన యావత్
- కాశ్మీర్ నరమేథంపై సుప్రీం ఆగ్రహం
- ఉగ్రవాదుల పిరికిచర్యగా పేర్కొన్న ధర్మాసనం
- మృతుల కుటుంబాలకు ఘనంగా నివాళి
- ఉగ్రవాదులను ఊరికే వదలం
- తగిన మూల్యం చెల్లించుకోక తప్పదు
- ఘాటుగా హెచ్చరించిన రాజ్‌నాథ్ సింగ్
- బాధిత కుటుంబాలకు ఓదార్పు
- అండగా ఉంటామన్న అమిత్ షా

న్యూఢిల్లీ,ఏప్రిల్ 23(సాక్ష్యం): జమ్ముకశ్మీర్ పహల్గాంలో జరిగిన ఉగ్రదాడిపై యావత్ దేశం భగ్గుమంది. పర్యటకులపై ఉ గ్రవాదులు జరిపిన దాడిని సినీ, రాజకీయ, క్రీడా రంగాలకు చెందిన ప్రముఖులు సహా దేశ ప్రజలంతా ముక్తకంఠంతో ఖండించారు. ముష్కరుల దాడికి నిరసనగా శ్రీనగర్, డోగ్రా, కంగన్ సహా

మిగతా 2 లో..



## పాకిస్తాన్‌తో సింధు జల ఒప్పందం రద్దు

### ప్రధాని మోదీ కీలక నిర్ణయం

- భద్రతపై భద్రతా వ్యవహారాల కేబినెట్ కమిటీ సమావేశం
- అట్టారి చెక్ పోస్ట్ మూసివేతకు నిర్ణయం
- పాక్‌తో అన్నిరకాల దౌత్య సంబంధాల తెగదెంపులు

న్యూఢిల్లీ,ఏప్రిల్ 23(సాక్ష్యం): జమ్మూ కాశ్మీర్‌లోని పహల్గామ్‌లో జరిగిన ఉ గ్రవాద దాడికి సంబంధించి ప్రధానమంత్రి నివాసంలో భద్రతా వ్యవహారాల కేబినెట్ కమిటీ సమావేశం జరిగింది. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో హోంమంత్రి అమిత్ షా, రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్, విదేశాంగ మంత్రి డాక్టర్ ఎస్ జైశంకర్,

మిగతా 2 లో..

## పార్టీ పదవుల్లో సీనియర్లకే పెద్దపీట

- పీసీసీ అబర్వర్ల సమావేశంలో మీనాక్షి వెల్లడి
- సమావేశానికి రానివారి పేర్లు తొలగింపు
- మీనాక్షి నటరాజన్‌తో రాజగోపాల్ భేటీ
- జానారెడ్డిపై వ్యాఖ్యలకు వివరణ!



హైదరాబాద్,ఏప్రిల్ 23(సాక్ష్యం): కాంగ్రెస్ పార్టీ పదవుల్లో సీనియర్లకు పెద్ద పీట వేయనున్నారు. కాంగ్రెస్ రాష్ట్ర వ్యవహారాల ఇన్ చార్జీ మీనాక్షి నటరాజన్ ఆధ్వర్యంలో బుధవారంగాంధీభవన్ లో పీసీసీ అబ్జర్వర్ల సమావేశం జరిగింది. ఈ సమావేశానికి 70 మంది అబ్జర్వర్లను ఆహ్వానించగా.. మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరితోపాటు మరో ఐదుగురు రాలేదు. దీంతో వారని ఆ పదవి నుంచి తొలగించారు. అదే విధంగా మీటింగ్ కు ఆలస్యంగా వచ్చిన వారిపైనా వేటు- పడింది. 2017 నుంచి పార్టీలో ఉన్న వారికే పదవులు ఇవ్వాలని నిర్ణయం తీసుకున్నారు. మండల, బ్లాక్ అధ్యక్షుల నియామకం కోసం జిల్లాకు ఇద్దరు అబ్జర్వర్లను నియమిస్తున్నట్టు కాంగ్రెస్ ఇన్‌ఛార్జ్ మీనాక్షి నటరాజన్ తెలిపారు. ప్రతి మండలం నుంచి పార్టీ మండలాధ్యక్ష పదవి కోసం ఐదుగురి పేర్లను పంపాలని సూచించారు. అదే విధంగా బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్ష పదవి కోసం మూడు పేర్లను పీసీసీకి పంపాలని అబ్జర్వర్లకు

మిగతా 3 లో..

## కొత్త లోగోను ఆవిష్కరించిన హైడ్రా

హైదరాబాద్,ఏప్రిల్ 23(సాక్ష్యం): నగరంలోని ప్రభుత్వ స్థలాలు, చెరువుల పరిరక్షణకు కృషి చేస్తున్న హైడ్రా.. ఇకపై కొత్త లోగోతో తన కార్యకలాపాలను కొనసాగించనుంది. ఇన్నాళ్లు ఈవీడీఎం లోగోతోనే ప్రజల్లోకి వచ్చిన హైడ్రా.. తాజాగా లోగోను మార్చింది. హైదరాబాద్ నగరాన్ని సూచిస్తూ హెచ్(ఐ) అక్షరంపై నీటి బొట్టు ఉన్న లోగోను రూపొందించింది. జల సంరక్షణ చేపడుతూనే నగరాన్ని విపత్తుల నుంచి రక్షించుకుందామని సూచిస్తూ కొత్త లోగోను తీర్చిదిద్దారు. ఈ లోగోను అధికారికంగా




ఆమోదించిన హైడ్రా కమిషనర్ రంగనాథ్.. హైడ్రా కార్యాలయంతోపాటు– సిబ్బంది యూనిఫాం, వాహనాలపై కొత్త లోగోను ముద్రించాలని సిబ్బందిని ఆదేశించారు. కమిషనర్ ఆదేశాల మేరకు సిబ్బంది హైడ్రా అధికారిక సోషల్ మీడియా ఖాతాల్లో కొత్త లోగోను అప్‌డేట్ చేసింది.

## మే 22 నుంచి అడ్వాన్స్డ్ సప్లిమెంటరీ పరీక్షలు

హైదరాబాద్,ఏప్రిల్ 23(సాక్ష్యం): తెలంగాణ ఇంటర్ అడ్వాన్స్డ్ సప్లిమెంటరీ ఎగ్జామ్స్ టైమ్ టేబుల్‌ను బోర్డు విడుదల చేసింది. ఇంటర్ ప్రథమ సంవత్సరం, ద్వితీయ సంవత్సరం అడ్వాన్స్డ్ సప్లిమెంటరీ ఎగ్జామ్స్ తేదీలను ఖరారు చేశారు అధికారులు. మే 22 నుంచి మే 29 వరకు అడ్వాన్స్డ్ సప్లిమెంటరీ పరీక్షలు ఉంటాయని షెడ్యూల్ ఇచ్చారు. ప్రథమ సంవత్సరం పరీక్షలు ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు, సెకండ్ ఇయర్ ఎగ్జామ్స్ మధ్యాహ్నం 2.30 నుంచి సాయంత్రం 5.30 వరకు నిర్వహిస్తారు.



## జనతా గ్యారేజ్‌లా తెలంగాణ భవన్




- బాధితులకు అండగా గులాబీ జెండా
- రజతోత్సవ వేడుక ఏర్పాట్లను పరిశీలించిన కేటీఆర్
- కాశ్మీర్ ఉగ్రదాడి మృతులకు నివాళి

వరంగల్,ఏప్రిల్ 23(సాక్ష్యం): తెలంగాణ భవన్ ఒక జనతా గ్యారేజ్‌లా మారిందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. బాధితులకు అండగా నిలిచేది గులాబీ జెండా ఒక్కటే అని తెలిపారు. వరంగల్ జిల్లా ఎల్కతుర్తిలో ఈ నెల 27వ తేదీన బీఆర్ఎస్ రజతోత్సవ సభ ఏర్పాట్లను కేటీఆర్ పరిశీలించారు. ఈ సందర్భంగా పహల్గాం ఉగ్రదాడి ఘటనలో మరణించిన భారతీయులకు సభా ప్రాంగణం వద్ద రెండు నిమిషాల పాటు నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు ఒక ఉద్యమ సంస్థగా ఏర్పడి.. బోధించు, సమీకరించు, పోరాడు అనే ప్రజాస్వామ్య పద్ధతిలో తెలంగాణను సాధించాలనే నినాదంతో పురుడు పోసుకుంటున్న సంస్థ టీఆర్ఎస్ అని తెలిపారు.హిమాలయాల స్థాయికి తెలంగాణను తీసుకొచ్చి పార్టీ బీఆర్ఎస్ అని అన్నారు. ప్రజలు ఇచ్చిన బాధ్యతను అద్భుతంగా నిర్వహిస్తున్న పార్టీ బీఆర్ఎస్ అని తెలిపారు. దేశం మొత్తంలో గుర్తింపు తెచ్చుకున్న పార్టీ బీఆర్ఎస్ అని పేర్కొన్నారు. తెలంగాణ ప్రజల గుండె ధైర్యం గులాబీ జెండా అని చెప్పారు. రాష్ట్రంలో ఏ వర్గ ప్రజలకు కష్టమొచ్చినా తెలంగాణ భవన్‌కు వస్తున్నారని అన్నారు. జనతా గ్యారేజీ మాదిరిగా ప్రజల కోసం పనిచేస్తున్న పార్టీ బీఆర్ఎస్ అని వ్యాఖ్యానించారు. రాష్ట్ర ప్రజలందరూ గులాబీ జెండాకు జై కొడుతున్నారని చెప్పారు. రజతోత్సవ సభకు వరంగల్ వేదిక కావడం గర్వకారణమని కేటీఆర్ అన్నారు. ఎల్కతుర్తి సభకు వచ్చే వారికి

మిగతా 3 లో..

## ప్రశాంతంగా ముగిసిన ఎమ్మెల్సీ ఎన్నిక

- ఓటు హక్కు వినియోగించుకున్న 66మంది
- 25న కౌంటింగ్‌కు ఏర్పాట్లు



హైదరాబాద్,ఏప్రిల్ 23(సాక్ష్యం): హైదరాబాద్ జిల్లా స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ ప్రశాంతంగా ముగిసింది. మొత్తం 77.56 శాతం ఓటింగ్ నమోదు అయ్యింది. 66 మంది బీజేపీ, కాంగ్రెస్, ఎంఐఎం కార్పొరేటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. అలాగే 22 మంది బీజేపీ, కాంగ్రెస్, ఎంఐఎం ఎంపీలు, ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలు ఈ ఎన్నికలో ఓటు వేయగా.. బీఆర్ఎస్ మినహా అన్ని పార్టీల ఎక్స్ అఫీషియో, కార్పొరేటర్లు ఓటింగ్‌లో పాల్గొన్నారు. బుధవారం ఉదయం 8 గంటలకు పోలింగ్

మిగతా 3 లో..

# సంపాదకీయం

## నాటి పాలకుల పాపమే నేటి కాశ్మీర్ హింస !

దేశ విభజన తెచ్చి పెట్టిన చిచ్చు ఇంకా రావణ కాష్టంలా కాలుతూనే ఉంది. మత ప్రాతిపదికన దేశాన్ని ముక్కలు చేసిన కాంగ్రెస్ పెద్దలు ఇప్పుడు సమాధానం చెప్పడం లేదు. ఆనాడు దేశాన్ని విభజించకుండా మహాత్ముడు కూడా అడ్డుకోలేక పోయాడు. కేవలం నెహ్రూకు ప్రధాని పదవి కావాలన్న పట్టుదలతో దేశం ముక్కలైనా ఫర్వాలేదన్న రీతిలో ఆనాడు వ్యవహరించారు. దాని ఫలితాలను నేటికీ అనుభవిస్తున్నారు. సరిగ్గా దేశ విభజన జరగక పోడం, కాశ్మీర్ విషయంలో నాన్చివేత ధోరణి, 370 అధికరణ, యుద్దాల్లో ఓడిన పాక్‌ను దయతలచి వదిలి పెట్టడం లాంటివన్నీ ఇవాళ మనకు గుదిబండగా మారాయి. ఆనాడే పటిష్టమైన విధానాలు అవలంబించి, ఆక్రమిత కాశ్మీర్‌ను స్వాధీనం చేసుకుని, పక్కాగా విభజన ఒప్పందాలు చేసుకుని ఉంటే ఇవాళ పాక్ తీవ్రవాదం నుంచి ముప్పును ఎదుర్కొని ఉండేవారం కాదు. ఆనాటి పాలకులు దూరదృష్టి లోపం కారణంగా దేశం ఇవాళ మూల్యం చెల్లించుకోవాల్సి వస్తోంది.ఇకపోతే కాశ్మీర్‌లో 370 ఆర్టికల్ రద్దయితే స్వాగతించాల్సిన కాంగ్రెస్ ఇతర పార్టీలు, ఎంఐఎం వంటి మతఛాందస పార్టీలు సంకుచిత రాజకీయాలు ప్రదర్శించాయి. ఇప్పటికీ ప్రదర్శిస్తున్నాయి. లక్షలాది మంది కాశ్మీరీ పండిట్లను ఊచకోత కోసినా, మతమార్పిళ్లు చేసినా పట్టించుకోని కాంగ్రెస్ తదితర పార్టీలు ఆర్టికల్ 370 గురించి చేసిన ప్రకటనలు ఉగ్రవాదులకు ఊతం ఇస్తున్నాయి. ఈ విషయంలో ఉగ్రవాదులకు అండ దక్కుతుందంటే అది మన పార్టీలు అవలంబిస్తున్న రాజకీయ వైఖరి అని చెప్పక తప్పదు. తాజాగా కాశ్మీర్‌లో నరమేథం అన్నది కేవలం... ఉగ్రదాడిగా చూడరాదు. పనిగట్టుకుని హిందువులే లక్ష్యంగా చేసిన దాడి. ఇది ముస్లిం ఉగ్రవాదుల పనే అయినా...ప్రపంచవ్యాప్తంగా ఉన్న ముస్లిం సమాజం దీనిని ఖండించాలి. ఇలాంటి మతఛాందసాన్ని ఒప్పుకోబోమని ఉగ్రవాదులకు సందేశం ఇవ్వాలి. అలా చేయకుంటే వారి నిజాయితీ లేనివారుగా గుర్తించాలి. ముందుగా మనదేశంలో ఉన్న ముస్లిం పార్టీలు, ఎంఐఎం లాంటి పార్టీలు ఇందుకు బహిరంగా ప్రకటనలు చేసి ఉగ్రవాదుల దుశ్చర్యలను నిలదీయాలి. నిరసించాలి. పాలకపక్షంగా ఉన్న ఫరూక్ అబ్దుల్లా పార్టీ, మెహబూబా ముఫ్తీ పార్టీలు కూడా అసవరమైన నిరసన ప్రదర్శనలు చేయాలి. పాక్ తీరును ఎండగట్టాలి. కానీ పాక్ పాటపాడే వీరు అలా చేస్తారని అనుకోవడం భ్రమే అవుతుంది. కశ్మీర్ భూమిపై మరోసారి భారతీయుల ముఖ్యంగా హిందువలను లక్ష్యంగా చేసుకుని చేసిన దాడిని ఏ మాత్రం క్షమించరాని నేరంగా చూడాలి. కాశ్మీర్‌లోనే కాదు..దేశంలో ఉగ్రవాదుల చర్యలను ఉపేక్షించరాదు. శాంతి వచనాలు పలకుతూ పోతే వారికి బుద్ది రాదు. సెలవుల్లో ఆహ్లాదంగా గడుపుదామని పహల్గామ్ సందర్శించ డానికి వెళ్లిన పర్యాటకులు లక్ష్యంగా ముష్కర మూక జరిపిన దాడిని ఒక్క ఖండనతో వదిలిపెట్టరాదు. కొత్తగా పెళ్లయిన జంటలు ఆనందంగా కాలక్షేపం చేద్దామని వెళితే భర్త కాటికి చేరగా భార్య గూడు చెదరి కన్నీరు మున్నీరయ్యింది. ఇప్పటివరకు కాశ్మీర్‌లో పర్యాటకులపై జరిగిన అతిపెద్ద ఉగ్రవాద దాడిగా దీనిని పరిగణిస్తున్నారు. ఇందులో 28 మంది మరణించిన తీరు ఉగ్రవాదుల రాక్షస కాండకు నిదర్శనంగా చూడాలి. కాందహార్ విమానం హైజాక్ చేసినప్పుడు కూడా ఇలాగే ఉగ్రమూకలు ఎందరినో పొట్టన పెట్టుకున్నారు. పాకిస్థాన్ కేంద్రంగా ఉగ్ర కార్యకలాపాలు సాగిస్తున్న 'లష్కరే తయ్యిబా' అనుబంధ విభాగం 'ద రెసిస్టెన్స్ ఫ్రంట్' ఈ దాడికి తెగబడినట్లు ప్రకటించుకుంది. సైనికుల దుస్తుల్లో వచ్చిన అయిదుగురు ముష్కరులు ఈ ఘాతుకానికి పాల్పడ్డారని స్పష్టమయ్యింది. కాల్పుల అనంతరం సమీప అడవుల్లోకి పారిపోవడంతో భద్రతా సిబ్బంది వారికోసం గాలిస్తున్నారు. అయితే.. ఇప్పుడు ఈ దాడి వెనక పాకిస్థాన్ హస్తం ఉందన్నదానికి అనుమానాలు అక్కర్లేదు. మనదేశంలో ఏ దాడి జరిగినా దాని మూలాలు అక్కడే ఉంటున్నాయి. ఇటీవల దాయాది దేశంపాక్ ఆర్మీచీఫ్ అసిమ్ మునీర్ మళ్లీ కశ్మీర్ అంశాన్ని లేవనెత్తారు. అది తమ జీవనాడి అని, దానిని మర్చిపోలేమని వ్యాఖ్యానించారు. విదేశాల్లో నివసిస్తోన్న పాకిస్థానీయులంతా దేశ రాయబారులు. మీరు ఉన్నతమైన భావజాలం, సంస్కృతికి చెందినవారనే విషయాన్ని మర్చిపోకూడదు. మీరు మీ పిల్లలకు పాక్ స్టోరీ చెప్పాలి. హిందువులతో పోలిస్తే మనం భిన్నమని మన పూర్వీకులు భావించారు. మన సంస్కృతి, ఆచార సంప్రదాయాలు, ఆశయాలు భిన్నం. అదే రెండు దేశాల సిద్ధాంతానికి పునాది వేసింది. ఈ దేశం ఏర్పాటు– కోసం మన పూర్వీకులు ఎంతో పోరాడారు. ఈ స్టోరీని తర్వాత తరాలకు చెప్పడం మర్చిపోవద్దు. అప్పుడే వారికి పాకిస్థాన్‌తో ఉన్న బంధం దృఢంగా ఉంటుందంటూ చేసిన వ్యాఖ్యలు ఏ రకంగా ఉగ్రవాదాన్ని ప్రేరేపించేదిగా ఉంది. నిజానికి భారత్‌లో వీరంతా ఎక్కడి వారు...ఎందుకు హిందువులతో పోరాడారు అన్న చరిత్ర కూడా చెప్పివుంటే బాగుండేది. ఓ రకంగా భారత్‌లో ఉగ్రదాడికి ఆర్మీ చీఫ్ మునీర్ వ్యాఖ్యలు ఊపిరి పోశాయని చెప్పాలి. అలాగే కశ్మీర్ గురించి మాట్లాడుతూ.. ఈ విషయంలో మా వైఖరి స్పష్టం. కశ్మీర్ సోదరులను మేం అలా వదిలేయం అంటూ బీరాలు పలికారు. నిజానికి కాశ్మీర్ చరిత్ర,భారతదేశ చరిత్ర తెలియని మూర్ఖుడుగా అతడిని గుర్తించాలి. మొత్తంగా పాక్ ఆర్మీ చీఫ్ వ్యాఖ్యలు చేసిన వారంలోపే దాడి జరిగిందన్నది గుర్తించాలి. దీంతో పాకిస్థాన్ సైన్యం, పాక్ ప్రభుత్వంపై కూడా అనుమానాలు బలపడుతున్నాయి. ఈ దాడికి పాకిస్థాన్ కేంద్రంగా పనిచేస్తున్న ఉగ్రవాదులను నిందిస్తూ భారతదేశం వైపు నుంచి ఇప్పటివరకు ఎటువంటి అధికారిక వ్యాఖ్య వెలువడ నప్పటికీ.. పాకిస్థాన్ రక్షణ మంత్రి ఖ్వాజా ఆసిఫ్ ముందుగానే స్పందించడంపై తీవ్ర అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఇప్పటి వరకు భారత ప్రభుత్వం లేదా భారత సైన్యం ఈ దాడిపై ఎలాంటి ప్రకటన చేయలేదు. కానీ.. ఈ ఉగ్రదాడితో పాకిస్థాన్ కు ఎటువంటి సంబంధం లేదు. ఇదంతా ఆదేశంలో పుట్టిందే. భారత ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఆ దేశంలోని వివిధ రాష్ట్రాలలో ఉద్యమాలు, విప్లవాలు జరుగుతున్నాయి. ఒకటి కాదు, రెండు కాదు.. డజన్ల కొద్దీ ఉద్యమాలు జరుగుతున్నాయి. నాగాలాండ్ నుంచి కాశ్మీర్ వరకు, దక్షిణాన ఛత్తీస్‌గఢ్, మణిపూర్ లాంటి ప్రదేశాలన్నింటిలోనూ భారత ప్రభుత్వానికి వ్యతిరేకంగా నిరసనలు జరుగుతున్నాయని పేర్కొన్నారు. ఈ వరుస ఘటనలు చూస్తుంటే పాకిస్థాన్‌పైనే అనేక అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. మొత్తంగా ఈ నరమేధంతో మనం మరింత అప్రమత్తం కావాలి. ఉగ్రవాదుల ఏరివేతలో మరితం కఠినంగా ఉండాలి. బుజ్జగింపు రాజకీయాలు చేసే పార్టీలను ప్రజలు నిలదీయాలి. కాశ్మీర్ 370 ఆర్టికల్ గురించి మాట్లాడే కాంగ్రెస్, ఎంఐఎం , అబ్దుల్లా పార్టీలను ఎండగట్టాలి. ప్రజలు ఒక్కటిగా నిలబడి బాధిత కుటుంబాలకు భరోసా ఇవ్వాలి.

# భారీ ఉగ్రకుట్ర!?

మొదటిపేజీ తరువాయి..

అందరు భావించారు. కాగా, నాడు ఉగ్రమూకలు భారీ తుపాకులు, రెండు సైనిక వాహనాల్లో ఛత్తీసింగ్‌పొర గ్రామంలోకి చొరబడి.. ఇంటింటికీ తిరిగి తమను సైనిక సిబ్బందిగా చెప్పుకొని.. తనిఖీల నిమిత్తం పురుషులు అందరు బయటకు రావాలని ఆదేశాలు జారీ చేశారు.. ఆ తర్వాత వారందరినీ గురుద్వారా దగ్గర ఉంచి కాల్చి చంపేశారు. దీంతో భారత సైన్యమే ఆ పని చేసిందన్నట్లు– అక్కడిని వారిని ఈ ఉగ్రవాదులు నమ్మించేలా నినాదాలు కూడా చేశారు. కానీ, చివరికి దర్యాప్తు సంస్థలు పాక్ ఉగ్రవాదుల హస్తం ఉన్నట్లు తేల్చాయి. కాగా, ఇప్పుడు.. పహల్గాంలో ఉగ్ర దాడికి.. గతంలో జరిగిన ఛత్తీసింగ్‌పొర నరమేధానికి చాలా దగ్గరి సంబంధాలు ఉన్నట్లు కనిపిస్తున్నాయి. ప్రస్తుతం భారత్‌లో అమెరికా ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్ కుటు–ంబంతో కలిసి పర్యటిస్తున్నారు. మరోవైపు భారత ప్రధాని మోడీ సౌదీ అరేబియా పర్యటనకు వెళ్లారు. ఇదే సరైన సమయంగా భావించిన ఉగ్రవాదులు ఇండియన్ ఆర్మీ దుస్తుల్లో వెళ్లి పహల్గామ్‌కు వచ్చిన పర్యటకుల మతంతో పాటు ఐడీలను పరిశీలించి మరీ దాడి చేశారు. హిందువులనే టార్గెట్ గా చేసుకుని చంపేయడం గమనార్హం. జమ్మూకశ్మీర్‌లోని పహల్గాం సమీప బైసరన్ లోయలో సైనికుల దుస్తుల్లో వచ్చిన అయిదుగురు ముష్కరులు మహిళలు, చిన్నారులను వదిలిపెట్టి పురుషులే లక్ష్యంగా దాడులు చేయడంతో 28 మంది పర్యటకులు ప్రాణాలు కోల్పోయారు. ఈ క్రూరమైన దాడిలో బయటపడిన బాధితులు తీవ్ర భయభ్రాంతులకు గురయ్యారు. ఉగ్రదాడి సమాచారం అందుకున్న సైనికులు ఘటనా స్థలానికి వెళ్లి.. వారిని రక్షించడానికి ప్రయత్నిస్తుండగా అక్కడ ఉన్న పర్యటకులు.. వారు కూడా ఉగ్రవాదులే అనుకొని భయంతో వణికి పోయారు. సైనికుల దుస్తుల్లో రావడం వల్ల పర్యాటకులు ముందుగా ప్రమాదాన్ని గుర్తించలేదు. అందుకే సాయం చేయడానికి వచ్చిన అసలు భారత సైపనికులను చూసి కూడా వణికిపోయారు. ఉగ్రవాదులు మళ్లీ ఆర్మీ దుస్తుల్లో తమపై దాడి చేయడానికి వచ్చారేమో అనుకొని సైనికులను చూసిన ఓ మహిళ తన చిన్నారిని ఏమీ చేయొద్దని బోరున విలపిస్తూ.. చేతులు జోడించి వారిని వేడుకుంది. ఇతర పర్యటకులు కూడా భయంతో తమ పిల్లలను దాచడానికి ప్రయత్నించారు. ఓ సైనికుడు వారికి ధైర్యం చెప్తూ.. తాము భారత ఆర్మీ నుంచి.. మిమ్మల్ని రక్షించడానికే ఇక్కడికి వచ్చామని భరోసా ఇచ్చారు. దీనికి సంబంధించిన దృశ్యాలు సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. ఉగ్రవాద దాడిలో తన భర్త మరణాన్ని చూసి షాక్‌కు గురైన ఆ మహిళ అందులో నుంచి బయటకు రాలేకపోతున్నారని.. ఆ బాధలో రోదిస్తూనే ఉన్నారని భద్రతా బలగాలు పేర్కొన్నాయి. కశ్మీర్‌లో పౌరులపై జరిగిన అత్యంత దారుణమైన ఉగ్రదాడుల్లో ఇది ఒకటి. పాకిస్థాన్‌కు చెందిన నిషేధిత 'లష్కరే తయ్యిబా' అనుబంధ విభాగం 'ద రెసిస్టెన్స్ ఫ్రంట్' ఈ మారణహోమానికి తెగబడినట్లు ప్రకటించుకుంది. సైనికుల దుస్తుల్లో వచ్చిన అయిదుగురు ముష్కరులు ఈ ఘాతుకానికి పాల్పడ్డారని తెలుస్తోంది. మంగళవారం మధ్యాహ్నం 3 గంటల సమయంలో ఈ దారుణం చోటుచేసుకుంది. దుండగులు అతి సమీపం నుంచి తుపాకులు ఎక్కుపెట్టి తూటాల వర్షం కురిపించారు. మహిళలు, చిన్నారులను వదిలిపెట్టి పురుషులే లక్ష్యంగా దాడి చేశారు. 28 మంది పర్యటకులు ప్రాణాలు కోల్పోయారు. పదుల సంఖ్యలో గాయపడ్డారు. కాల్పుల శబ్దం విని అప్రమత్తమైన భద్రతా బలగాలు హుటాహుటిన ఘటనాస్థలికి చేరుకొని ఉగ్రవాదుల కోసం వేట మొదలుపెట్టాయి. ప్రధాని మోదీ సూచన మేరకు కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా మంగళవారం రాత్రి శ్రీనగర్‌కు చేరుకున్నారు. మృతుల్లో ఇద్దరు విదేశీయులు ఉన్నట్లు అధికారులు గుర్తించారు. పహల్గామ్ దాడిలో మరో భారత వైమానిక దళ సభ్యుడు కార్పోరల్ తేజ్ హైల్యాంగ్ (30) చనిపోయాడు. సెలవుల్లో భార్యతో కలిసి కాశ్మీర్‌లోని పహల్గామ్ వెళ్లాడు. మంగళవారం మధ్యాహ్న సమయంలో భార్యతో కలిసి విహరిస్తుండగా ఒక్కసారిగా ఉగ్రవాదులు తెగబడ్డారు. ఈ దాడిలో అరుణాచల్ ప్రదేశ్‌లోని జిరోల్‌లోని తాజాంగ్ గ్రామానికి తేజ్ హైల్యాంగ్ ప్రాణాలు వదిలారు. ప్రస్తుతం ఆయన శ్రీనగర్‌లోని భారత వైమానిక దళ స్థావరంలోనే విధులు నిర్వర్తిస్తున్నారు. తేజ్ హైల్యాంగ్ మృతి పట్ల అరుణాచల్ ప్రదేశ్ ముఖ్యమంత్రి పెమా ఖండు సంతాపం తెలిపారు. తేజ్ హైల్యాంగ్ మృతి పట్ల తీవ్ర దిగ్భ్రాంతికి గురైనట్లు– చెప్పారు. భార్యతో ఉండగా ఉగ్రవాదులు ప్రాణాలు తీయడం విచారకరమన్నారు. దేశం కోసం ధైర్యంగా, గౌరవంగా సేవ చేశారని గుర్తుచేశారు. ఈ మరణవార్త కుటుంబ సభ్యులకు తీరని లోటు అన్నారు. దు:ఖ సమయంలో కుటుంబ సభ్యులకు ధైర్యాన్ని.. ఓదార్పు ఇవ్వాలని కోరారు.

పహల్గామ్ ఉగ్రవాద దాడిలో దాదాపు 8–10 మంది ఉగ్రవాదులు పాల్గొన్నట్లు– సమాచారం. 5–7 మంది ఉగ్రవాదులు పాకిస్తాన్‌కు చెందినవారని అనుమానిస్తున్నట్లు తెలుస్తోంది. దాడి చేసింది తామేనని ది రెసిస్టెన్స్ ఫ్రంట్(టీ–ఆర్ఎఫ్) ప్రకటించింది. ఈ ఉగ్రవాదులంతా కేవలం పురుషులను మాత్రమే టార్గెట్ చేసుకున్నారు. మహిళలు, పిల్లల్ని ఏమి చేయలేదు. వారి జోలికి కూడా రాలేదు. ఒకవేళ అడ్డొచ్చినా.. ఏమీ చేయలేదు. ఇక ముస్లిమా కాదా అని వివరాలు అడిగి తెలుసుకున్నాకే కాల్చారు. ఐడీ కార్డులో పేరు చూసి మరీ కాల్చేశారని ప్రత్యక్ష సాక్షులు చెబుతున్నారు. పర్యాటక కేంద్రమైన పహల్గామ్‌లో మంగళవారం మధ్యాహ్నం జరిగిన కాల్పుల్లో ఇద్దరు విదేశీయులు సహా 28 మంది మరణించారు. యూఏఈ, నేపాల్‌కు చెందిన ఇద్దరు విదేశీయులు ఉన్నట్లు స్థానిక అధికారులు తెలిపారు. ఇక ఈ ఉగ్ర దాడిని ప్రపంచ దేశాలు తీవ్రంగా ఖండించాయి. భారత్‌కు అండగా ఉంటామని అమెరికా, రష్యా, ఇజ్రాయెల్ ప్రకటించాయి. ఇక సౌదీ అరేబియా పర్యటనలో ఉన్న ప్రధాని మోడీ.. ఉగ్ర దాడి వార్త తెలుసుకున్న వెంటనే హుటాహుటినా భారత్‌కు బయల్దేరి వచ్చేశారు.

## అఘోరీకి లింగ నిర్ధారణ పరీక్షలు

మొదటిపేజీ తరువాయి..

డాక్టర్ల వైద్య పరీక్షల అనంతరం లింగ నిర్ధారణ జరిగే అవకాశం ఉంది. పరీక్షల తర్వాత చంచల్ గూడ జైలుకు తరలించే అవకాశం ఉంది. కాగా, తెలుగు రాష్ట్రాల్లో సంచలనంగా మారిన అఘోరీని పోలీసులు ఎట్టకేలకు అరెస్ట్ చేసిన సంగతి తెలిసిందే. ఓ మహిళను మోసం చేసిన కేసులో అఘోరీని చేవెళ్ల కోర్టులో హాజరుపర్చగా.. న్యాయమూర్తి 14 రోజులు రిమాండ్ విధించారు. మరో వైపు, సంగారెడ్డి జైలుకు తరలిస్తున్న సమయంలో అఘోరీ అరుపులతో హడావుడి చేశాడు. తన భార్య వర్షిణిని తనతోనే ఉంచాలంటూ పట్టుబట్టాడు. కాగా .. లేడీ అఘోరీ ఘటన రెండు తెలుగు రాష్ట్రాల్లో సంచలనంగా మారింది. ఈ క్రమంలో యూపీలో ఇటీవల మోకీలా పోలీసులు లేడీ అఘోరీని అరెస్టు చేసి హైదరబాద్ కు తరలించారు. అంతే కాకుండా.. నగ్నపూజల పేరిట లేడీ ప్రొడ్యూసర్ నుంచి రూ.10 లక్షలు తీసుకుని అఘోరీ మోసానికి పాల్పడిందని ఘటన ప్రస్తుతం వెలుగులోకి వచ్చింది. దీనిపై మహిళ మోకీలా పీఎస్ లో ఫిర్యాదు చేశారు. అయితే.. దీనిపై ప్రస్తుతం.. మోకీలా పోలీసులు యూపీకి వెళ్లి మరీ లేడీ అఘోరీని అరెస్ట్ చేసి హైదరబాద్ కు తరలించారు. అంతేకాకుండా.. అఘోరీని చెవెళ్ల కోర్టులో హజరుపరిచారు. కోర్టు అఘోరీకి 14 రోజుల పాటు రిమాండ్ విధించింది. ఇదిలా ఉండగా.. ప్రస్తుతం లేడీ అఘోరీకి కోర్టు వారు రిమాండ్ విధించిన తర్వాత కోర్టు బైట చేసిన కామెంట్స్ ప్రస్తుతం దుమారంగా మారాయి. ప్రస్తుతం కేసు కోర్టు పరిధిలో ఉందని.. పోలీసులకు అన్ని విధాలుగా సహకరిస్తానని లేడీ అఘోరీ కామెంట్స్ చేశారు. అంతే కాకుండా.. తన భార్య శ్రీవర్షిని తనతో పాటే జైలులో ఉంటుందని కూడా అఘోరీ మాట్లాడటం ప్రస్తుతం చర్చనీయంశంగా మారింది. ఇదిలా ఉండగా.. నగ్న పూజల పేరుతో రూ.10 లక్షలు తీసుకుని లేడీ అఘోరీ మోసం చేసిందని, అడిగితే బెదిరిస్తున్నదని ఒక మహిళ పోలీసులను ఆశ్రయించింది. ఈ మేరకు మోకిలా పోలీసులు చీటింగ్, బెదిరింపుల కేసు నమోదు చేసి విచారణ చేపట్టారు. యూపీలో అరెస్ట్ చేసి హైదరాబాద్ కు తరలించి.. చెవెళ్ల కోర్టులో హజరుపర్చారు. కోర్టు లేడీ అఘోరీకి 14 రోజులు రిమాండ్ విధించింది. అయితే.. జైలులో అఘోరీకి.. మహిళల బ్యారక్ కేటాయిస్తారా..?.. లేదా పురుషుల బ్యారక్ కేటాయిస్తారా..?.. ప్రత్యేకంగా వేరే బ్యారక్ కేటాయిస్తారా..?.. అనే దానిపై నెటిజన్లు సోషల్ మీడియాలో కామెంట్లను వైరల్ చేస్తున్నారు.

## పాకిస్తాన్‌తో సింధు జల ఒప్పందం రద్దు

మొదటిపేజీ తరువాయి..

ఎన్ఎస్ఏ అజిత్ దోవల్ తదితరులు పాల్గొన్నారు. ఈ సమావేశంలో విదేశాంగ కార్యదర్శి విక్రమ్ మిస్రీ కూడా పాల్గొన్నారని అధికారులు తెలిపారు. ఈ



సమావేశం తర్వాత పాకిస్తాన్‌తో సింధు జల ఒప్పందాన్ని రద్దు చేసుకున్నట్లు విదేశాంగ కార్యదర్శి విక్రమ్ మిస్రీ తెలిపారు. అట్టారి చెక్ పోస్ట్‌ను వెంటనే మూసివేయాలని భద్రతా వ్యవహారాల కేబినెట్ కమిటీ నిర్ణయించింది. పహల్గామ్ ఉగ్రవాద దాడి గురించి ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నేతృత్వంలోని భద్రతా వ్యవహారాల కేబినెట్ కమిటీకి వివరంగా వివరించినట్లు విదేశాంగ కార్యదర్శి విక్రమ్ మిస్రీ తెలిపారు. ఆ తర్వాత అనేక ముఖ్యమైన నిర్ణయాలు తీసుకున్నారు. పహల్గామ్ దాడిలో 25 మంది భారతీయులు, ఒక నేపాలీ పౌరుడు మరణించారు. ఇంకా చాలా మంది గాయపడ్డారని విదేశాంగ కార్యదర్శి విక్రమ్ మిస్రీ తెలిపారు. ఈ దాడిని సీసీఎస్ తీవ్రంగా ఖండించింది. బాధితుల కుటుంబాలకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ అండగా నిలవాలని నిర్ణయించింది. గాయపడినవారు త్వరగా కోలుకోవాలని ఆశిస్తున్నట్లు ఆయన అన్నారు. ఉగ్రవాదం పట్ల ఎలాంటి సహనాన్ని ప్రదర్శించకూడదని సీసీఎస్ నిర్ణయించిందన్నారు. పాకిస్తాన్ సీమాంతర ఉగ్రవాదానికి విశ్వసనీయంగా, తిరుగులేని విధంగా మద్దతు ఇవ్వడం మానుకునే వరకు 1960 నాటి సింధు జల ఒప్పందం తక్షణమే నిలిపివేయాలని నిర్ణయం.అట్టారి ఇంటిగ్రేటెడ్ చెక్ పోస్ట్ తక్షణమే మూసివేయడం జరగుతుంది. చెల్లుబాటు అయ్యే అనుమతితో సరిహద్దు దాటిన వారు 2025 మే 1 లోపు ఆ మార్గం ద్వారా తిరిగి రావచ్చు.సార్క్ వీసా మినహాయింపు పథకం (%హాఎజుూ%) వీసా కింద పాకిస్తానీ జాతీయులు భారతదేశానికి ప్రయాణించడానికి వీలులేదు. పాకిస్తానీ జాతీయులకు గతంలో జారీ చేసిన %హాఎజుూ% వీసాలు రద్దు.%హాఎజుూ% వీసా కింద ప్రస్తుతం భారతదేశంలో ఉన్న ఏ పాకిస్తానీ జాతీయుడైనా భారతదేశం విడిచి వెళ్ళడానికి 48 గంటల గడువు.న్యూఢిల్లీలోని పాకిస్తాన్ హైకమిషన్‌లోని రక్షణ, సైనిక, నావికా, వైమానిక సలహాదారులను పర్సనా నాన్ గ్రాటాగా ప్రకటించారు. భారతదేశం విడిచి వెళ్ళడానికి ఒక వారం గడువు ఇస్తూ నిర్ణయం. ఇస్లామాబాద్‌లోని భారత హైకమిషన్ నుండి భారతదేశం తన రక్షణ, నావికాదళ, వైమానిక సలహాదారులను ఉపసంహరించుకుంది. సంబంధిత హై కమిషన్ల రద్దు.న్యూఢిల్లీలోని పాకిస్తాన్ హైకమిషన్‌లోని రక్షణ, సైనిక, నావికా, వైమానిక సలహాదారులను పర్సనాలిటీ నాన్ గ్రాటాగా ప్రకటించారు. వారు భారతదేశం విడిచి వెళ్ళడానికి ఒక వారం సమయం ఇచ్చింది భారత ప్రభుత్వం. ఇస్లామాబాద్‌లోని భారత హైకమిషన్ నుండి భారతదేశం తన రక్షణ, నావికాదళ, వైమానిక సలహాదారులను వెనక్కి పిలిపిస్తుంది. ఈ పదవులను సంబంధిత హైకమిషన్లలో రద్దు చేసినట్లు సీసీఎస్ నిర్ణయించింది. సర్వీస్ అడ్వైజర్లకు చెందిన ఐదుగురు సహాయక సిబ్బందిని కూడా రెండు హైకమిషన్ల నుండి వెనక్కి పిలిపిస్తారు. 2025 మే 01 నాటికి మరింత తగ్గించడం ద్వారా మొత్తం హైకమిషన్ల సంఖ్య ప్రస్తుత 55 నుండి 30కి తగ్గుతుంది అని విదేశాంగ కార్యదర్శి విక్రమ్ మిస్రీ అన్నారు. వీసాలను రద్దు చేసింది. పాక్ పౌరులను ఎట్టిపరిస్థితుల్లో భారత్ లోకి అనుమతించేదిలేదని భారత్ తెల్చిచెప్పింది. పాక్.. రాయబార కార్యలయ సిబ్బందిని.. 50 నుంచి 30 కి తగ్గించారు. భారత్ లో ఉన్న పాక్ వారు.. 48 గంటల్లో వెళ్లిపొవాలని భారత్ హుకుం జారీ చేసింది.భారత్ పహల్ గామ్ ఘటనపై చాలా సీరియస్ గా ఉంది. అయితే.. గతంలో.. ఉరి, పుల్వామా తర్వాత కూడా సింధు జల ఒప్పందం నిలిపివేయబడలేదు. కానీ .. అమాయక పర్యాటకులపై పహల్గామ్ ఉగ్రవాద దాడి ఘటనను మాత్రం భారత్ చాలా సీరియస్ గా తీసుకుంది.

## దిగొచ్చిన బంగారం ధరలు


మొదటిపేజీ తరువాయి..

ఉంది. మంగళవారం నాటి మల్టీ కమోడిటీ-ఎక్స్ఛేంజీ ట్రేడింగ్‌లో జూన్ నెల డెలివరీ కాంట్రాక్ట్ ధర ఇంట్రాడేలో రూ.99,358 వద్ద సరికొత్త రికార్డును తాకిన సంగతి తెలిసిందే. బుధవారం ఈ ధర కూడా తగ్గుముఖం పట్టింది. నేడు రూ.96,500 వద్ద ప్రారంభమైన ఈ ధర.. ఇంట్రాడేలో రూ.95,457 వద్ద కనిష్ఠాన్ని తాకింది. అంతర్జాతీయ మార్కెట్‌లోనూ ఔన్సు బంగారం ధర 3,320.40 డాలర్లు పలికింది. నిన్న ఈ ధర 3,467 డాలర్లు దాటింది. చైనాతో వాణిజ్య ఒప్పందంపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సానుకూల వ్యాఖ్యలు చేయడంతో అగ్రరాజ్య మార్కెట్లు- లాభాలను దక్కించుకున్నాయి. డాలర్ విలువ కూడా బలపడుతోంది. ఈ పరిణామాలన్నీ బంగారం ధరపై ప్రభావం చూపించాయని నిపుణులు చెబుతున్నారు. వాణిజ్య ఉద్రిక్తతలు తగ్గుముఖం పట్టడం, అంతర్జాతీయ మార్కెట్లు- పసిడి ధరను ప్రభావితం చేస్తున్నాయి. సాంకేతికంగా చూస్తే.. రానున్న రోజుల్లో పుత్తడి మరింత దిగి రావొచ్చని విశ్లేషకులు అభిప్రాయం వ్యక్తం చేశారు. మరోవైపు ఏప్రిల్ 30న అక్షయతృతీయ నాటికి బంగారం ధరలు తగ్గకపోతే అమ్మకాలపై ప్రభావం పడే అవకాశం ఉందని విశ్లేషకులు పేర్కొంటున్నారు.


# ఉగ్రదాడిపై భగ్గుమన్న భారతావని

మొదటిపేజీ తరువాయి..

జమ్ముకశ్మీర్‌లో పలు ప్రాంతాల్లో ర్యాలీ చేపట్టారు. అమాయకుల ప్రాణాలు తీసిన ఉగ్రవాదులపై ప్రతీకారం తీర్చుకోవాలని నినాదాలు చేశారు. పహల్గాం ఉగ్రదాడిని సుప్రీంకోర్టు తీవ్రంగా ఖండించింది. పర్యాటకులపై జరిగిన దాడిని 'ఉగ్రవాదుల పిరికి చర్య'గా పేర్కొంది. దాడిలో క్రూరంగా, అకాలంగా హత్యకు గురైన వారికి కోర్టు నివాళులర్పించింది. కుటుంబసభ్యులకు సానుభూతి ప్రకటించింది. ఈ ఘటనపై తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తూ సుప్రీంకోర్టు ఫుల్ బెంచ్ బుధవారం ఏకగ్రీవంగా తీర్మానాన్ని ఆమోదించింది. బాధితులకు, వారి కుటుంబాలకు సంఘీభావం తెలిపేందుకు కోర్టు కాంప్లెక్స్‌లో జడ్జీలు, న్యాయవాదులు, సిబ్బంది రెండు నిమిషాలు మౌనం పాటించారు. ఈ బుద్ధిహీనమైన హింసాత్మక చర్య అందరి మనస్సాక్షిని కదలించింది. ఉగ్రవాదపు క్రూరత్వం, అమానవీయతకు గుర్తుగా మిగిలిందని తీర్మానంలో పేర్కొంది. 'మృతిచెందిన వారి ఆత్మలకు శాంతి చేకూరాలని, గాయపడిన వారు త్వరగా కోలుకోవాలని కోరుకుంటు–న్నాం. బాధితులు, కుటుంబాలకు దేశం అండగా నిలుస్తుంది. భారతదేశానికి మకుటాయ మానంగా నిలిచే కాశ్మీర్‌లోని సహజ సౌందర్యాన్ని ఆస్వాదిస్తున్న పర్యాటకులపై జరిగిన ఈ దాడి నిస్సందేహంగా మానవత్వ విలువలకు, జీవిత పవిత్రతకు అవమానకరం. దాడిని కోర్టు తీవ్రంగా ఖండిస్తుందని తీర్మానంలో పేర్కొంది. ఉగ్రదాడులకు గురయ్యే కొండ ప్రాంతాలు, మారుమూల ప్రాంతాలను సందర్శించే పర్యాటకుల భద్రత కోసం తక్షణ చర్యలు తీసుకోవాలని కేంద్రాన్ని, జమ్ముకాశ్మీర్ కేంద్ర పాలిత ప్రాంతాన్నిఆదేశించాలని కోరుతూ న్యాయవాది విశాల్ తివారీ సుప్రీంకోర్టులో పిల్‌ను దాఖలు చేశారు. జమ్మూకశ్మీర్‌లోని పహల్గాంలో పర్యటకులపై జరిగిన ఉగ్రదాడి ఘటనకు బదులు తీర్చుకుంటామని కేంద్ర రక్షణమంత్రి రాజ్‌నాథ్ సింగ్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. భారత్‌పై కుట్ర పన్నుతున్న వారిని ఊరికే వదలబోమన్నారు. దాడికి భారత్ గట్టిబదులిస్తుందని ఉగ్రవాదులను హెచ్చరించారు. పహల్గాం ఉగ్రదాడి పిరికిపంద



చర్యగా అభివర్ణించారు. ఉగ్రదాడిలో అమాయకులు ప్రాణాలు కోల్పోయారని ఆవేదన వ్యక్తం చేశారు. ఉగ్రవాదాన్ని తుదముట్టించాలనేది భారత్ విధానమని.. ఉగ్రవాదులను ఎదుర్కొనే విషయంలో దేశ ప్రజలంతా ఐక్యంగా ఉన్నారని పేర్కొన్నారు. తమ కుటుంబసభ్యులను కోల్పోయిన బాధిత కుటు–ంబాలకు కేంద్ర ప్రభుత్వం అండగా ఉంటుందని అన్నారు. దాడికి పాల్పడిన వారిని..కుట్ర పన్నిన వారిని బయటకు లాగి, తగిన బుద్ధి చెబుతామని అన్నారు. పహల్గాం ఘటనకు సంబంధించిన విషయాలు, శ్రీనగర్‌లో భద్రతా చర్యలు వంటి వాటి గురించి ఆయన ఆర్మీ చీఫ్ జనరల్ ఉపేంద్ర ద్వివేది, నేవీ చీఫ్ అడ్మిరల్ దినేశ్ త్రిపాఠితో చర్చలు జరిపిన అనంతరం ఈ వ్యాఖ్యలు చేశారు. ప్రధాని నరేంద్ర మోదీ అధ్యక్షతన జరగనున్న భద్రతా వ్యవహారాల కేబినెట్ కమిటీ– సమావేశంలోనూ ఆయన పాల్గొననున్నారు. కశ్మీర్‌లో మినీ స్విట్జర్లాండ్‌గా పేరొందిన పహల్గాం సమీప బైసరన్ లోయలో ఉగ్రవాదులు మంగళవారం భీకర దాడికి పాల్పడిన సంగతి తెలిసిందే. మధ్యాహ్నం 3 గంటల సమయంలో సైనిక దుస్తుల్లో వచ్చిన ఉగ్రవాదులు పర్యటకులను చుట్టు–ముట్టి.. అతి సమీపం నుంచి కాల్పులు జరిపారు. ఈ ఘటనలో 28 మంది ప్రాణాలు కోల్పోగా.. పదుల సంఖ్యలో గాయపడ్డారు. ఈ ఘటన అనంతరం అడవుల్లోకి పారిపోయిన ఉగ్రవాదుల కోసం భద్రతా బలగాలు ముమ్మర గాలింపుచర్యలు చేపట్టాయి. శ్రీనగర్‌లో కేంద్ర మంత్రి అమిత్ షా భేటీ అయ్యారు. బాధిత కుటుంబ సభ్యులను ఓదార్చారు. ప్రభుత్వం అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. అంతకముందు పహల్గామ్ మృతుల భౌతికకాయాలకు అమిత్ షా నివాళులర్పించారు. అమిత్ షా.. పహల్గామ్ సంఘటనాస్థలిలో పర్యటించారు. అమిత్ షా వెంట జమ్మూకశ్మీర్ లెఫ్టినెంట్ గవర్నర్ మనోజ్ సిన్హా ఉన్నారు. ఇక భద్రతా దళాలు ఆ ప్రాంతాలను తమ స్వాధీనంలోకి తీసుకున్నారు. అంతేకాకుండా ఉగ్రవాదుల కోసం జల్లెడ పడుతున్నారు. పహల్గామ్



ఉగ్రవాద దాడిలో దాదాపు 8–10 మంది ఉగ్రవాదులు పాల్గొన్నట్లుగా గుర్తించారు. వీరిలో 5–7 మంది ఉగ్రవాదులు పాకిస్తాన్‌కు చెందినవారని అనుమానిస్తున్నట్లు– సమాచారం. దాడి చేసింది తామేనని ది రెసిస్టెన్స్ ఫ్రంట్(టీ–ఆర్ఎఫ్) ప్రకటించింది. ఈ ఉగ్రవాదులంతా కేవలం పురుషులను మాత్రమే టార్గెట్ చేసుకున్నారు. మహిళలు, పిల్లల్ని ఏమి చేయలేదు. వారి జోలికి కూడా రాలేదు. ఒకవేళ అడ్డొచ్చినా.. ఏమీ చేయలేదు. ఇక ముస్లిమా? కాదా? అని వివరాలు అడిగి తెలుసుకున్నాకే కాల్చారు. ఐడీ కార్డులో పేరు చూసి మరీ కాల్చేశారని ప్రత్యక్ష సాక్షులు చెబుతున్నారు. పర్యాటక కేంద్రమైన పహల్గామ్‌లో మంగళవారం మధ్యాహ్నం జరిగిన కాల్పుల్లో ఇద్దరు విదేశీయులు సహా 28 మంది మరణించారు. యూఏఈ, నేపాల్‌కు చెందిన ఇద్దరు విదేశీయులు ఉన్నట్లు స్థానిక అధికారులు తెలిపారు. ఇక ఈ ఉగ్ర దాడిని ప్రపంచ దేశాలు తీవ్రంగా ఖండించాయి. భారత్‌కు అండగా ఉంటామని అమెరికా, రష్యా, ఇజ్రాయెల్ ప్రకటించాయి.

## అందరి ఆమోదంతోనే భూభారతి

### భూముల సమస్యలకు చెక్‌పెట్టేలా మార్పులు
### భూభారతి అవగాహన సదస్సులో మంత్రి పొంగులేటి

సూర్యాపేట,ఏప్రిల్ 23(సాక్ష్యం): భూ భారతి చట్టాన్ని అందరి ఆమోదంతోనే అమలు చేశామని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. కొంతమంది వీఆర్వోలు కేసీఆర్ చెప్పిన పనులు చేయలేదని అర్ధరాత్రికి రాత్రి వీఆర్వో వ్యవస్థను రద్దు చేశారన్నారు. త్వరలో రెవిన్యూ వ్యవస్థలో జీపీఓ వ్యవస్థను తీసుకొస్తామని అన్నారు. జిల్లాలో జరిగిన భూభారతి అవగాహన సదస్సులో మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పాల్గొన్నారు. నూతనకల్ మండల కేంద్రంలో జరిగిన సభలో ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వం ఏదైనా కొత్త చట్టం తీసుకొస్తే ప్రజలకు ఉపయోగపడాలి కాని భారంగా మారకూడదన్నారు. ధరణిని గొప్పదనం ... స్వార్థంకోసం.. నలుగురు వ్యక్తులు.. నాలుగు గోడల మధ్య కూర్చొని ధరణి చట్టం తీసుకొచ్చారు.. ధరణి అమలు చేసే సమయంలో వంద రోజులు రిజిస్ట్రేషన్లు జరగలేదన్నారు. గత ప్రభుత్వంలో కబ్జా చేసిన ప్రభుత్వ భూములను.. అక్రమ పట్టాలను రద్దు చేస్తామన్నారు. భూభారతిపై రైతులకు అవగాహన కల్పించేందుకే అవగాహన సదస్సులు ఏర్పాటు- చేస్తున్నామని.. భూభారతి చట్టంలో తహశీల్దార్ నుంచి సీసీఎల్‌ఏ స్థాయి వరకు సమస్యలు పరిష్కరించేందుకు వెసులుబాటు కల్పిస్తున్నామన్నారు. భూమి రిజిస్ట్రేషన్ కు ముందు తప్పనిసరిగా భూ సర్వే చేసి మ్యాప్ తయారు చేయాల్సి ఉంటుందని.. భూభారతి పోర్టల్ లో అన్ని సమస్యలకు స్వయంగా దరఖాస్తు చేసుకునేలా రూపొందించారు. భూమిలేని



నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లు ఇస్తామన్నారు. భూ సమస్యల పరిష్కరించేందుకు అధికారులే ప్రజల వద్దకు వస్తారని.. భూములున్న ఆసాములు, రైతులు తమ భూమి భద్రంగా ఉందని గుండెపై చేయి వేసుకుని నిద్రపోవాలన్న లక్ష్యంతో భూభారతి రూపొందించామన్నారు. రాష్ట్రంలోని నాలుగు మండలాల్లో భూభారతి పైలెట్ ప్రాజెక్టు కింద అమలు చేస్తున్నామని, ఒక్క రూపాయి ఫీజు లేకుండా భూ సమస్యలను పరిష్కరిస్తామని.., అధికారులనే క్షేత్రస్థాయికి పంపిస్తున్నామన్నారు. నెలాఖరులోగా నాలుగు మండలాల్లో అన్ని వివరాలు సేకరించి, జూన్ 2వ పూర్తిస్థాయిలో అమలు చేస్తామన్నారు. మే5వ తేదీ నుంచి మరో 28 జిల్లాల్లో ఒక్కో మండలాన్ని పైలెట్ ప్రాజెక్టు కింద తీసుకుని భూభారతిని అమలు చేస్తామన్నారు. పైలెట్ మండలాల్లో క్షేత్రస్థాయిలో ఉన్న సమస్యల పరిష్కారంకోసం ఏమైనా సూచనలు వస్తే నియమనిబంధనల్లో మార్పులు, చేర్పులు చేస్తామన్నారు. గత ప్రభుత్వం అనాలోచనతో 2020 ధరణి చట్టాన్ని తీసుకొచ్చి.. ప్రజలను అనేక ఇబ్బందులకు గురిచేసిందన్నారు. ధరణి చట్టాన్ని తీసుకొచ్చిన మాజీ వరకు నియమ నిబంధనలు రూపొందించలేదని.. విధివిధానాలు స్పష్టంగా తెలియజేయలేదని.. కేసీఆర్ నోట ఏది వస్తే ఆ మాట ప్రకారమే నడుచుకున్నారు. ప్రజలు పడుతున్న ఇబ్బంది నుంచి విముక్తి చేసేందుకు ఇందిరమ్మ రాజ్యంలో 2025లో భూభారతి చట్టాన్ని తెచ్చామన్నారు. ఏ చట్టమైన ప్రజలకు చుట్టంలాగా, భద్రత కల్పించేలా ఉండాలే తప్ప ప్రజలకు శాపంగా మారకూడదన్నారు. ధరణి పేరుతో భూములు లక్షన్నర వారిపై చర్య లు ఉంటాయని, రాష్ట్రంలో అన్ని రెవెన్యూ గ్రామాలకు అధికారులను నియమిస్తామని మంత్రి తెలిపారు. మే10వ తేదీలోగా సర్వేయర్లు, వీఆర్వోలు, వీఆర్ఏలతో మండలాలకు వస్తారని తెలిపారు. గ్రామాల్లో భూదాన్, వక్ఫ్, ప్రభుత్వ భూములను కబ్జా చేస్తే నేరుగా ఫిర్యాదు చేసే అవకాశం ఈ చట్టంలో ఉందని, ఇందుకు సంబంధించిన సమాచారం రెవెన్యూ గ్రామంలో, కార్యాలయంలో పెట్టే ఉద్దేశంలో ఉన్నారు. అధికారులు ఉద్దేశ్యపూర్వకంగా తప్పులు చేస్తే వారిపై చర్యలు తప్పవని హెచ్చరించారు. సాదాబైనామాలకు కింద ఆన్‌లైన్‌లో ఉన్నటి-వంటి అర్హత గల దరఖాస్తులను పరిష్కరిస్తామన్నారు. మే నెల నుంచి ఇళ్లను ప్రారంభించేందుకు ప్రొసిడింగ్స్ అందిస్తామన్నారు. రాష్ట్రంలో ఆర్థిక పరిస్థితి ఇబ్బందిగా ఉన్నా ప్రభుత్వం రైతుభరోసా, రుణమాఫీ, మహాలక్ష్మి, సబ్సిడీగ్యాస్, సన్నబియ్యం పంపిణీ, ఆరోగ్యశ్రీ, రాజీవ్ యువ వికాసం, తదితర పథకాలను ప్రవేశపెట్టి అమలు చేస్తుందన్నారు.సదస్సులో మంత్రి పొంగులేటితో పాటు- , భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి, ఎమ్మెల్యే మందుల సామేలు, కలెక్టర్ తేజస్ నందలాల్ పవర్ పాల్గొన్నారు.

## పేదోడికి సన్నబియ్యం బువ్వ అందించాలన్న ఆలోచన

### లబ్ధిదారుడి ఇంట భోజనం చేసిన మంత్రి పొన్నం

హుస్నాబాద్,ఏప్రిల్ 23(సాక్ష్యం): పేదోళ్లు కూడా సన్నం బువ్వ తినాలన్న ఉద్దేశ్యంతో ప్రభుత్వం రేషన్ దుకాణాల ద్వారా సన్న బియ్యం పంపిణీ చేస్తోందని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. సిద్దిపేట జిల్లా కోహెడలో సన్న బియ్యం లబ్ధిదారు తలారి చంద్రయ్య ఇంట్లో మంత్రి పొన్నం, లెక్టర్ మనుచౌదరి, ఇతర అధికారులతో కలిసి భోజనం చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ... సన్న బియ్యం కార్యక్రమం చారిత్రాత్మక నిర్ణయమని, దేశంలో మన రాష్ట్రంలో మాత్రమే ఈ కార్యక్రమం జరుగుతుంద న్నారు. తెలంగాణను ఆదర్శంగా తీసుకొని మిగతా రాష్ట్రాల్లో రేషన్ షాపుల్లో సన్న బియ్యం పంపిణీ చేసేలా కేంద్ర ప్రభుత్వం చొరవ తీసుకుంటే తాను సంతోషిస్తామని అన్నారు. అయితే సన్న బియ్యం పంపిణీ ని రాద్ధాంతం చేసే ప్రయత్నం చేయొద్దు. రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు న్యాయం చేయాలనీ చాలా కార్యక్రమాలు కొనసాగిస్తుంది. ఎవరు హక్కుదారులు ఎవరు వాటదారులు అనే సందర్భం ఇది కాదు. సన్న బియ్యం తింటున్న ప్రజలకు ఇంకా ఏవిధంగా మేలు చేయాలనే ప్రభుత్వం ఆలోచన చేస్తుంది. ఒకవైపు సన్న బియ్యం మరోవైపు ఇందిరమ్మ ఇల్లు ,కొత్త రేషన్ కార్డులు ,200 యూనిట్ల ఉచిత విద్యుత్, మహిళలకు ఉచిత ఆర్టీసీ బస్సు ప్రయాణం, గురుకులాల్లో నాణ్యమైన భోజనం అందించడానికి మెస్ చార్జీలు ,కాస్మోటిక్ ఛార్జీలు పెంచాం , ఉద్యోగ నియామకాలు చేశాం, సన్న వడ్లకి 500 బోనస్, కాంగ్రెస్‌ప్రభుత్వం అనేక రకాల కార్యక్రమాలు చేపట్టిందని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. ఈ మేరకు సన్న బియ్యం పథకం ఎలా ఉంది..? అని మంత్రి మల్లవ్వను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా తాము రేకుల గుడిసెలో నివాసం ఉంటున్నట్లు- చెప్పింది. మంత్రిని తమకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలని కోరారు. ఈ మేరకు మల్లవ్వ మంచి భోజనం పెట్టిందన్న మంత్రి పొన్నం ప్రభాకర్ వారి కుంటుంబానికి ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ప్రతిష్టాత్మకంగా సన్న బియ్యం పంపిణీ కార్యక్రమంను ఉగాది పండుగ సందర్భంగా ప్రారంభించిన సంగతి తెలిసిందే. ఈ సందర్భంగా సిద్ధిపేట జిల్లా, కోహెడ మండల కేంద్రంలో సన్న బియ్యం పథకం లబ్ధిదారులతో భోజనం చేసిన మంత్రి పొన్నం ప్రభాకర్ ఈ పథకానికి సంబంధించి కొన్ని కీలక వ్యాఖ్యలు చేశారు. సన్న బియ్యం పథకం ప్రజల మంచి కోసం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రారంభించిన చారిత్రాత్మక పథకంగా మారిందని, ఈ పథకం కింద, ప్రతీ పౌరుడికి కనీసం ఒకసారి సన్న బియ్యం తినేందుకు అవకాశం ఇవ్వడం ప్రభుత్వ లక్ష్యమన్నారు. ఈ కార్యక్రమం తెలంగాణలో మాత్రమే జరుగుతున్నందున, అది దేశంలో ఇతర రాష్ట్రాల ప్రేరణగా మారాలని మంత్రి పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రతి పౌరుడికీ సన్న బియ్యం పంపిణీ చేయాలని నిర్ణయించిందని, ఉగాది పండుగ నుండి ఈ కార్యక్రమం ప్రారంభించా మన్నారు. ఇది తెలంగాణ రాష్ట్రానికి ఒక గొప్ప పథకమని మంత్రి పొన్నం అన్నారు. తెలంగాణ ప్రభుత్వ సంక్షేమ పథకాలు మరింతగా ప్రజలకి చేరుకోవాలని, సన్న బియ్యం పథకంలోకి ప్రతీ పౌరుడికి చేరేలా చర్యలు తీసుకోవాలని మంత్రి కోరారు.జమ్మూ కాశ్మీర్ ఘటనపై కూడా మంత్రి పొన్నం ప్రభాకర్ స్పందించారు. ఈ ఘటన చాలా బాధాకరం. ఇది రాజకీయాలకతీతంగా మనం ఖండించాలని అన్నారు. ఆయన అభిప్రాయం ప్రకారం, ఈ ఘటనపై కేంద్ర ప్రభుత్వానికి కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని తెలిపారు. ఈ తరహా సంఘటనలు పునరావృతం కాకుండా, కేంద్ర ప్రభుత్వం కఠినంగా వ్యవహరించాలని మంత్రి కోరారు.

# పార్టీ పదవుల్లో సీనియర్లకే పెద్దపీట



మొదటిపేజీ తరువాయి..

మీనాక్షి నటరాజన్ సూచించారు. పార్టీ నాయకత్వంలో మహిళల ప్రాతినిధ్యం పెరగాలని సూచించారు. కాంగ్రెస్ పార్టీకి చాలా చరిత్ర ఉందని, బ్రిటీష్ వాళ్లతో పోరాటం చేసిందని అన్నారు. కాంగ్రెస్ జాతీయ పార్టీ అని, జాతీయ స్థాయి ఆలోచనలతోనే ముందుకు పోతుందని అన్నారు. గాంధీ సిద్ధాంతాలతోనే పార్టీ ముందుకు సాగుతుందని అన్నారు. పార్టీ సిద్ధాంత ప్రచారం, సంస్థాగత పటిష్టత గ్రామస్థాయి నుంచి జరగాలని అన్నారు. ఈ విషయంలో పార్టీ నాయకత్వం చిత్తశుద్ధితో పనిచేయాలన్నారు. కాంగ్రెస్ పార్టీ సంస్థాగత నిర్మాణాన్ని గుజరాత్ మోడల్ గా చేపట్టాలని అధినాయకత్వం నిర్ణయించిందని చెప్పారు. కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలను విస్తారంగా జనంలోకి పోవాలని అన్నారు. సిద్ధాంత పోరాటానికి సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు. దేశంలోనే మొదటి సరిగా తెలంగాణ లో కులగణన, 42 శాతం రిజర్వేషన్లు, ఎస్సీ వర్గీకరణ చేపట్టడం చరిత్రాత్మకమని కొనియాడారు. దేశంలో ఎక్కడా లేని విధంగా అనేక సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిందని అన్నారు. ప్రభుత్వం విప్లవాత్మకంగా చేపట్టిన కార్యక్రమాలను మనం ప్రజల్లోకి విస్తృతంగా తీస్కెళ్లాలని అన్నారు. ఏప్రిల్ 25 నుంచి 30వ తేదీ వరకు జిల్లా స్థాయి సమావేశాలు జరగనున్నాయని ప్రకటించింది. ఈ సందర్భంగా ఏఐసీసీ ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్ మాట్లాడుతూ.. కాంగ్రెస్ జాతీయ పార్టీ జాతీయ స్థాయి ఆలోచనలతో పార్టీ పని చేస్తుంది.. పార్టీ సిద్ధాంత ప్రచారం, సంస్థాగత పటిష్టత గ్రామస్థాయి నుంచి జరగాలి అని సూచనలు చేసింది. ఈ విషయంలో పార్టీ నాయకత్వం చాలా చిత్తశుద్ధితో సీరియస్ గా పని చేయాలని హెచ్చరించింది. ఈ దేశంలోనే మొదటి సరిగా తెలంగాణలో కుల గణన చేసి 42 శాతం రిజర్వేషన్లు, ఎస్సీ వర్గీకరణ చేపట్టడం చరిత్రాత్మక నిర్ణయం అన్నారు. అలాగే, దేశంలో ఎక్కడా లేని విధంగా అనేక సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టింది.. అయితే, దేశంలో మోడీ సర్కార్, గత రాష్ట్ర ప్రభుత్వం చేపట్టని సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు మన ప్రభుత్వం చేపట్టింది.. ప్రభుత్వం విప్లవాత్మకంగా చేపట్టిన కార్యక్రమాలను మనం ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలి అని మీనాక్షి నజరాజన్ పేర్కొన్నారు. గాంధీ భవన్‌లో ఇంఛార్జి మీనాక్షి నటరాజన్‌తో మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి బుధవారం భేటీ అయ్యారు. వారం క్రితం జానారెడ్డిపై ఆయన తీవ్ర అసహనం వ్యక్తం చేసిన సంగతి తెలిసిందే. తనకు మంత్రి పదవి రాకుండా మాజీ మంత్రి జానారెడ్డి ధృతరాష్ట్రుడి పాత్ర పోషిస్తున్నాడంటూ తీవ్ర వ్యాఖ్యలే చేశారు అయితే, జానారెడ్డి ఎపిసోడ్‌పై రాజగోపాల్‌రెడ్డి.. బుధవారం స్పందించారు. 'జానారెడ్డి అంటే నాకు గౌరవం. ఆయన మా పార్టీ సీనియర్ నేత. జానారెడ్డి రాసిన లెటర్‌పై ఒక సభలో మాట్లాడాను. మంత్రి పదవి పార్టీ తీసుకోవాల్సిన నిర్ణయం అంటూ రాజగోపాల్‌రెడ్డి చెప్పుకొచ్చారు. కాగా, మంత్రి వర్గ విస్తరణపై సీఎం రేవంత్‌రెడ్డి గట్టి హెచ్చరికలే చేశారు. పార్టీ లైన్ దాటితే ఊరుకునేది లేదని ఎమ్మెల్యేలకు వార్నింగ్ ఇచ్చారు. సీఎల్పీ సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. పదవులు ఎవరికి ఇవ్వాలనేది అధిష్టానం చూసుకుంటుంది. మంత్రి పదవి కోరే వాళ్లు మాట్లాడితే వారికే నష్టం. ఇష్టం వచ్చినట్లు మాట్లాడొద్దు. అలా మాట్లాడితే లాభం కంటే నష్టమే ఎక్కువ. పార్టీకి ఇబ్బంది కలిగిస్తే నేతలే ఇబ్బందులు ఎదుర్కొంటారు' అంటూ రేవంత్ తేల్చి చెప్పారు. మంత్రివర్గ విస్తరణపై అధిష్ఠానం నిర్ణయమే ఫైనల్. మంత్రివర్గ విస్తరణపై ఎవరేం మాట్లాడినా ఉపయోగం లేదన్నారు. ఈ క్రమంలో రాజగోపాల్ భేటీ ప్రాధాన్యం సంతరించుకుంది.



# జనతా గ్యారేజ్‌లా తెలంగాణ భవన్

మొదటిపేజీ తరువాయి..

ఎలాంటి ఇబ్బంది లేకుండా వెయ్యి ఎకరాల్లో పార్కింగ్ సౌకర్యం ఏర్పాటు- చేశామని చెప్పారు. 30-40 వేల వాహనాలు వచ్చినా ఎలాంటి ఇబ్బంది ఉండదన్నారు. 10 లక్షల వాటర్ బాటిల్స్, మజ్జిగ ప్యాకెట్లు-, వెయ్యికి పైగా వైద్య బృందాలు, 20 అంబులెన్స్‌లు ఏర్పాటు చేశామని చెప్పారు. ఇంత చక్కటి ఏర్పాట్లు చేసిన ఉమ్మడి వరంగల్ జిల్లా నాయకత్వానికి ధన్యవాదాలు తెలిపారు.కాంగ్రెస్ ప్రభుత్వంలో కరెంటు మీద నమ్మకం లేదని కేటీఆర్ అన్నారు. అందుకే సభ కోసం 200 జనరేటర్లను ప్రత్యేకంగా ఏర్పాటు చేశారని తెలిపారు. ఉమ్మడి వరంగల్ జిల్లా నాయకులందరూ సభ ఏర్పాట్లను పరిశీలిస్తున్నారని పేర్కొన్నారు. బీఆర్ఎస్ చరిత్రలోనే ఎల్కతుర్తి సభ భారీ బహిరంగ సభగా నిలుస్తుందని ధీమా వ్యక్తం చేశారు. కేసీఆర్‌ను చూడాలె... ఆయన మాట వినాలని ప్రజలు ఉర్రూతలు ఊగుతున్నారని అన్నారు. బండి ఎనక బండి గట్టి పద్ధతిలో పెద్ద ఎత్తున సూర్యాపేట రైతన్నలు వస్తున్నారని తెలిపారు. సభ కోసం 2వేల మంది వాలంటీ-ర్లు పనిచేస్తున్నారని పేర్కొన్నారు. ఈ నెల 27న 12796 గ్రామ పంచాయతీల్లో గులాబీ జెండాలు ఎగురవేయాలని పిలుపునిచ్చారు. కదం తొక్కిన ఉత్సాహంతో ఛలో వరంగల్ సభకు చేరుకుందామని అన్నారు. కాంగ్రెస్ అరాచక పాలనను వరంగల్ సభలో ఎండగడుదామని అన్నారు.11 ఏళ్లుగా బీజేపీ తెలంగాణకు అన్యాయం చేస్తుందని కేటీఆర్ విమర్శించారు. కేసీఆర్ సందేశాన్ని గులాబీ సైనికులు ప్రతి గ్రామానికి చేర్చాలని సూచించారు.



## సన్న ధాన్యానికి డిమాండ్

నిజామాబాద్,ఏప్రిల్23(సాక్ష్యం): ఈసారి దేశీయంగా ధాన్యానికి మంచి డిమాండ్ ఉందని భావిస్తున్నారు. దీనికితోడు జిల్లాలో సాగు విస్తీర్ణం కూడా పెరిగింది. ప్రధానంగా సన్న ధాన్యానికి డిమాండ్ ఏటేటా పెరుగుతోంది. దీనికోసం వ్యాపారులుకూడా కొనుగోలుకు సిద్దంగా ఉన్నారు. మరోవైపు ధాన్యం సేకరణకు ఇప్పటినుంచే పక్కాగా కార్యాచరణ చేస్తున్నారు. గత యేడాదితో పోలిస్తే జిల్లాలో ఈసారి పెద్దఎత్తున దిగుబడులు వస్తాయన్నారు. సాధారణ సాగుకు మించి వరిసాగును రైతులు చేశారు. ధాన్యం కొనుగోళ్లకు సంబంధించి ఇప్పటికే ఆయా శాఖల అధికారులు, ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలకు స్పష్టమైన ఆదేశాలు వెళ్లాయి. రైతులు నష్టపోకుండా అధికారులు పర్యవేక్షణ చేయాలని, నాణ్యతా ప్రమాణాలకు లోబడి ధాన్యం తీసుకువచ్చే రైతులకు ప్రభుత్వం ప్రకటించిన పూర్తిస్థాయిలో మద్దతు ధర అందేలా చూడాల్సిన బాధ్యత అధికారులపై ఉందని గతంలోనే సిఎం రేవంత్ ఆదేశాలు ఇచ్చారు. ఇటీవల మంత్రి ఉత్తమ్ కూడా కలెక్టర్లు ఆదేశాలు ఇచ్చారు. మరోవైపు జిల్లాలో ధాన్యం సేకరణకు అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు. కొన్ని ప్రాంతాల్లో రైతులు వరికోతలు మొదలుపెట్టడంతో కొనుగోలు కేంద్రాలను ప్రారంభించేం దుకు సిద్ధమవుతున్నారు. జిల్లాలో సన్న రకం, దొడ్డురకం ధాన్యాన్ని మద్దతు ధరకు కొనుగోలు చేయనున్నారు. సాగుచేసిన సన్న రకం ధాన్యాన్ని రైతులు ఎక్కువగా ప్రైవేట్‌కే అమ్ముకు నేందుకు మొగ్గు చూపుతుండగా దొడ్డురకం ధాన్యాన్ని మాత్రం కొనుగోలు కేంద్రాల్లో కొనేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. ఆయా శాఖల అధికారుల సమన్వయంతో కొనుగోలు చేసేందుకు ఏర్పాట్లు చేశారు. బోధన్ డివిజన్‌తో పాటు ఆర్మూర్ డివిజన్‌లోని కొన్ని మండలాల్లో సన్నరకాలను రైతులు బయటనే అమ్మే అవకాశం ఉంది. ధాన్యం తరలింపుకోసం జిల్లా వ్యాప్తంగా వాహనాలను అందుబాటులో ఉంచేవిధంగా ఏర్పాట్లు చేస్తున్నారు. కలెక్టర్ ఆదేశాలతో అధికారులు పూర్తిస్థాయిలో ధాన్యం కొనుగోలు కోసం ఏర్పాట్లు చేస్తున్నారు. ఈసారి కూడా ధాన్యం దిగుబడులు పెరుగుతాయని అంచనా వేస్తున్నారు. మరోవైపు జిల్లాలో పసుపుకు డిమాండ్ పెరిగింది. ధరలు కూడా పెరగడంతో పసుపు రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

## ప్రశాంతంగా ముగిసిన ఎమ్మెల్సీ ఎన్నిక

మొదటిపేజీ తరువాయి..

ప్రారంభమవగా.. సాయంత్రం 4 గంటలకు ముగిసింది. జీహెచ్‌ఎంసీ ప్రధాన కార్యాలయంలో రెండు పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశారు. మొత్తం ఓటర్ల సంఖ్య 112 మంది ఉన్నారు. వీరిలో 31 మంది ఎక్స్ అఫీషియో సభ్యులు ఓటు- వేసేందుకు భవన నిర్వహణ విభాగం గదిలో పోలింగ్ కేంద్రాన్ని ఏర్పాటు- చేయగా.. 81 మంది కార్పొరేటర్ల కోసం లైబ్రరీ హాల్‌లో ఓటు- వేసేందుకు ఏర్పాట్లు- చేశారు. ఈ నెల 25న జీహెచ్‌ఎంసీ ప్రధాన కార్యాలయంలో కౌంటింగ్ జరుగనుంది. గత 22 ఏళ్లుగా హైదరాబాద్ లోకల్ బాడీ ఎన్నికలు ఏకగ్రీవం అవుతూ వస్తోంది. అయితే 22ఏళ్ల తర్వాత తొలిసారిగా హైదరాబాద్ లోకల్ బాడీ ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ జరిగింది. ఈ ఎన్నికల్లో బీజేపీ, ఎంఐఎం పార్టీలు పోటీ- చేస్తున్నారు. ఎంఐఎం అభ్యర్థిగా మీర్జా రియాజ్ ఉల్ హాసన్, బీజేపీ అభ్యర్థిగా గౌతమ్ రావు బరిలోకి దిగారు. ఎన్నిక నేపథ్యంలో జీహెచ్‌ఎంసీ ప్రధాన కార్యాలయం వద్ద భారీగా పోలీసు బందోబస్తును ఏర్పాటు చేశారు. దాదాపు 200 మీటర్ల నుంచే రాకపోకలను పూర్తిగా నిలిపివేశారు. జీహెచ్‌ఎంసీ కార్యాలయం చుట్టూ బారికేడ్లను ఏర్పాట్లు- చేశారు.


Union Bank of India
బ్రాంచ్ పేరు-దుద్దెడ
చిరునామా - ఇం.నం.-4-15 రాజీవ్‌గాంధీ మార్గ్ దుద్దెడ, కొండపాక, సిద్దిపేట్-502277
Email: ubin0802158@unionbankofindia.bank

ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ సెక్షన్ 13(2) ఆఫ్ యాక్ట్ 54 ఆఫ్ 2002 క్రింద డిమాండ్ నోటీస్

To
తేది: 04.04.2025

రుణగ్రహీత : శ్రీమతి శ్రీ లత శివ్వ, S/o శంకరయ్య, ఇం.నం. 19-169/25, ఫ్లాట్ నం. 305, 2వ అంతస్తు శ్రీసాయి రెసిడెన్సీ, శ్రీనివాసనగర్, సిద్దిపేట్-502103. 2. (సహ-దరఖాస్తుదారు): శ్రీమతి శ్రీలత శివ, ఫ్లాట్ నం. 305. ఇం.నం. 19-169/25, 2వ అంతస్తు శ్రీసాయి రెసిడెన్సీ, శ్రీనివాసనగర్, సిద్దిపేట్-502103. 3. కో-ఆబ్లిగెంట్: శ్రీ సదానందం ఎర్ర, బిజినెస్ అడ్రస్: జగదీశ్వరి కిరాణ అండ్ జనరల్ స్టోర్స్, సుభాష్ రోడ్, సిద్దిపేట్ ప్రస్తుత చిరునామా: ఫ్లాట్ నం. 505, 4వ అంతస్తు, శ్రీసాయి రెసిడెన్సీ, సిద్దిపేట్ శాశ్వత చిరునామా: ఇం.నం. 8-1-159, షేర్‌పుర, సిద్దిపేట్-502103

సర్/మేడమ్,
సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 లోని సెక్షన్ 13 (3) తో చదవబడిన సెక్షన్ 13(2) కింద నోటీసు
ఇక్కడ చిరునామాదారు నంబర్ 1 అయిన మీరు మా దుద్దెడ్డ బ్రాంచ్ నుండి కింది క్రెడిట్ సౌకర్యాలను పొందారు మరియు బకాయిలు/వాయిదాలు/వడ్డీ/ఖాతాలను సంతృప్తికరంగా చెల్లించడంలో విఫలమయ్యారు మరియు అందువల్ల, ఆదాయ గుర్తింపు మరియు ప్రుడెన్షియల్ అకౌంటింగ్ నిబంధనలకు సంబంధించిన RBI మార్గదర్శకాల ప్రకారం, మీ ఖాతా/లు 31-03-2025 నాటికి నిరర్థక ఆస్తిగా ప్రకటించబడ్డాయి. ప్రస్తుతం రూ. 35,50,105.98 (రూపాయలు ముప్పై ఐదు లక్షల యాభై వేల ఒక వంద ఐదు మరియు తొంబై ఎనిమిది పైసలు మాత్రమే) + వడ్డీ + ఏవైనా ఇతర ఛార్జీలు మీ ఖాతా/లలో బకాయి ఉన్నాయి.
పైన పేర్కొన్న ఖాతా/ల విషయంలో మీ నంబర్ 1 నుండి బ్యాంకుకు చెల్లించాల్సిన మొత్తం వివరాలు ఈ క్రింది విధంగా ఉన్నాయి:

| అకౌంట్ నం. & ఫెసిలిటీ | 31-03-2025 నాటికి బకాయి ఉన్న మొత్తం (రూ.లలో.) | 31.03.2025 నుండి 04-04-2025 వరకు విధించని వడ్డీ (రూ.లలో.) | పీనల్ ఇంటరెస్ట్ (సింపుల్) (రూ.లలో) | బ్యాంక్ చేసిన ఖర్చు/ ఛార్జీలు | NPA తేదీ నుండి అంటే 31-03-2025 నుండి అందుకున్న క్రెడిట్‌లు (రూ.లలో.) | 04-04-20245 నాటికి మొత్తం బకాయిలు (రూ.లలో.) |
|---|---|---|---|---|---|---|
| 066130100 036224 (HLPGN) | 35,50,105.98 | 1,72,614.00 | 2.00 | 0.00 | 0.00 | 37,22,721.98 |

మొత్తం బకాయిలు: రూ. 37,22,721.98 (రూపాయలు ముప్పై ఏడు లక్షల ఇరవై రెండు వేల ఏడు వందల ఇరవై ఒకటి మరియు తొంబై ఎనిమిది పైసలుమాత్రమే)

బ్యాంకుకు చెల్లించాల్సిన డబ్బు లేదా చెల్లించాల్సిన డబ్బును తిరిగి చెల్లించడానికి, శ్రీ శివ్వ శివకుమార్ తండ్రి శంకరయ్య (తనఖాదారు) 25-07-2017న పత్రాలను సమర్పించడం ద్వారా సెక్యూరిటీ ఇంటరెస్ట్ ఈ విధంగా సృష్టించారు:
ఆస్తి వివరణ: తీగల్‌నర్సాపూర్, మండలం జగదేవూర్. సిద్దిపేట జిల్లా. రిజిస్ట్రేషన్ ఉప జిల్లా గజ్వేల్ జిల్లా రిజిస్ట్రార్ మెదక్, సంగారెడ్డిలోని సర్వే నం. 273/7, ప్లాట్ నం. 2, విస్తీర్ణం 433.55 చదరపు గజాలు 362.50 చదరపు మీటర్లుకు సమానం స్థిరాస్తి యొక్క మొత్తం భాగం మరియు పార్శిల్. ఆస్తి సరిహద్దులు: ఉత్తరం: కుర్ర రాములు మరియు కుర్ర రమాదేవి, దక్షిణం: దరిపల్లి అంబయ్య ప్లాట్ నం.1, తూర్పు: శివ్వ శ్రీలత ప్లాట్ మరియు 6 ఫీట్ వే, పడమర: కందుల బాలరాజు మరియు ఇతరుల ల్యాండ్. లొకేషన్: గ్రామకంఠం ఏరియా
అందువల్ల, సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 యొక్క సెక్షన్ 13(2) ప్రకారం, మీరు ఇందుమూలంగా రూ. 37,22,721.98 (రూపాయలు ముప్పై ఏడు లక్షల ఇరవై రెండు వేల ఏడు వందల ఇరవై ఒకటి మరియు తొంబై ఎనిమిది పైసలు మాత్రమే) + వడ్డీ + ఏవైనా ఇతర ఛార్జీలు, మీరు అమలు చేసిన నిబంధనలు మరియు షరతుల ప్రకారం ఒప్పంద రేటు వద్ద తదుపరి వడ్డీ మరియు ఛార్జీలతో కలిపి ఈ నోటీసు అందిన తేదీ నుండి 60 రోజులలోపు చెల్లించాలి మరియు మీ బాధ్యతలను పూర్తిగా తీర్చాలి, లేకుంటే, పేర్కొన్న చట్టం ప్రకారం ఇవ్వబడిన ఏవైనా లేదా అన్ని హక్కులను వినియోగించుకోవడం ద్వారా పైన పేర్కొన్న సెక్యూరిటీలను అమలు చేయవలసి ఉంటుంది.
ఈ నోటీసు అందిన తర్వాత, యాక్ట్‌లోని సెక్షన్ 13 (13) ప్రకారం, బ్యాంకు అనుమతి లేకుండా పై సెక్యూరిటీలను డిస్పోజ్ చేయకుండా లేదా వాటితో వ్యవహరించకుండా మీరు నిరోధించబడ్డారు. సెక్యూర్డ్ అసెట్స్‌ను తిరిగి పొందేందుకు అందుబాటులో ఉన్న సమయానికి సంబంధించి, SARFAESI యొక్క సెక్షన్ 13లోని సబ్-సెక్షన్ (8)లోని నిబంధనలను మీ దృష్టికి తేవడం జరిగింది.

తేది: 24-04-2025, ప్రదేశం: సిద్దిపేట్ సం/- అధీకృత అధికారి, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా



Union Bank of India
బ్రాంచ్ పేరు-దుద్దెడ
చిరునామా - ఇం.నం.-4-15 రాజీవ్‌గాంధీ మార్గ్ దుద్దెడ, కొండపాక, సిద్దిపేట్-502277
Email: ubin0802158@unionbankofindia.bank

ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ సెక్షన్ 13(2) ఆఫ్ యాక్ట్ 54 ఆఫ్ 2002 క్రింద డిమాండ్ నోటీస్

To
తేది: 04.04.2025

రుణగ్రహీత : శ్రీమతి శ్రీ లత శివ్వ, భర్త శివ కుమార్, ఇం.నం. 1-1-378/1, వైశ్యా భవన్ వీధి, సిద్దిపేట్-502103, తెలంగాణ. 2. (సహ-దరఖాస్తుదారు), శ్రీ శివ కుమార్ శివ్వ, ఇం.నం. 1-1-378/1, వైశ్యా భవన్ స్ట్రీట్, సిద్దిపేట్-502103, తెలంగాణ. 3. కో-ఆబ్లిగెంట్: శ్రీ రాములు కూర తండ్రి నర్సయ్య, చిరునామా: 19-169/28, ఫ్లాట్ నం. 308, 2వ అంతస్తు, ఎస్ ఎస్ రెసిడెన్సీ, సిద్దిపేట్-502103. మొబైల్: 9291801013.

సర్/మేడమ్,
సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 లోని సెక్షన్ 13 (3) తో చదవబడిన సెక్షన్ 13(2) కింద నోటీసు
ఇక్కడ చిరునామాదారు నంబర్ 1 అయిన మీరు మా దుద్దెడ్డ బ్రాంచ్ నుండి కింది క్రెడిట్ సౌకర్యాలను పొందారు మరియు బకాయిలు/వాయిదాలు/వడ్డీ/ఖాతాలను సంతృప్తికరంగా చెల్లించడంలో విఫలమయ్యారు మరియు అందువల్ల, ఆదాయ గుర్తింపు మరియు ప్రుడెన్షియల్ అకౌంటింగ్ నిబంధనలకు సంబంధించిన RBI మార్గదర్శకాల ప్రకారం, మీ ఖాతా/లు 31-03-2025 నాటికి నిరర్థక ఆస్తిగా ప్రకటించబడ్డాయి. ప్రస్తుతం రూ. 16,24,962.03 (రూపాయలు పదహారు లక్షల ఇరవై నాలుగు వేల తొమ్మిది వందల అరవై రెడు మరియు మూడు పైసలు మాత్రమే మాత్రమే) + వడ్డీ + ఏవైనా ఇతర ఛార్జీలు మీ ఖాతా/లలో బకాయి ఉన్నాయి.
పైన పేర్కొన్న ఖాతా/ల విషయంలో మీ నంబర్ 1 నుండి బ్యాంకుకు చెల్లించాల్సిన మొత్తం వివరాలు ఈ క్రింది విధంగా ఉన్నాయి:

| అకౌంట్ నం. & ఫెసిలిటీ | 31-03-2025 నాటికి బకాయి ఉన్న మొత్తం (రూ.లలో.) | 31.03.2025 నుండి 04-04-2025 వరకు విధించని వడ్డీ (రూ.లలో.) | పీనల్ ఇంటరెస్ట్ (సింపుల్) (రూ.లలో) | బ్యాంక్ చేసిన ఖర్చు/ ఛార్జీలు | NPA తేదీ నుండి అంటే 31-03-2025 నుండి అందుకున్న క్రెడిట్‌లు (రూ.లలో.) | 04-04-20245 నాటికి మొత్తం బకాయిలు (రూ.లలో.) |
|---|---|---|---|---|---|---|
| 066130100 035960 (HLPGN) | 16,24,962.03 | 78,677.8 | 3.00 | 0.00 | 0.00 | 17,03,642.83 |

మొత్తం బకాయిలు: రూ. 17,03,642.83 (రూపాయలు పదిహేడు లక్షల మూడు వేల ఆరు వందల నలభై రెండు మరియు ఎనభై మూడు పైసలు మాత్రమే)

బ్యాంకుకు చెల్లించాల్సిన డబ్బు లేదా చెల్లించాల్సిన డబ్బును తిరిగి చెల్లించడానికి, శ్రీమతి శివ శ్రీలత భర్త శివ కుమార్ (తనఖాదారు) 25-07-2017న పత్రాలను సమర్పించడం ద్వారా సెక్యూరిటీ ఇంటరెస్ట్ ఈ విధంగా సృష్టించారు:
ఆస్తి వివరణ: తీగల్‌నర్సాపూర్, మండలం జగదేవూర్. సిద్దిపేట జిల్లా. రిజిస్ట్రేషన్ ఉప జిల్లా గజ్వేల్ జిల్లా రిజిస్ట్రార్ మెదక్, సంగారెడ్డిలోని సర్వే నం. 273/7, ప్లాట్ నం. 3, విస్తీర్ణం 280 చదరపు గజాలు 234.10 చదరపు మీటర్లుకు సమానం స్థిరాస్తి యొక్క మొత్తం భాగం మరియు పార్శిల్. ఆస్తి సరిహద్దులు: ఉత్తరం: శివ్వా శివకుమార్ ప్లాట్ 6 అడుగుల సాధారణ మార్గం. దక్షిణం: దరిపల్లి అంబయ్య 6 అడుగుల సాధారణ మార్గం, తూర్పు: 30 ఫీట్ రోడ్, పడమర: శివ్వా శివకుమార్ ప్లాట్. లొకేషన్: గ్రామకంఠం ఏరియా
అందువల్ల, సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 యొక్క సెక్షన్ 13(2) ప్రకారం, మీరు ఇందుమూలంగా రూ. 17,03,642.83 (రూపాయలు పదిహేడు లక్షల మూడు వేల ఆరు వందల నలభై రెండు మరియు ఎనభై మూడు పైసలు మాత్రమే) + వడ్డీ + ఏవైనా ఇతర ఛార్జీలు, మీరు అమలు చేసిన నిబంధనలు మరియు షరతుల ప్రకారం ఒప్పంద రేటు వద్ద తదుపరి వడ్డీ మరియు ఛార్జీలతో కలిపి ఈ నోటీసు అందిన తేదీ నుండి 60 రోజులలోపు చెల్లించాలి మరియు మీ బాధ్యతలను పూర్తిగా తీర్చాలి, లేకుంటే, పేర్కొన్న చట్టం ప్రకారం ఇవ్వబడిన ఏవైనా లేదా అన్ని హక్కులను వినియోగించుకోవడం ద్వారా పైన పేర్కొన్న సెక్యూరిటీలను అమలు చేయవలసి ఉంటుంది.
ఈ నోటీసు అందిన తర్వాత, యాక్ట్‌లోని సెక్షన్ 13 (13) ప్రకారం, బ్యాంకు అనుమతి లేకుండా పై సెక్యూరిటీలను డిస్పోజ్ చేయకుండా లేదా వాటితో వ్యవహరించకుండా మీరు నిరోధించబడ్డారు. సెక్యూర్డ్ అసెట్స్‌ను తిరిగి పొందేందుకు అందుబాటులో ఉన్న సమయానికి సంబంధించి, SARFAESI యొక్క సెక్షన్ 13లోని సబ్-సెక్షన్ (8)లోని నిబంధనలను మీ దృష్టికి తేవడం జరిగింది.

తేది: 24-04-2025, ప్రదేశం: సిద్దిపేట్ సం/- అధీకృత అధికారి, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా



MANAPPURAM HOME FINANCE LTD.
మణప్పురం హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్
ఇంతకుముందు మణప్పురం హోమ్ ఫైనాన్స్ ప్రైవేట్ లిమిటెడ్
CIN: U65923K12010PIC039179 యూనిట్ 301-315, 3వ అంతస్తు, ఎ వింగ్, కనకియా వాల్ స్ట్రీట్ అంధేరి-కుర్లా రోడ్, అంధేరి ఈస్ట్, ముంబాయి-400093

డిమాండ్ నోటీసు

మణప్పురం హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్ యొక్క అధీకృత అధికారి, IV/470A (పాతది) w/638A (కొత్తది), మణప్పురం హౌస్, వలపాడ్, త్రిస్సూర్, కేరళ-680567లో మా రిజిస్టర్డ్ కార్యాలయం మరియు భారతదేశంలోని వివిధ ప్రదేశాలలో శాఖలు (ఇకపై "MAHOFIN" సూచించబడతాయి) కంపెనీల చట్టం, 1956 క్రింద నమోదు చేయబడిన కంపెనీ మరియు సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002 (ఇకపై చట్టంగా సూచిస్తారు) సెక్షన్ 2లోని సబ్-సెక్షన్ (1) యొక్క క్లాజ్ (m) యొక్క సబ్-క్లాజ్ (iv) ప్రకారం ఫైనాన్షియల్ ఇన్‌స్టిట్యూషన్. నోటిఫికేషన్ నంబర్ S.O 3466 (E) తేదీ 18 డిసెంబర్, 2015 భారత ప్రభుత్వం, ఆర్థిక సేవల విభాగం, ఆర్థిక మంత్రిత్వ శాఖ, న్యూఢిల్లీ జారీ చేసిన ప్రకారం నిర్మాణం కోసం రుణాలను అడ్వాన్సింగ్ చేసే వ్యాపారాన్ని మరియు / లేదా నివాస గృహాల కొనుగోలు నిర్వహిస్తోంది మరియు దిగువ పేర్కొన్న చార్ట్‌లోని కాలమ్ నం. 2లో పేర్కొన్న విధంగా రుణగ్రహీత / సహ-రుణగ్రహీతలు MAHOFIN నుండి రుణం పొందారు మరియు MAHOFN సెక్యూర్డ్ క్రెడిటార్ అయినందున SARFAESI చట్టం ప్రకారం సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002లోని రూల్ 2తో చదవబడిన ఈ చట్టంలోని సెక్షన్ 13(2) క్రింద అందించబడిన అధికారాలను ఉపయోగించడం ద్వారా ఈ క్రింద పేర్కొన్న విధంగా రుణగ్రహీతలు / సహ-రుణగ్రహీతలను పిలుస్తూ, నోటీసులలో పేర్కొన్న మొత్తాన్ని తదుపరి వడ్డీతో నోటీసు తేదీ నుండి 60 రోజులలోపు తిరిగి చెల్లించమని డిమాండ్ నోటీసు జారీ చేయడం జరిగింది. కాని వివిధ కారణాల వల్ల వారిలో కొందరికి నోటీసులు అందజేయబడలేదు. దానితో పాటు క్రింద పేర్కొనబడిన రుణగ్రహీతల సమాచారం యొక్క ప్రయోజనాల కోసం, ఈ పబ్లిక్ నోటీసు ద్వారా చెప్పబడిన రుణగ్రహీతలకు తెలియజేయబడుతోంది.

| క్ర. సం. | రుణగ్రహీత మరియు సహ రుణగ్రహీత పేరు/LAN/ బ్రాంచ్ | ఇంట్రెస్ట్ క్రియేట్ చేయబడిన సెక్యూర్డ్ అసెట్‌కు సంబంధించి వివరణ | NPA తేదీ | నోటీసు పంపిన తేదీ & బకాయి మొత్తం |
|---|---|---|---|---|
| 1. | ముత్యాల నవలోక, కీసర మహేందర్, చొప్పరి రజిత NLAP0111017699/ తిరుమల టాలీస్ ఎక్స్ రోడ్ | ఇం.నం. & సర్వే నం. ప్లాట్ నం.22 & 300/A/1, మొత్తం ల్యాండ్ విస్తీర్ణం 242.00 చ.గజాలు, కమాన్‌పూర్ గ్రామం, కమాన్‌పూర్ తాలూక, జిల్లా-పెద్దపల్లి, తెలంగాణ, పిన్‌కోడ్: 505188. తూర్పు: ఓపెన్ ప్లాట్ నం.23, పడమర-ఓపెన్ ప్లాట్ నం.21, దక్షిణం- 16 ఫీట్స్ వైడ్ ప్లాట్స్ రోడ్, ఉత్తరం- ఇతరుల ఓపెన్ ప్లాట్ | 15-03-2025 | 20-03-2025 & రూ.303700/- |

అందువల్ల, పైన పేర్కొన్న విధంగా రుణగ్రహీతలు / సహ-రుణగ్రహీతలకు ఈ నోటీసు ప్రచురించబడిన 60 రోజులలోపు సంబంధిత రుణగ్రహీత / సహ-రుణగ్రహీతకు సంబంధించి, పైన చూపిన విధంగా బకాయి మొత్తాన్ని చెల్లించవలసిందిగా వారిని కోరడం జరుగుతుంది.సంబంధిత రుణగ్రహీత/సహ-రుణగ్రహీత తదుపరి వడ్డీతో పాటు బకాయి మొత్తాన్ని చెల్లించడంలో విఫలమైతే, పైన వివరించిన విధంగా ఎన్‌ఫోర్స్‌మెంట్ సెక్యూరిటీ ఇంట్రెస్ట్ అమలు చేయడం కోసం u/s 13(4)ని MAHOFIN పైన వివరించిన ఆస్తులపై చర్యలు తీసుకోవలసి ఉంటుంది. కింద సూచించిన విధంగా ఇతర పద్ధతులలో నోటీసు సేవ కోసం కూడా తదుపరి చర్యలు తీసుకోబడుతున్నాయి. SARFAESI చట్టంలోని సెక్షన్ 13(8)లో పబ్లిక్ వేలం లేదా ప్రైవేట్ ఒప్పందం ద్వారా బదిలీ చేయడానికి నోటీసును ప్రచురించే తేదీకి ముందు ఏ సమయంలోనైనా MAHOFIN ద్వారా అయ్యే ఖర్చులు, ఛార్జీలు మరియు ఖర్చులతో పాటు చెల్లించాల్సిన మొత్తాన్ని చెల్లించిన తర్వాత పేర్కొన్న తనఖా రీడీమ్ చేయబడుతుందని మీరు గమనించాలి.
SARFAESI చట్టం యొక్క S-13 (13)ప్రకారం, మీరు సెక్యూర్డ్ ప్రాపర్టీలను ఏ పద్ధతిలోనైనా అమ్మకం, లీజు లేదా మరే ఇతర పద్ధతిలో బదిలీ చేయకుండా మరియు/లేదా వ్యవహరించకుండా నిరోధించబడ్డారని గుర్తుంచుకోండి.

తేది: 24/04/2025 ప్రదేశం: తెలంగాణ సం/- అధీకృత అధికారి, మణప్పురం హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్

## ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించిన కంటోన్మెంట్ ఎమ్మెల్యే

సికింద్రాబాద్ కంటోన్మెంట్, ఏప్రిల్ 23 (సాక్ష్యం న్యూస్) : కంటోన్మెంట్ నియోజకవర్గం పరిధిలోని వార్డు 3, బొలంరాయిలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఎమ్మెల్యే శ్రీగణేష్ సందర్శించారు. అక్కడ ఉన్న సౌకర్యాలను, పిహెచ్‌సి కి వచ్చే ప్రజలకు అందుతున్న సేవల గురించి అధికారులను అడిగి తెలుసుకున్నారు. పిహెచ్‌సి నిర్వహిస్తున్న విధానం



పట్ల ప్రజలకు అందుతున్న సేవల పట్ల ఎమ్మెల్యే సంతృప్తి వ్యక్తం చేశారు. పేషెంట్లు అధికంగా వస్తున్న నేపథ్యంలో సిబ్బంది విజ్ఞప్తి మేరకు అదనపు బెడ్లు ఏర్పాటు చేయడానికి ఆ పక్కనే ఉన్న గదులను కూడా పిహెచ్‌సి కి కేటాయించాల్సిందిగా కంటోన్మెంట్ సిఇవో మధుకర్ నాయక్ తో మాట్లాడారు. ప్రజాసేవకు తాను ఎప్పుడూ ముందుంటానని ప్రజల ఆరోగ్యం కోసం రాష్ట్ర ప్రభుత్వం అధిక ప్రాధాన్యం ఇస్తుందని అన్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి ఎలాంటి అవసరం ఉన్నా తాను అందుబాటులోనే ఉంటానని ఎమ్మెల్యే సిబ్బందికి, ప్రజలకు హామీ ఇచ్చారు. ఈ పర్యటనలో ఎమ్మెల్యేతో పాటు కంటోన్మెంట్ మాజీ వైస్ ప్రెసిడెంట్ జంపన ప్రతాప్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రమాదానికి గురైన తండ్రి, కొడుకులకు చేయూత

నర్సంపేట ఏప్రిల్ 23( సాక్ష్యం న్యూస్ ) : ప్రమాదానికి గురైన తండ్రి కొడుకులకు ధర్మరావుపేట విలేజ్ డెవలప్మెంట్ సొసైటీ దాతల నుంచి ఆర్థిక సహాయం అందించింది. వరంగల్ జిల్లా ఖానాపూర్ మండలం ధర్మరావుపేట గ్రామానికి చెందిన ఇంతలా అశోక్ వారి కుమారుడు చరణ్ లు ఇటీవల కాలంలో



నర్సంపేట పట్టణంలోని సర్వాపురం రోడ్డులో ప్రమాదానికి గురయ్యారు. కాగా విలేజ్ డెవలప్మెంట్ సొసైటీ ఆధ్వర్యంలో బాధిత కుటుంబానికి గ్రామంలో , ఇతర ప్రాంతాలలో నివసిస్తున్న వారి నుండి అందరూ కలిసి ఒక లక్ష ఐదు వందల రూపాయలు (1,00,500 ) విరాళాలు సేకరించారు. ఇట్టి డబ్బులను పోస్ట్ ఆఫీస్ లో కిసాన్ వికాస్ పాత్ర అనే స్కీం లో డిపాజిట్ చేసి , దానికి సంబంధించిన డాక్యుమెంట్ పత్రాలను విలేజ్ డెవలప్మెంట్ సొసైటీ అధ్యక్షులు తోట రవి ఆధ్వర్యంలో వారి కుటుంబ సభ్యులకు అందజేశారు. గ్రామంలో సొసైటీ కి సహకరిస్తున్న గ్రామస్తులకి ,యువతకి, దాతలకి అధ్యక్షులు తోట రవి ప్రత్యేక ధన్యవాదాలు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సొసైటీ ఫౌండర్ ప్రెసిడెంట్ చెంచాల కృష్ణ, మాజీ సొసైటీ అధ్యక్షులు కత్తుల వెంకన్న,కొడా సురేందర్, జినుకల అశోక్ చెంచాల లక్ష్మీ నారాయణ,కొనుకటి రాజు,మెడిదా అనిల్ అన్ని యువజన సంఘాల బాధ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఒకేషనల్‌లో ఎస్ఆర్ విద్యార్థుల ప్రభంజనం

నర్సంపేట ఏప్రిల్ 23 (సాక్ష్యం న్యూస్ ) : ఇంటర్మీడియట్ ఒకేషనల్ పరీక్ష ఫలితాలలో నర్సంపేట లోని ఎస్సార్ ఒకేషనల్ విద్యార్థులు జిల్లా రాష్ట్రస్థాయి స్థాయి మార్కులు సాధించి ప్రభంజనం సృష్టించారు. ఎం పి హెచ్ డబ్ల్యు ద్వితీయ సంవత్సరం



సూనావత్ అనూష 972, భుక్య శైలు 957, అజ్మీరా అంజలి 949 , గుగులోతు బిందు 935, ఎం ఎల్ టి మండల ప్రవలిక 864 ఎం 1%ర్% ఇయర్ ఎల్ టి గ్రూప్ లో గోనెల ప్రావ్యాణి 483, ఈ టీ గ్రూప్ లింగాల వైష్ణవి 482 , పొన్నం హాసిని 467, ఎం ఎల్ టి జరుపుల తిరుపతి 461 ఎం పి హెచ్ డబ్ల్యు గిరికత్తుల వర్షిని 469, ఎక్కాల బన్నీ 458, సూనావత్ సంగీత ఈ టీ గ్రూప్ 455, మార్కులు సాధించి జిల్లా, రాష్ట్ర స్థాయి మార్కులు సాధించారని కళాశాల కరస్పాండెంట్ కొయ్యడి సనత్ కుమార్ తెలిపారు. సాధించి న విద్యార్థులను లెక్చరర్స్ ను కళాశాల కరస్పాండెంట్ కొయ్యడి సనత్ కుమార్ అభినందించారు. ఈ కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్ కొయ్యడి శిరీష, వైస్ ప్రిన్సిపాల్ అజ్మీర సూరయ్య, లెక్చరర్స్ పాలడుగుల సంతోష్, సూనావత్ రమేష్, జాటో సునీత, ధరావత్ దేవ్ సింగ్, వరంగంటి సందీప్, వి శ్వేత బానోత్ వెంకన్న, లయన్ ప్రవీణ్ , శతారాశి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# వినూత్నంగా నిరసన వ్యక్తంచేసిన ఎమ్మెల్యే

మల్కాజ్గిరి, ఏప్రిల్ 23 (సాక్ష్యం న్యూస్): గ్రేటర్ హైదరాబాదులోని మల్కాజ్గిరి నియోజకవర్గంలో ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ లేకపోవడంతో మల్కాజ్గిరి మున్సిపల్ సర్కిల్ కార్యాలయం వద్ద మల్కాజ్గిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి చెట్టు కింద టేబుల్ కుర్చీ వేసుకొని ప్రజలు ఇచ్చే అర్జీలను ప్రజా సమస్యలను తెలుసుకుంటూ , సంబంధిత అధికారులకు తెలియజేస్తూ వినూత్నంగా నిరసన వ్యక్తం చేశారు . ప్రజలు అనేక సమస్యలతో సతమత అవుతున్న తరుణంలో వారి అర్జీలను తెలుసుకుంటూ ఇందులో ముఖ్యంగా ప్రజా పాలనలో ప్రభుత్వం ఇచ్చిన హామీ గ్యాస్ సబ్సిడీ , 200 యూనిట్లలోపు కరెంటు బిల్లు సబ్సిడీ , నెరవేరకపోవడం , వికలాంగులకు సదరం సర్టిఫికెట్ అందించడంలో కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన కొత్త స్కీముల ద్వారా వికలాంగులు ఇబ్బందులు ఎదుర్కోవడం, అర్హులైన పేదలకు పెన్షన్లు అందుక పోడం, ప్రజా పాలనలో దరఖాస్తు చేసుకున్న రేషన్ కార్డులు రావడంలేదని, ఇందిరమ్మ ఇండ్లు ఎప్పుడు వస్తాయని, రాజీవ్ యువ వికాస్ పథకాలు ఎప్పుడు అందుతాయని ప్రజలు అడుగుతున్నారని ఈ విషయాలను అధికారుల దృష్టికి తీసుకెళ్తే దాటవేత ధోరణిలో సమాధానాలు చెబుతున్నారని మరి ముఖ్యంగా కెసిఆర్ ప్రభుత్వంలో దాదాపు అన్ని నియోజకవర్గాలలో ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ నిర్మించి నియోజకవర్గ సమస్యలు పరిష్కరించేందుకు ఎమ్మెల్యే ను కలిసి విన్నవించుకునేందుకు ఏర్పాటు చేశారు కానీ మల్కాజిగిరి నియోజకవర్గం లో ఇంతవరకు క్యాంప్ ఆఫీస్ లేకపోవడంతో కలెక్టర్ దృష్టికి తీసుకెళ్తే జిహెచ్ఎంసి కమిషనర్ కు అక్కడి నుండి అడిషనల్ కమిషనర్ (ఎస్టేట్స్) జోనల్ కమిషనర్ నుండి డిప్యూటీ కమిషనర్ కు తెలియజేయాలని ఈ విధంగా తిప్పుతున్నారు తప్ప పనులు మాత్రం చేయడం లేదు. అదేవిధంగా ఎమ్మెల్యే కు ప్రభుత్వ వ్యక్తిగత సహాయకుని (పి.ఎ.) కేటాయించాలని అసెంబ్లీ సెక్రటరీ, జి ఏ డి, అధికారులకు తెలియజేసిన స్పందన లేకపోవడం తో మల్కాజ్గిరి మున్సిపల్ సర్కిల్ కార్యాలయం ముందు చెట్టు కింద కూర్చుని నిరసన వ్యక్తం చేస్తున్నాము. మల్కాజ్గిరి నియోజకవర్గం ప్రజల సమస్యలు ఎక్కడ ఉంటే ఆ సర్కిల్ కార్యాలయంలో అవసరమైతే కలెక్టర్ కార్యాలయం సమీపంలో కూర్చొని సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ మేకల సునీత రాము యాదవ్, మాజీ కార్పొరేటర్లు జగదీష్ గౌడ్ , మురుగేష్, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు బద్దం పరశురాం రెడ్డి, జెఎసి వెంకన్న , జీకే హనుమంతరావు, అమినుద్దీన్ , రాము యాదవ్, చిన్న యాదవ్, శివకుమార్ ,బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, మహిళలు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రిన్సిపల్ ను తొలగించాలంటూ ప్రవేట్ టీచర్ల ధర్నా

ఉప్పల్, ఏప్రిల్ 23 (సాక్ష్యం న్యూస్) : మేడ్చల్ జిల్లా ఉప్పల్ మండలంలోని





నల్లచెరువు దగ్గర ఉన్నటువంటి శ్రీ చైతన్య స్కూల్లో పనిచేస్తున్న టీచర్లను గత ఆరు నెలలుగా ప్రిన్సిపల్ జ్యోత్స్న వేధింపులకు గురి చేస్తున్నారని తెలంగాణ ప్రైవేట్ టీచర్స్ ఫోరం రాష్ట్ర అధ్యక్షులు షేక్ షబ్బీర్ అలీ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ప్రిన్సిపల్ జ్యోత్స్న గారు అక్కడ పని చేస్తున్న ఉపాధ్యాయులను బానిసలుగా చూస్తున్నారని, అసభ్యకరంగా మాట్లాడుతూ కించపరుస్తున్నారని తమ ఆవేదన వ్యక్తం చేశారు. ప్రతి చిన్న విషయానికి టీచర్ల పట్ల దురుసుగా ప్రవర్తిస్తూ, అన్ పార్లమెంటరీ పదజాలంతో దూషిస్తూ, మానసికంగా వేధింపులకు గురి చేస్తున్నారని టీచర్లు తెలిపారు. అందుకే ప్రిన్సిపల్ జోత్స్న తొలగించాలని అందరు టీచర్లు కలిసి యాజమాన్యం కు మెమొర%శ%దం ఇచ్చామని, అయినా కూడా యాజమాన్యం ఇంతవరకు ఆమె పైన ఇలాంటి చర్యలు తీసుకోకపోవడంతో ధర్నాకు దిగవలసి వచ్చిందని మందా ఎల్లన్న టీచర్ తెలిపారు. ఇక్కడ పనిచేస్తున్న టీచర్స్ %ఠ% నాన్ టీచింగ్ సిబ్బంది యొక్క ఆవేదనను అర్థం చేసుకొని ప్రిన్సిపల్ జ్యోత్స్నను వెంటనే తొలగించి, మంచి ఎడ్యుకేషన్ తో కూడినటువంటి వాతావరణం కల్పించే విధంగా యాజమాన్యం చర్యలు తీసుకోవాలని ప్రైవేట్ టీచర్లు





యాజమాన్యానికి మొరపెట్టుకున్నారు. ఈ సందర్భంగా టిపిటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు షేక్ షబ్బీర్ అలీ మాట్లాడుతూ ప్రవేట్ టీచర్లకు ఎక్కడ అన్యాయం జరిగినా వారికి అండగా పోరాడుతామని తెలిపారు. ప్రిన్సిపల్ జ్యోత్స్నను తొలగించే వరకు మా పోరాటం ఆగదని, ఒక్క ప్రిన్సిపల్ కొరకు 30 మంది టీచర్లను మరియు నాన్ టీచింగ్ సిబ్బందిను ఇబ్బందులకు గురి చేయడం సరైంది కాదన్నారు. ఇప్పటికైనా యాజమాన్యం స్పందించి ఇక్కడ పనిచేస్తున్న టీచర్ల ఆవేదనను అర్థం చేసుకొని ప్రిన్సిపల్ జ్యోత్స్న ను తొలగించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జగదీష్, నవీన్, నరేష్, వరలక్ష్మి, విష్ణు ప్రియ, జీజ, స్వప్న, టీచర్లు తదితరులు పాల్గొన్నారు.

## మనుబోతుల గడ్డలో ఘనంగా ప్రైమరీ లెవెల్ గ్రాడ్యుయేషన్ డే సెలబ్రేషన్స్

నర్సంపేట ఏప్రిల్ 23 ( సాక్ష్యం న్యూస్ ) : వరంగల్ జిల్లా ఖానాపురం మండలం మనుబోతుల గడ్డ ప్రాథమిక పాఠశాలలో ప్రైమరీ లెవెల్ గ్రాడ్యుయేషన్ డే సెలబ్రేషన్స్ ఘనంగా జరిగాయి. ఈ సెలబ్రేషన్ లో పాఠశాల ప్రధానోపాధ్యాయులు కాకాని అశోక్ సహ ఉపాధ్యాయులు వాంకుడోత్ వాగ్య భూక్య వీరన్న వల్లాల అశోక్ బిల్లా వెంకటేశ్వర్లు అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ భూక్యదర్శీ పాల్గొని విద్యార్థులకు ఉత్తీర్ణత పట్టాలు అందించారు. ఈ సందర్భంగా పేరెంట్స్ కమిటీ సమావేశం లో పాఠశాల ప్రధానోపాధ్యాయులు కాకాని అశోక్ మాట్లాడుతూ



పాఠశాలలో విద్యార్థులను అన్ని రంగాలలో తీర్చిదిద్దామని చెప్పారు. మను బోతుల గడ్డ, బందమీద మామిడి తండ గ్రామాలలోని విద్యార్థులను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని వారు కోరారు. బడి ఈడు పిల్లలను బడిలో చేర్పించాలని యువజన సంఘాలు మహిళా సంఘాలు సహకరించాలని ఆయన కోరారు. అపార అనుభవజ్ఞులైనటువంటి ఉపాధ్యాయులు విద్య బోధనను అందిస్తున్నామని ఆయన వివరించారు. గ్రామాలలో ముందస్తు బడిబాటను నిర్వహించి పలువురు విద్యార్థులను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించామని చెప్పారు. ఇందుకు ఉపాధ్యాయుల కృషి ఎంతో ఉన్నదని చెప్పారు. అనంతరం విద్యార్థులు ఆటపాటలతో సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించారు. ఈ సెలబ్రేషన్లో మహిళలు పిల్లల తల్లిదండ్రులు అంగన్ వాడీ టీచర్ తేజావత్ కవిత, ఆయా తేజావత్ జ్యోతి విద్యార్థులు పాల్గొన్నారు.

## ధాన్యం దళారులకు విక్రయించి నష్టపోకూడదు

### మార్కెట్ వైస్ చైర్మన్ శాఖమూరి హరిబాబు

ఖానాపురం ఏప్రిల్ 23 ( సాక్ష్యం న్యూస్ ) : రైతులు వరి ధాన్యం దళారులకు విక్రయించి నష్టపోకూడదని నర్సంపేట మార్కెట్ వైస్ చైర్మన్ శాఖమూరి హరిబాబు అన్నారు. ఖానాపురం మండలం బుధరావుపేట గ్రామంలో పద్మావతి రైతు ఉత్పత్తి సంఘం ఐనపల్లి వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఖానాపురం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు , నర్సంపేట మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ శాఖమూరి హరిబాబు , బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఎర్ర జగన్మోహన్ రెడ్డి ప్రారంభించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ రైతులు మద్దతు ధర పొందాలంటే ప్రభుత్వం ఏర్పాటు



చేసిన కొనుగోలు కేంద్రాలకే వరి ధాన్యాన్ని తీసుకురావాలన్నారు. దళారులను నమ్మి మోసపోకుండా జాగ్రత్తపడాలని రైతులకు సూచించారు. ధాన్యం తీసుకురాబోతున్న రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా నిర్వాహకులు తగిన ఏర్పాట్లు చేయాలని సూచించారు. ఈకార్యక్రమంలో ఖానాపురం మండల కాంగ్రెస్ కిసాన్ సెల్ అధ్యక్షులు చెడిపాక ఉపేందర్ , సెంటర్ ఇన్చార్జులు గిరగాని నర్సయ్య , గట్ల సుదర్శన్, సింగం రాజయ్య , బుధరావుపేట కాంగ్రెస్ గ్రామ పార్టీ అధ్యక్షులు లాల్ సాహెబ్ , చాంద్ పాషా, లింగిడి వెంకన్న , యాకుబ్ అలీ , నజీర్, భరత్ రెడ్డి, గట్టు వెంకటయ్య, ఎల్లయ్య, గుడిసెనూరయ్య ,వెంకటనారాయణ, జైపాల్ రెడ్డి, పులిగిల్ల శ్రీను దామోదర్ రెడ్డి రైతులు పాల్గొన్నారు.

# అమృత్ భారత్ పథకం కింద అభివృద్ధి పనులు వేగంగా పూర్తి చేయాలి

### దక్షిణ మధ్య రైల్వే జీఎంను కోరిన వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య

### కాజీపేట రైల్వే సమస్యలపై జీఎంతో సుదీర్ఘంగా చర్చించిన ఎంపీ

ఉమ్మడి వరంగల్ జిల్లా బ్యూరో (సాక్ష్యం న్యూస్ ) : దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ అరుణ్ కుమార్ జైన్ తో వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య సమావేశం అయ్యారు. వరంగల్ పార్లమెంట్ పరిధిలో పెండింగ్ లో ఉన్న రైల్వే సమస్యలను పూర్తి చేయాలని బుధవారం సికింద్రాబాద్ రైల్ నిలయంలో జీఎంకు వినతి పత్రం అందజేశారు. దక్షిణ మధ్య రైల్వే జోన్ లో కీలకమైన కాజీపేట జంక్షన్ ప్రాముఖ్యతను ఎట్టి పరిస్థితుల్లో తగ్గకుండా చూడాలని వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య రైల్వే జీఎంను కోరారు. కాజీపేట లోకో రన్నింగ్ డిపో సిబ్బందిని విజయవాడలోని లోకో రన్నింగ్ డిపో బదిలీ చేయడం, ప్రస్తుతం కాజీపేట లోకో రన్నింగ్ స్టేషన్ లో కొత్త పోస్టుల భర్తీకి అధికారులు ఎలాంటి ప్రయత్నాలు చేయకపోవడం వంటి విషయాలపై రైల్వే జీఎం ను వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య వివరణ కోరారు. కాజీపేటలో 709 మంది ఉద్యోగుల సంఖ్యకు కేవలం 526 మంది ఉద్యోగులు మాత్రమే విధులు నిర్వహిస్తున్నారని తెలియజేశారు. ప్రస్తుతం కాజీపేట లోకో రన్నింగ్ స్టేషన్‌కు 184 కొత్త పోస్టింగ్‌లు మంజూరు చేసినప్పటికీ, పోస్టుల భర్తీకి అధికారులు ఎలాంటి ప్రయత్నం చేయడం లేదని, దీని వల్ల ఉన్న ఉద్యోగులపై అధిక భారం పడుతుందని వరంగల్ ఎంపీ కడియం డా. కడియంకావ్య రైల్వే జీఎం కు వివరించారు. ఇప్పుడు కీలకమైన కోచింగ్ క్రూ లింక్‌లను రైల్వే అధికారులు బదిలీ చేయాలని నిర్ణయించుకున్నారని, జూలై 14, 2022న జరిగిన జాయింట్ కమిటీ సమావేశంలో రైల్వే అథారిటీ ఇచ్చిన హామీని ఉల్లంఘించి, కృష్ణా, ఎల్‌టిటి, కోణార్క్ మరియు గౌతమి



ఎక్స్‌ప్రెస్ లను కాజీపేట నుండి విజయవాడ డిపోకు తలుస్తున్నారని పేర్కొన్నారు. మంగళవారం నుండి ఈ ఎక్స్ ప్రెస్ లింకులను విజయవాడ నుండి ఆపరేట్ చేస్తున్నట్లు అందుకు సంబంధించిన ఛార్ట్ తయారు చేశారని తెలిపారు. గతంలో ఈ లింకును కాజీపేట డిపో వారే అప్ అండ్ డౌన్ రూట్లో నడిపే వారని పేర్కొన్నారు. ఇప్పుడు ఈ నాలుగు క్రూ లింకులను మార్చకుండా యథావిధిగా కొనసాగించాలని రైల్వే జీఎంను ఎంపి కోరారు. అమృత్ భారత్ పథకం కింద వరంగల్ , కాజీపేట రైల్వే స్టేషన్లలో జరుగుతున్న అభివృద్ధి పనులను వేగంగా పూర్తి చేసే ప్రయాణికులకు అందుబాటులోకి తీసుకురావాలని కోరారు. అంతేకాకుండా కాజీపేట బస్టాండ్ ఏర్పాటుకు త్వరితగతిన నిర్ణయం తీసుకోవాలని ఎంపీ విజ్ఞప్తి చేశారు. గతంలో అధికారులతో కలిసి స్థలం పరిశీలన చేసినట్లు వెల్లడించారు. స్థల నిర్ణయం ప్రకటిస్తే వెంటనే బస్టాండ్ నిర్మాణం జరుగుతుందని పేర్కొన్నారు. ప్రస్తుత నిర్ణయాలతో కాజీపేట రైల్వే డివిజన్ ఏర్పాటుకు ఎలాంటి అడ్డంకులు లేకుండా చూడాలని ఎంపీ విజ్ఞప్తి చేశారు. రైల్వే యూనియన్ తో సమావేశం ఏర్పాటు చేసి వారి సమస్యలను పరిష్కరించాలని ఎంపీ జీఎంను కోరారు. వరంగల్ పార్లమెంట్ సభ్యులు డాక్టర్ కడియం కావ్య అభ్యర్థనల పట్ల రైల్వే జీఎం సానుకూలంగా స్పందించారు. వరంగల్ ఎంపీ కోరినట్లు డివిజన్ ఏర్పాటుకు ఎలాంటి అడ్డంకులు లేకుండా, కాజీపేట ప్రాముఖ్యతను తగ్గకుండా రైల్వే సమస్యలను పరిష్కరిస్తామని రైల్వే జీఎం తెలిపారని ఎంపీ వివరించారు. మూడు రోజుల్లో రైల్వే యూనియన్ తో సమావేశమై వారి సమస్యలు పరిష్కరిస్తామని రైల్వే జీఎం తెలిపారని అన్నారు. ఈ సమావేశంలో వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య తో పాటు ఎంపీలు రఘురాం రెడ్డి, చామల కిరణ్ కుమార్ రెడ్డి పాల్గొన్నారు.

## చెరువు మట్టి ఇటుక బట్టికి తరలింపు

### పట్టించుకోని అధికారులు??

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 23 సాక్ష్యంన్యూస్ మహబూబాబాద్ జిల్లా మరిపెడ మున్సిపాలిటీలో ఇటుక బట్టీల దందా జోరుగా సాగుతోంది. మరిపెడ మున్సిపాలిటీ కేంద్రంలోని మోదుగుకుంట,మల్లయ్య కుంట నుండి మట్టిని ఇటుక బట్టీలకు తరలిస్తుండడంతో మరిపెడ ఇరిగేషన్ శాఖ డీఈ కు ఫోన్ ద్వారా సమాచారం అందించగా 120 స్క్వేర్ మీటర్లకు పర్మిషన్ ఇవ్వడం జరిగిందని తెలిపారు...కానీ ఇటుక బట్టి వ్యాపారులు తమ ఇష్టానుసారంగా



నిర్మానుష్య ప్రదేశాలలో ఓ ఐదు సంవత్సరాలకు సరిపోను మట్టిని నిలువ చేసుకుంటున్నారు...అధికారులు పర్యవేక్షణ లేకపోవడంతో వ్యాపారులు ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నారు.ఎలాంటి అనుమతులు లేకుండానే పదుల సంఖ్యలో బట్టీలను నడుపుతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించాలని మరిపెడ మున్సిపాలిటీ ప్రజలు కోరుకుంటున్నారు.

**అధికారులకు భయపడేదే లేదు**

చెరువు మట్టిని పట్టపగలే ఇటుక బట్టీలకు తరలిస్తూ ట్రాక్టర్,జెసిబి యజమానులు అధికారులకు భయపడేది లేదన్నారు...అక్కడ ఖర్చుపెట్టి కొనుగోలు చేసిన యంత్రాలను ఇంట్లో పెట్టుకుని ఉంటే నెలసరి ఇన్స్టాల్మెంట్లు ఎట్లా కడతామని ప్రశ్నిస్తున్నారు.? రాత్రి పగలు తేడా లేకుండా ఇసుకను తరలిస్తుంటే లేని తప్పు,చెరువు మట్టిని ఇటుక బట్టీలకు తరలిస్తే తప్పేంటని ప్రశ్నిస్తున్నారు.! అధికారులకు కలిసిన తర్వాతనే పట్టపగలే చెరువు నుండి మట్టిని ఇటుక బట్టీలకు తరలిస్తున్నామని ఇటుక వ్యాపారులు బహిరంగంగానే చెప్పుకుంటున్నారు..మరిపెడలో జరుగుతున్న ఈ వ్యవహారంపై జిల్లా స్థాయి అధికారులు ఎలా స్పందించారో వేచి చూడాల్సిందే?

**పూర్తి వివరాలతో వచ్చే సంచికలో మీ సాక్ష్యం న్యూస్ లో చూడండి**

## ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన కాంగ్రెస్ పార్టీ మెదక్ మండల అధ్యక్షుడు కిల్లా శంకర్

మెదక్, ఏప్రిల్ 23(సాక్ష్యం ):
ధాన్యం కొనుగోలు కేంద్రం ను మెదక్ మండలం పరిధిలోని పేరూరు గ్రామంలో బుధవారం రోజున మెదక్ మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు



కిల్లా శంకర్ ప్రారంభించారు, అనంతరం కీల శంకర్ మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతి గింజ కొంటుందని అన్నారు, ఈ కార్యక్రమంలో, ఏపీఎం ఇందిరా, సీసీ మహాలక్ష్మి సీసీ శ్రీనివాస్, గ్రామ మహిళ సమాఖ్య అధ్యక్షురాలు జి గంగమని ఉపాధ్యక్షులు ఎం అనూష, సీఏ సుజాత పేరూరు గ్రామ రైతులు,శేకయ్య సాయిలు యాదగిరి మల్లేశం నర్సింలు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## ఘనంగా కుర్తివాడ ప్రాథమిక పాఠశాల వార్షికోత్సవం

- ఉత్సాహంగా పాల్గొన్న విద్యార్థులు
- అభినందించిన ఎంఈఓ ప్రతాప్ రెడ్డి

సాక్ష్యం (పాపన్నపేట ఏప్రిల్23):
మండల పరిధిలోని కుర్తివాడలో ప్రాథమిక పాఠశాల వార్షికోత్సవం మంగళవారం రాత్రి ఘనంగా నిర్వహించారు. ఈ వార్షికోత్సవంలో చిన్నారి




విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని సందడి చేసిన తీరు అందరినీ ఆకట్టుకుంది. మంగళవారం సాయంత్రం గ్రామంలో బతుకమ్మ, బోనాలతో ప్రదర్శన నిర్వహించారు. అనంతరం పాఠశాలకు చేరుకొని పాఠశాల ప్రాంగణంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆడి పాడి తల్లిదండ్రులకు, అతిథులకు మరియు గ్రామస్తులకు కనువిందు చేశారు. ఎంతో ఉత్సాహంగా కొనసాగిన ఈ కార్యక్రమం ఆద్యంతం రంగులమయంగా, కనులవిందుగా కొనసాగింది. సాంస్కృతిక కార్యక్రమాలు హోరెత్తించాయి. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మండల విద్యాధికారి ప్రతాపరెడ్డి మాట్లాడుతూ సర్కారు బడుల్లో నాణ్యమైన విద్య అందుతుందని, నిష్ణాతులైన ఉపాధ్యాయుల చేత బోధన జరుగుతుందన్నారు. కుర్తివాడ మంచి మేధావులు ఉన్న గ్రామం అన్నారు. విద్యార్థులు చక్కని ప్రదర్శన కనబరిచారని అభినందించారు. కార్యక్రమం అనంతరం పాఠశాల ప్రధానోపాధ్యాయులు మేఘ్య నాయక్ ఆధ్వర్యంలో అతిథులకు సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్ రావు, నవీన్, పలు ఉపాధ్యాయ సంఘాల నాయకులు, పాఠశాల సిబ్బంది జనార్ధన్, శ్రీనివాస్, మల్లేశం, లావణ్య, స్వప్న,గ్రామ పెద్దలు,యువజన నాయకులు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన సహారా యూత్ సభ్యులు

పాపన్నపేట, ఏప్రిల్ 23(సాక్ష్యం ):
మండల కేంద్రమైన పాపన్నపేట లో సహారా యూత్ మాజీ అధ్యక్షులు,





పాపన్నపేట గ్రామపంచాయతీ మాజీ మాజీ వార్డ్ మెంబర్ నాయకోటి శ్రీనివాస్ వివాహంలో సహారా యూత్ సభ్యులు మరియు గ్రామ ప్రజాప్రతినిధులు పెద్దలు పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు, ఈ కార్యక్రమంలో స్నేహితులు సహారా యూత్ సభ్యులు పాల్గొన్నారు.

## పెద్ది కృష్ణమూర్తిని కలిసిన జంగా రాఘవ రెడ్డి

జనగామ జిల్లా బ్యూరో, సాక్ష్యం న్యూస్:
హైద్రాబాద్ నుండి మహబూబాబాద్ జిల్లాకు ఆయిల్ పామ్ తోటల తనిఖీలో భాగంగా బుధవారం రోజున మార్గమధ్యలో ఉన్న జనగామ జిల్లా దేవరుప్పుల మండలకేంద్రంలోని చౌరస్తా ప్రాంగణంలో దేవరుప్పుల పిఏసిఎస్ డైరెక్టర్ పెద్ది కృష్ణమూర్తి గౌడ్ ను కలిసిన తెలంగాణ రాష్ట్ర ఆయిల్ ఫెడ్



కార్పొరేషన్ చైర్మన్ జంగా రాఘవ రెడ్డి. ఈ సందర్భంగా దేవరుప్పుల మండల కాంగ్రెస్ పార్టీ శ్రేణులతో కలిసి టీ తాగారు.వారితో సరదాగా ముచ్చటిస్తూ మండలంలో ఉన్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో సైంటిస్ట్ బి.యన్.రావు,మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు,యూత్ నాయకులు,తదితరులు పాల్గొన్నారు.

## పర్యాటకులపై మారణకాండను యావత్ సమాజం ఖండించాలి

- డాక్టర్ మోహనకృష్ణ భార్గవ పిలుపు
- జమ్మూకాశ్మీర్ ఉగ్రదాడిపై కొవ్వత్తులతో నిరసన, అశ్రునివాళి
- కొవ్వొత్తులు, కాగడాలతో విశ్వహిందూ పరిషత్ భారీ నిరసన
- భారీగా తరలివచ్చిన ప్రజలు
- జీహాదీ తీవ్రవాదులకు వ్యతిరేకంగా నినాదాలు

జనగామ జిల్లా బ్యూరో, సాక్ష్యం న్యూస్:
జమ్మూకాశ్మీర్ లోని పెహల్గామ్ లో యావత్ సమాజం దిగ్భ్రాంతి కరమైన సంఘటన చోటుచేసుకుంది, పర్యాటకులపై జీహాదీ ఉ



గ్రవాదులు దాడి చేసి వేటాడి వెంటాడి హిందువులను గుర్తించి అక్కడిక్కడే హతమార్చారు. అత్యంత కిరాతకంగా 30కి పైగా పర్యాటకులను చంపివేయగా వంద మందికి పైగా గాయపడ్డారు. ఈ ఉగ్రదాడిని నిరసిస్తూ విశ్వహిందూ పరిషత్ జనగామ జిల్లా ఆధ్వర్యంలో బుధవారం రోజున నిరసన కార్యక్రమం చేపట్టారు. నెహ్రూపార్క్ నుండి శివాజీ చౌక్ వరకు హిందువులందరూ కలిసి కొవ్వత్తులు, కాగడాలతో నిరసన తెలుపుతూ జీహాదీ తీవ్రవాదం నశించాలి, ఉగ్రవాద సంస్థలను మట్టుబెట్టాలనే నినాదాలు చేసారు. అనంతరం బస్టాండ్ కూడలివద్ద దాడిలో మరణించిన వారికి అశృనివాళులు అర్పించి, మౌనం పాటించారు. గాయపడినవారు త్వరగా కోలుకోవాలని ప్రార్థించారు. ఈ కార్యక్రమ నిర్వహకులు డాక్టర్ మోహనకృష్ణ భార్గవ మాట్లాడుతూ హిందువులను హతమార్చడమే ధ్యేయంగా ఉగ్రసంస్థలు పనిచేస్తున్నాయని, కాశ్మీర్ లో హిందూ పర్యాటకులను ఐడీ కార్డులతో గుర్తించి మరీ చంపడం అతి కిరాకమైన చర్య అన్నారు. దారుణ మారణకాండకు పాల్పడిన ఉగ్రవాదులను కేంద్ర బలగాలు హతమార్చడమే అసలైన నివాళి అవుతుందని అన్నారు. ఇటువంటి ఉగ్రసంస్థలను నిషేధిస్తే మరో పేరుతో పుట్టుకొస్తారని, నిషేధంతో పనిలేకుండా ఉగ్రవాద సంస్థల సభ్యులందరినీ వెతికి హతమార్చడమే సరైన పరిష్కారం అన్నారు. ఉగ్రసంస్థలను పోషిస్తూ మన దేశంపై నిరంతరం ఉగ్రదాడులకు ప్రయత్నిస్తున్న పాకిస్తాన్ కి సరైన గుణపాఠం చెప్పాలని కేంద్రాన్ని కోరారు. హిందువులందరూ సంఘటితమై మన ధర్మాన్ని, కుటుంబాలని రక్షించుకోవాలని పిలుపునిచ్చారు. ఈ నిరసనలో 200పైగా హిందువులు పాల్గొన్నారు.

## కామ్రేడ్ దేవన్న మరణం పార్టీకి తీరని లోటు

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 23(సాక్ష్యం న్యూస్):
కామ్రేడ్ దేవన్న మరణం సిపిఎం పార్టీకి తీరని లోటని సిపిఎం పార్టీ కార్యదర్శి వర్గ సభ్యులు కాసారపు సోమయ్య, అల్వాల వీరయ్యలు అన్నారు. బుధవారం మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండలంలోని తాళ్ల ఉకల్ లో దేవన్న పార్థివదేహానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు.



ఈ సందర్భంగా వారు మాట్లాడారు. దేవన్న 1996లో సిపిఎం పార్టీలో చేరడం జరిగిందన్నారు. గ్రామంలో వార్డు నెంబర్గా పని చేయడం జరిగిందన్నారు. అనంతరం జిల్లా కమిటీ సభ్యుడుగా, పి ఎన్ ఎం కళాకారుడుగా దేవన్న పనిచేశాడని వారు గుర్తు చేశారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు బాణాల రాజన్న, కుర్ర మహేష్, కడియం సత్యం, దిగజార్ల బాబు, పద్మ, క్రాంతి, బోడ పట్ల రాజశేఖర్, రమేష్, పాల్బాయ్ దుర్గయ్య, కందాల శ్రీనివాస్, చిన్నబోయిన వెంకన్న, ఆల్లి శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## టిడబ్ల్యూజేఎఫ్ బలోపేతానికి కృషి చేద్దాం

### ప్రతి జర్నలిస్టుకు ఇండ్లు, ఇండ్ల స్థలాల ఇచ్చే వరకు పోరాటం చేస్తాం
### ప్రెస్ క్లబ్‌ను జర్నలిస్టలకు అంకితం చేస్తాం
### వర్కింగ్ జర్నలిస్ట ఫెడరేషన్ జిల్లా అధ్యక్షుడు వాకిట అశోక్ కుమార్

మహబూబ్ నగర్ ప్రతినిధి, సాక్ష్యం, ఏప్రిల్ 23:
మహబూబ్ నగర్ జిల్లాలో టీడబ్ల్యూజేఎఫ్ సంఘాన్ని బలోపేతం కోసం అన్ని విధాలుగా కృషి చేస్తామని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ జిల్లా అధ్యక్షుడు వాకిట అశోక్ కుమార్ అన్నారు. టీఎన్జీవో భవన్ లో కార్యదర్శి గోపాల్ ఉపాధ్యక్షులు ఆనంద్ అధ్యక్షతన ఏర్పాటుచేసిన ఫెడరేషన్ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఏళ్లతరబడి కొంతమంది చెరలో ఉన్న ప్రెస్ క్లబ్ ను జర్నలిస్టులకు అంకితం చేస్తామన్నారు . ప్రతి జర్నలిస్టుకు ప్రభుత్వం ఖాళీగా ఉన్న డబల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇవ్వాలని కోరారు. జర్నలిస్ట్ లకు ఇందిరమ్మ పథకం అమలు క్రింద ప్రభుత్వ స్థలం ఇంటి నిర్మాణం చేసి ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. నాయకులు ఎన్నికల సందర్భంగా ఎన్నో వాగ్దానాలు చేసి ఇండ్లు ఇవ్వకుండా కాలయాపన చేస్తున్నారని , ప్రతి జర్నలిస్టుకు ఇండ్లు ఇచ్చేవరకు తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ తరపున పోరాటం చేస్తామని, నిరంతర పోరాటాల ద్వారా ప్రభుత్వం దిగివచ్చేలా ఉద్యమిస్తామని ఆయన హెచ్చరించారు. 10 సంవత్సరాలు పాటు ఏలుబడిలో ఉన్న బిఆర్ఎస్ జనలిస్ట్ లకు చేసిందేమి లేదని మండి పడ్డారు. గత మాజీ మంత్రి డబల్ బెడ్ రూమ్ ఇండ్ల పంపిణీ లో అందరికీ సామాన్యం చేయకుండా మోసం చేశారని మండిపడ్డారు. ఆయన వెంట కొందరు జర్నలిస్టులు ఉండి జాబితా తయారీ విషయంలో తప్పు చేశారన్నారు.
కొంత మందికి నిర్మించిన ఇండ్లు ఇచ్చి కొంతమందికి ప్లాట్లు ఇచ్చి డబల్ బెడ్ ఇండ్లు అన్నారని, కొంతమంది పేర్లు జాబితా లో లేకుండా చేశారన్నారు. జర్నలిస్ట్ ల మధ్య సంఘాల మధ్య తారతమ్య విభేదాలు సృష్టించారని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు . ఇందులో కొంతమందికి పాత పట్టాలు వాపసు తీసుకొని రెండు పడకల గదులు నిర్మించి ఇస్తామని వారి స్థానంలో వేరేవారికి ఇచ్చారని , ఇలా ఇవ్వడంతో జర్నలిస్టులు కొందరు కోర్టు గుమ్మాలు ఎక్కారన్నారు. కొంత మంది ఇర్నలిస్టులు బీఆర్ఎస్ మంత్రి వెంట ఉండి జర్నలిస్టుల ఇండ్ల తప్పుడు జాబితా తయారు చేశారని, నేడు అదే నాయకులు మల్లీ ప్రెస్ క్లబ్ ఎన్నికల్లో పోటీలో ఉండేందుకు ప్రయత్నం చేస్తున్నారని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. జర్నలిస్టులు విగ్నతతో వ్యవహరించి చేసే ప్రమాదం ఉందని చాకచక్యంగా వ్యవహరించి సమస్యలు ఎదుర్కోవాలని సభ్యులను కోరారు. ప్రెస్ క్లబ్ ఎన్నికల కోసం మంగళగిరి యాదగిరిని కన్వీనర్ గా ప్రకటించి ఐదు మంది సభ్యులతో ఎన్నికల







ప్రెస్ క్లబ్ ఎన్నికల్లో సముచితమైన వ్యక్తిని జర్నలిస్టుల హక్కుల కోసం పోరాడే నాయకులను గెలిపించాలని ఆయన పిలుపు నిచ్చారు. నేడు ప్రెస్ క్లబ్ ఎన్నికలు జరుగుతున్నాయి అంటే అది ఫెడరేషన్ ఘనత అన్నారు. నేడు ప్రెస్ క్లబ్ నిధులు సుమారు రూ ఏడు లక్షలు ప్రక్క దారి పట్టకుండా. నియంత్రించామని గుర్తు చేశారు .అనంతరం ప్రెస్ క్లబ్ ఎన్నికల నిర్వహణపై సమాలోచనలు చేశారు. అనంతరం రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ బండి విజయ్ కుమార్ ఆధ్వర్యంలో ప్రెస్ క్లబ్ ఎన్నికల కోసం కమిటీని వేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రెస్ క్లబ్ ఎన్నికల్లో పోటీలో ఉండే అభ్యర్థులు తాము తాము పేర్లు ఇవ్వాలని తెలిపారు. ప్రెస్ క్లబ్ ఎన్నికలు ప్రతి ఒక్క సభ్యులు ప్రతిష్టాత్మకంగా తీసుకొని ముందుకెళ్లాలని సభ్యులను కోరారు. ప్రెస్ క్లబ్ సభ్యత్వాలు ముగిసాయని. ఎన్నికల వేళ చాలా మంది మనలను ప్రలోభాలకు గురి కమిటీని ప్రకటించారు . కమిటి లో సీనియరు పాత్రికేయులు ఫెడరేషన్ ఉపాధ్యక్షులు డాక్టర్ బండి విజయ్ కుమార్ , తాటికొండ కృష్ణ , వరంగల్ శివకుమార్ , ఫెడరేషన్ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు ఉమామహేశ్వరరావు, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు పరిపూర్ణం లను నియమించారు. ఈ కార్యక్రమంలో టీడబ్ల్యూజేఎఫ్ సీనియర్ నాయకులు యాదగిరి, రాష్ట్ర ఉపాధ్యక్షులు బండి విజయ్ కుమార్, తాటికొండ కృష్ణ, జాతీయ కౌన్సిల్ సభ్యులు మోయిజ్ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు ఉమామహేశ్వరరావు, ఎండీ రఫీ, వర్కంగ్ ప్రెసిండెంట్ నరసింహ, కార్యదర్శి గోపాల్ , ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్షులు పసుపుల శ్రీనివాసులు, ఫెడరేషన్ ఉపాధ్యక్షులు ఆనంద్, సీనియర్ పాత్రికేయులు వరంగల్ శివకుమార్ , చంద్రశేఖర్ గౌడ్ , రమాకాంత్ రెడ్డి, ఖాజా ,ప్రవీణ్ , భాస్కర్, ఇలియాజ్ , లెనిన్ నర్సింహ తదితరులు పాల్గొన్నారు.

## చికిత్స పొందుతూ యువకుడు మృతి

సాక్ష్యం(పాపన్నపేట ఏప్రిల్ 23)
ఒంటిపై పెట్రోల్ పోసుకొని గాయాలతో చికిత్స పొందుతూ ఓ యువకుడు



మృతి చెందిన సంఘటన మండల పరిధిలోని కొడుపాక గ్రామంలో బుధవారం చోటు చేసుకుంది.ఏఎస్సై సంగన్న కథనం ప్రకారం...గ్రామానికి చెందిన అవుసుల శ్రీకాంత్ (24) స్వర్ణకారుడుగా పని చేస్తు కుటుంబాన్ని పోషిస్తున్నాడు.ఈ నెల 21న రాత్రి ఇంట్లో భార్య, తల్లికి మధ్య సంసార విషయంలో చిన్నపాటి గొడవ చోటు చేసుకుంది.ఇద్దరిని ఏమి అనలేక మనస్తాపం చెందిన శ్రీకాంత్ వంటింట్లోకి వెళ్లి అక్కడ ఉన్న పెట్రోల్ ను ఒంటిపై పోసుకొని నిప్పంటించుకున్నాడు.వెంటనే గమనించిన కుటుంబీకులు చికిత్స నిమిత్తం మెదక్ జిల్లా ఆసుపత్రికి తరలించి అక్కడి నుండి మెరుగైన చికిత్స కోసం హైద్రాబాద్ లోని ఓ ప్రైవేట్ ఆస్పత్రికి తరలించగా చికిత్స పొందుతూ బుధవారం మృతి చెందాడు.మృతుడి భార్య లావణ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఏఎస్సై తెలిపారు.

## కేటీఆర్ కు జనగామలో ఘన స్వాగతం పలికిన ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి

జనగామ జిల్లా బ్యూరో, సాక్ష్యం న్యూస్ :
జనగామ శాసనసభ్యులు పల్లా రాజేశ్వర్ రెడ్డి గారి ఆధ్వర్యంలో టిఆర్ఎస్ నాయకులు జనగామ పెంబర్తి కళాతోరణం బుధవారం రోజున కేటీఆర్ గారికి ఘనంగా స్వాగతం పలకగా అక్కడి నుండి నేరుగా ఈనెల 27వ తారీకు వరంగల్ ఎల్కతుర్తి లో జరిగే బిఆర్ఎస్ బహిరంగ సభస్థలికి



చేరుకుని అక్కడి ఏర్పాట్లు పరిశీలించారు. బిఆర్ఎస్ రజతోత్సవ సభ విజయవంతం కావాలని మన జనగామ శాసనసభ్యులు. గౌరవనీయులు పల్లా రాజేశ్వర్ రెడ్డి రాత్రనకా పగలనకా గత రెండు నెలల నుండి ఎంతో శ్రమిస్తూ జనగామ నియోజకవర్గంలో కాకుండా పక్క నియోజకవర్గాలలో కూడా జనగాం నుండి నాయకులను ఇన్చార్జిలుగా పంపించి ఎప్పటికప్పుడు నాయకులతో సమీక్ష సమావేశాలు ఏర్పాటు"చేస్తూ ఈ సభ విజయవంతం చేయాలని ఎంతో కృషి చేస్తున్నారు వారి క్రమశిక్షణ వారి పట్టుదల వారి యొక్క సంకల్పం కెసిఆర్ గారు వారిపై ఉంచిన నమ్మకం కచ్చితంగా ఈ సభ ఒక చరిత్ర సృష్టిస్తుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## గర్భిణి స్త్రీలు ప్రభుత్వ దవఖానాలో పరీక్షలు చేయించుకోవాలి

### మెడికల్ ఆఫీసర్ డాక్టర్ రవి నాయక్

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 23(సాక్ష్యం న్యూస్):
ప్రతి గర్భిణీ ప్రభుత్వ దావఖానాలో పరీక్షలు చేయించుకోవాలని మెడికల్



ఆఫీసర్ గూగులోతు రవి నాయక్ తెలిపారు. బుధవారం మరిపెడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఆయన మాట్లాడుతూ మండలంలో ఉన్న ప్రతి గర్భిణీ మొదటి మూడు నెలలలో నమోదు చేయించుకోవాలన్నారు. ప్రతి బుధవారం, శనివారం పిల్లలకు ఇచ్చే వ్యాక్సిన్ ను క్రమం తప్పకుండా చూడాలన్నారు. అదేవిధంగా టి.బి. జబ్బును గుర్తించి క్రమం తప్పకుండా మందులు వాడేలా చూడాలన్నారు. అసంక్రమిత వ్యాధులైన బిపి, షుగర్ ఉన్న వారికి మందులు అందజేయాలని అన్నారు. అదేవిధంగా తెలంగాణ డయాగ్నస్టిక్ కు క్రమం తప్పకుండా రక్త నమూనాలు పంపాలన్నారు. ఎండలు విపరీతంగా ఉన్నందున వడదెబ్బ తగలకుండా ప్రజలకు అవగాహన కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పిహెచ్ఎన్ఓ మంగమ్మ, సూపర్వైజర్ కృష్ణ, సుదర్శన్, మాధవి, లక్ష్మి, పల్లె దుకాణ సిబ్బంది అఖిల, ఉపేంద్ర, సిరి, ఝాన్సీ, సతీష్, సాయి శ్రీ, ఏఎన్ఎంలు పాల్గొన్నారు.

## డైల్ 100 కి స్పందించిన పోలీస్ యంత్రాంగం

**ఆత్మహత్య యత్నంకి పాల్పడిన మాట్టూరి సాంబయ్య నూ కాపాడిన ఏటూరు నాగారం పోలీసులు**

ఏటూరు నాగారం ఏప్రిల్ 23(సాక్ష్యం న్యూస్)

ఏటూరు నాగారం మండల కేంద్రంలోని కుమ్మరి వాడకి చెందిన మాట్టూరి సాంబయ్య అనే రైతు అప్పుల బాధతో బాధపడుతూ మంగళవారం రాత్రి వేళల్లో



10కి ప్రాంతంలో ఇంట్లో నుండి ఆందోళన చెందుతూ అడవిడిగా పురుగుల మందు డబ్బా పట్టుకొని బయిటికి వెళ్ళడం తొ భయపడి తన భర్త ఏదైనా అగత్యం చేసుకుంటడేమో అని భయాందోళన చెందుతూ భార్య మరియు కుటుంబ సభ్యులు డైల్ 100 కి ఫోన్ చేయడం జరిగింది. డైల్ 100 ఫోన్ కి వెంటనే స్పందించిన స్థానిక ఎస్సై తాజుద్దీన్ పోలీస్ యంత్రాంగం అప్రమత్తమై పోలీసులు ద్రువ. సంపత్ లు కుమ్మరి వాడ మరియు ఓడ వాడ పరిసర ప్రాంతాలలో సాంబయ్య సెల్ ఫోన్ సిగ్నల్స్ ఆధారంగా ఆయన ఉన్న ప్రాంతం నూ గుర్తించి మిర్చి కల్లం వద్ద పురుగుల మందు తొ ఉండగా సమయానికి అక్కడకి చేరుకొని ఆత్మహత్య యత్నంకి పాల్పడిన మాట్టూరి సాంబయ్య నూ కాపాడిన ఏటూరు నాగారం పోలీసులు యంత్రాంగం సాంబయ్య ను పోలీసులు గ్రామానికి తీసుకొని వచ్చి కాన్సిలింగ్ నిర్వహించి పోలీసు స్టేషన్ లో వారి కుటుంబానికి అప్పగించారు. అప్పుల బాధ. కుటుంబ సభ్యుల మధ్య తగాదాలు వంటి చిన్న చిన్న విషయంలో తమ విలువ గల ప్రాణాలు తీసుకోవద్దు కుటంబ%శీ% సభ్యులను ఇబ్బందులకు గురిచేయవద్దు. తమ బంగారు భవిష్యత్తును నాశనం చేసుకోవద్దు అన్నారు పోలీస్ వారి సేవలను గ్రామస్తులు గ్రామ పెద్దలు అభినందించారు.

## చేపల జాతరతో గుబాళింపు

### ఏటా జరుపుకునే పండగలో ఐకమత్యం

ఏలూరు,ఏప్రిల్23(సాక్ష్యం): పండగలు,జాతరలు అందరినీ కలిసికట్టుగా ఉంచే సంప్రదాయాలుగా చూడాలి. కలిసుంటే కలదు సుఖం అన్న నానుడి తగ్గట్టుగా .... ఏలూరు ఏజెన్సీలో చేపల జాతర జరిగింది. ఏకంగా 10 గ్రామాలు కలిసి చేపల జాతర జరుపుకున్నారు.. ప్రతీ ఇంట్లోనూ చేపల పులుసు గుభాళింపే..! ఏలూరు ఏజెన్సీలో ప్రజలు ఏడాదికి ఒక్కసారి సమిష్టిగా ఊరి చెరువులో చేపల జాతర నిర్వహిస్తుంటారు. వేసవి కాలంలో చెరువులో చేపలు పెట్టడం జాతరలా ఉంటుంది. పెద్ద ఎత్తున తరలివచ్చిన జనం నీళ్లలోకి దిగి, చేపలను పట్టి, వాటిని కుప్పలుగా పోసేవాళ్లు. సమానంగా జరిగే పంపకాలు.. ఇదే సమయంలో వినిపించే చలోక్తులు, సరదాగా సాగే దెప్పిపొడుపులు, అన్యాయం జరిగిందంటూ సాగే అలకలు. చిన్నా, పెద్దా , బాబాయ్, పిన్ని, అత్తా మామ అంటూ వినిపించే పలకరింపులు.. మొత్తం ఒక జాతరలా కనిపిస్తుంది. వచ్చిన చేపలన్నిటినీ అంతా సమానంగా పంచుకుని వండుకుని తింటారు. ఆ గ్రామాల్లో ప్రతి ఇంటా చేపల వంటకాలే..! ఈ ఏడాది కూడా అదే వాతావరణంలో కుక్కునూరు మండలం చీరవల్లిలో చేపలను పెట్టారు. ఈ చెరువు పరిసరాల్లో దాదాపు 10 గ్రామాల ప్రజలు నివసిస్తుంటారు. వర్షాకాలంలో నిండుకుండలా ఉండే చెరువులు వేసవిలో నీరు ఇంకిపోయి వెలవెల పోతుంటాయి. అదే సమయంలో గిరిజనులు అక్కడకు చేరుకుని చెరువులో దిగి చేపలను పెడతారు. బచ్చా, శీలావతి, కొరమేను, వాలుగా ఇలా చాలా రకాల చేపలు దొరికాయి. ఇక, వాటిని పంచుకుని ఎవరి వాటా వాళ్లు చేపలను తామర ఆకుల్లో ఉంచుకుని ఇళ్లకు తీసుకువెళ్లారు. ఇక మంచి ఘుమఘుమలాడే చేపల కూర వాసనలతో కుక్కునూరు పరిసర ప్రాంతాలు గత రెండు రోజులుగా గుభాళించాయి..

## ఎపి టెన్త్ ఫలితాలు విడుదల

**ఫలితాలు విడుదల చేసిన మంత్రి లోకేశ్**

**81.14 శాతం మంది విద్యార్థులు ఉత్తీర్ణత**

**1,680 పాఠశాలలు 100 శాతంఫలితాలు**

**93.90 శాతం ఉత్తీర్ణతతో తొలి స్థానంలో పార్వతీపురం మన్యం జిల్లా**

అమరావతి,ఏప్రిల్ 23(సాక్ష్యం): ఆంధ్రప్రదేశ్‌లో పదో తరగతి పరీక్ష ఫలితాలు విడుదలయ్యాయి. విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ టెన్త్ ఫలితాలను విడుదల చేశారు. ఈ సందర్భంగా లోకేష్ మాట్లాడుతూ ఈ సంవత్సరం 6,14,459 మంది విద్యార్థులు పరీక్ష రాయగా 4,98,585 మంది ఉత్తీర్ణులయ్యారని తెలిపారు. 81.14 శాతం మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారని తెలియజేశారు. పార్వతీపురం మన్యం జిల్లా 93.90



శాతం ఉత్తీర్ణతతో తొలి స్థానంలో ఉందని అన్నారు. 1,680 పాఠశాలలు 100 శాతంఫలితాలు సాధించాయని ఆయన ప్రశంసించారు. ఉత్తీర్ణులైన విద్యార్థులందరికీ మంత్రి లోకేష్ హృదయపూర్వక అభినందనలు తెలిపారు. విజయం సాధించని విద్యార్థులు నిరుత్సాహపడవద్దని, జీవితంలో రెండో అవకాశం కూడా ఉంటుందని చెప్పారు. సప్లిమెంటరీ పరీక్షలు మే 19 నుంచి 28 వరకు జరుగుతాయని, విజయం సాధించడానికి మరొక అవకాశాన్ని అందిస్తున్నామని లోకేష్ వివరించారు. ఫలితాల్లో 93.90 శాతం ఉత్తీర్ణతతో పార్వతీపురం మన్యం జిల్లా అగ్రస్థానంలో ఉండగా.. అల్లూరి సీతారామరాజు జిల్లా చివరి స్థానంలో నిలిచింది. బాలికల్లో 84.09 శాతం, బాలురలో 78.31 శాతం పాసయ్యారు. 1,680 పాఠశాలలు శతశాతం ఉత్తీర్ణత సాధించాయి. మే 19 నుంచి 28 వరకు పదో తరగతి సప్లిమెంటరీ పరీక్షలు నిర్వహించనున్నారు. ఇకపోతే ఆంధ్రప్రదేశ్ సార్వత్రిక విద్యాపీఠం ఆధ్వర్యంలో ఓపెన్ స్కూల్ సొసైటీ- నిర్వహించిన పది, ఇంటర్ ఫలితాలు విడుదలయ్యాయి. పదోతరగతి రెగ్యులర్ పబ్లిక్ పరీక్షల ఫలితాలతో పాటు వీటిని కూడా మంత్రి నారా లోకేష్ విడుదల చేశారు. ఓపెన్ ఎస్.ఎస్.సి పరీక్షలు 26,679 మంది రాయగా, ఇంటర్ పరీక్షలకు 63,668 మంది విద్యార్థులు హాజరయ్యారు. పదిలో 37.93 శాతం, ఇంటర్ లో 53.12 శాతంఉత్తీర్ణత నమోదు అయినట్లు అధికారులు వెల్లడించారు. విద్యార్థులు తమ అడ్మిషన్ నెంబర్ లేదా రోల్ నంబర్ ఎంటర్ చేసి ఫలితాలు పొందొచ్చు.రీకౌంటింగ్, రీ వెరిఫికేషన్ కోసం ఏప్రిల్ 26 నుంచి మే 5 వరకు విద్యార్థులు ఏదైనా ఏపీ ఆ÷-లనైన్ కేంద్రంలో రుసుం చెల్లించవచ్చని అధికారులు సూచించారు. ఒక్కో సబ్జెక్టు రీ- కౌంటింగ్ కోసం రూ.200, జవాబు పత్రాల రీ-వెరిఫికేషన్ కోసం రూ.1000 చొప్పున చెల్లించాల్సి ఉంటుందని పేర్కొన్నారు.

## పదోతరగతి ఫలితాల్లో బాలిలక ప్రతిభ

### వందశాతం మార్కులు సాధించిన నేహాంజని
### 598 మార్కులు సాధించిన పావని చంద్రిక

కాకినాడ,ఏప్రిల్ 23(సాక్ష్యం): ఏపీ టెన్త్ ఫలితాల్లో బాలికలు అద్భుత ప్రతిభను చాటారు. ఓ విద్యార్థిని అరుదైన ఘనత సాధించింది. కాకినాడకు చెందిన నేహాంజని అనే బాలికకు 600 మార్కులు వచ్చాయి. నగరంలోని భాష్యం పాఠశాలలో బాలిక చదువుతోంది. మరోవైపు ఎలమంచిలి శ్రీచైతన్య స్కూల్‌లో చదువుతున్న ఎండ అనీష అనే విద్యార్థిని 599 మార్కులు సాధించింది. పల్నాడు జిల్లాలో ప్రభుత్వ పాఠశాల విద్యార్థినికి 598 మార్కులు వచ్చాయి. ఒప్పిచర్ల జడ్పీ హైస్కూల్‌లో చదువుతున్న పావని చంద్రిక ఈ ఘనత సాధించింది. ఆమెను హెచ్‌ఎం విజయ లలిత, తోటి ఉపాధ్యాయులు, గ్రామస్థులు అభినందించారు.విద్యార్థిని పావని చంద్రిక కారంపూడి మండలం ఒప్పిచర్ల ప్రభుత్వ పాఠశాలలో చదివి 598 మార్కులు సాధించింది. విద్యార్థిని పావని చంద్రికని జిల్లా విద్యాశాఖ అధికారులు అభినందించారు. నరసరావుపేటలోని జిల్లా విద్యాశాఖ కార్యాలయానికి విద్యార్థిని పావని చంద్రిక, ఆమె తల్లిదండ్రులు, పాఠశాల టీచర్లను ను పిలిచి సన్మానించిన జిల్లా డీఈఓ చంద్రకళ స్వీట్లు తినిపించారు. ఈ సందర్భంగా విద్యార్థిని పావని చంద్రిక మాట్లాడుతూ.. పదవ తరగతి ఫలితాలలో నాకు 598 మార్కులు రావడం చాలా సంతోషంగా ఉంది.. నాకు ఈ మార్కులు రావడానికి మా టీచర్లు, స్కూల్ హెచ్‌ఎం కృషి చేశారు.. మా తల్లిదండ్రులకు దూరంగా ఉన్నా కానీ అమ్మమ్మ ఎంతో జాగ్రత్త తీసుకుని చదివించింది.. భవిష్యత్తులో నేను కలెక్టర్ కావాలని అనుకుంటున్నాను.. ఐఏఎస్ చదవడానికి ప్రభుత్వం కూడా సహకరిస్తే తప్పకుండా విజయం సాధిస్తానని తెలిపింది. పల్నాడు జిల్లా డీఈఓ చంద్రకళ మాట్లాడుతూ.. గత ఏడాదితో పోలిస్తే ఈ ఏడాది మంచి ఫలితాలు రావడం జరిగింది.. ఈ ఏడాది మంచి ఫలితాలు రావడం శుభ పరిణామం.. పదో తరగతి పరీక్షలలో జిల్లా కలెక్టర్ అరుణ్ బాబు సూచనలు, సలహాలు బాగా పని చేశాయి.. మంచి ఫలితాలు సాధించిన విద్యార్థులకు అభినందనలు తెలియజేస్తున్నానని తెలిపారు.

# వీరయ్య చౌదరికి సిఎం చంద్రబాబు నివాళి

**అంత్యక్రియల్లో పాల్గొన్న సిఎం, మంత్రులు**

**హంతకులను వదిలేది లేదని హెచ్చరిక**

**కత్తిపోట్లను చూస్తే ఇంత దారుణంగా హత్యచేస్తారా అనిపించింది**

**ఎక్కడున్నా పట్టుకుని శిక్షిస్తామని వెల్లడి**

**చౌదరి కుటుంబానికి అండగా ఉంటామని హామీ**

ఒంగోలు,ఏప్రిల్ 23(సాక్ష్యం): దారుణ హత్యకు గురైన తెదేపా నేత, మాజీ ఎంపీపీ వీరయ్య చౌదరి భౌతికకాయానికి సీఎం చంద్రబాబు నివాళు లర్పించారు. ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించి.. వారిని ఓదార్చి ధైర్యం చెప్పారు. ఆ కుటుంబానికి అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. ఒంగోలులో తెదేపా నేత వీరయ్య చౌదరి మంగళవారం హత్యకు గురైన విషయం తెలిసిందే. దీంతో నాగులుప్పలపాడు మండలంలోని అమ్మనబ్రోలుకు చేరుకున్న సీఎం చంద్రబాబు.. వీరయ్య చౌదరి అంత్యక్రియల్లో పాల్గొనన్నున్నారు. సీఎం వెంట మంత్రులు అనిత, ఆనం, డోలా, ఎంపీ మాగుంట, పలువురు ఎమ్మెల్యేలు ఉన్నారు. ఒంగోలులో టీడీపీ నేత హత్య తీవ్ర కలకలం రేపింది. టీడీపీ నేత, మాజీ ఎంపీపీ వీరయ్య చౌదరి దారుణహత్యకు గురయ్యారు. మంగళవారం రాత్రి 7.30 గంటల సమయంలో ఒంగోలు బైపాస్ రోడ్డులో తన కార్యాలయంలో ఉన్న వీరయ్యని దుండగులు కత్తులతో విచక్షణారహితంగా పొడిచి చంపారు. కత్తుల దాడిలో వీరయ్య అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయారు. వీరయ్య చౌదరి




హత్య జీర్ణించుకోలేకపోతున్నానని బాబు అన్నారు. నిన్న నేను ఢిల్లీలో ఉన్నప్పుడు ఈ వార్త తెలిసింది.. హత్య పైన నిన్నటి నుంచి అన్ని విధాల అన్వేషిస్తున్నాం.. 12 టీములతో దర్యాప్తు చేస్తున్నాం.. కరుడు కట్టిన నేరస్తులతో హత్య చేయించారు.. 53 చోట్ల కత్తిపోట్లు-ఉన్నాయి. ఇలాంటివి చూసినప్పుడు రాష్ట్రంలో ఇలాంటి వ్యక్తులు కూడా ఉన్నారా అని పిస్తుంది.. వీరయ్య చౌదరి మంచి నాయకుడు, సమర్థమైన వ్యక్తి అన్నారు. యువగళం సమయంలో 100 రోజులు నారా లోకేష్ తో తిరిగారు.. అమరావతి రైతుల పాదయాత్ర సమయంలో రైతులకు అండగా నిలబడ్డాడు.. ఎన్నికల సమయంలో చీరాల, సంతనూతలపాడు నియోజక వర్గాల్లో వీరయ్య చౌదరి పని చేశారు.. టిడిపి ప్రభుత్వ హయాంలో ఇలాంటి ఘోరాలు జరగడం జీర్ణించుకోలేక పోతున్నా.. సీసీటీవీ కెమెరాల నుంచి క్లూస్ కూడా తీసుకుంటున్నాం.. ఎవరికైనా హత్యపై సమాచారం ఉంటే టోల్ ఫ్రీ నెంబర్ 9121104784 కి సమాచారం ఇవ్వండి.. హత్యా రాజకీయాలు చేసే వాళ్ళు కూడా చివరకు కాలగర్భంలో కలిసిపోతారని హెచ్చరించారు. నేరగాళ్లను పట్టుకుని తీరుతాం, కఠిన శిక్ష విధిస్తాం.. మా కుటుంబ సభ్యుల లాగా వీరయ్య కుటుంబాన్ని చేసుకుంటాం.. నేర రాజకీయాలు చేసేవాళ్లను తుదముట్టించే వరకు పోరాటం చేస్తాం.. రాష్ట్రం నేరస్థుల అడ్డాగా మారకూడదు.. హత్యలు చేయడం దుర్మార్గమైన పని.. హత్య కేసును ఛేదించే వరకు పోలీస్ వ్యవస్థ నిద్రపోదు.. రాజకీయ కోణం, వ్యాపారం, ఆయన ఎదుగుదల జీర్ణించుకోలేక పోవడం లాంటి అన్ని కోణాల్లో దర్యాప్తు చేస్తున్నాం.. నేరస్తులు భూమి మీద ఎక్కడ దాక్కున్నా వదిలిపెట్టమని సిఎం వార్నింగ్ ఇచ్చారు. టీడీపీ ముఖ్యనేత, ఎన్‌జీపాడు మండల పరిషత్ మాజీ అధ్యక్షుడు ముప్పవరపు వీరయ్యచౌదరి హత్యకు గురయ్యారు. వంటిపై మొత్తం 38 కత్తిపోట్లు ఉండటాన్ని బట్టి చూస్తే ఆయన్ను ఎంత కర్కశంగా పొడిచారో అర్థమవుతోంది. ఈ ఘటనతో నగర ప్రజలు ఉలిక్కిపడ్డారు. యావత్తు పార్టీశ్రేణుల్లో ఆందోళన నెలకొంది. నగరంలోని పాత బైపాస్ రోడ్డులోని వీరయ్య కార్యాలయంలోకి ప్రవేశించిన నలుగురు యువకులు కత్తులతో విచక్షణారహితంగా పొడవడంతో అక్కడికక్కడే మృతి చెందారు. రాత్రి 7.30 ప్రాంతంలో ఈ హత్య జరిగింది. నాగులుప్పలపాడు మండలం అమ్మనబ్రోలు గ్రామానికి చెందిన వీరయ్య చౌదరి దాదాపు మూడు దశాబ్దాలకుపైగా ఒంగోలు నగరంతోపాటు ఉమ్మడి జిల్లాలోని రాజకీయ, వ్యాపార వర్గాల వారందరికీ సుపరిచితుడు. జడ్పీ మాజీ చైర్మన్ ఈదర హరిబాబు దగ్గర బంధువుగా తొలుత ప్రజలకు పరిచయమైన వీరయ్యచౌదరి క్రమంగా రాజకీయ వ్యాపార వర్గాల్లో ఎదుగుతూ వస్తూ ఉమ్మడి జిల్లాలో గుర్తింపు పొందిన నాయకుడిగా ఉన్నారు. ప్రస్తుతం ఎస్ఎన్‌పాడు నియోజకవర్గ టీడీపీ ముఖ్యనేతగా బాపట్ల పార్లమెంటు టీడీపీ అధికార ప్రతినిధిగా కొనసాగుతున్నారు. గతంలో 2014-19 మధ్య నాగులుప్పలపాడు ఎంపీపీగా పనిచేసిన వీరయ్యచౌదరి గత పదేళ్లుగా రాజకీయాల్లో మరింత క్రియాశీలకంగా వ్యవహరిస్తున్నారు. ఊహించని రీతిలో జరిగిన హత్యతో ఒంగోలు ప్రజానీకం ఉలిక్కిపడ్డారు.

# పిఎస్ఆర్ రిమాండ్ రిపోర్టులో సంచలన విషయాలు

### అధికార దుర్వినియోగంతో నటి జెత్వానిపై కేసు
### ఇంటిలిజెన్స్ చీఫ్‌గా ఆదేశాలతోనే అక్రమ అరెస్ట్‌లు

అమరావతి,ఏప్రిల్ 23(సాక్ష్యం): నటి జెత్వాని కేసులో అరెస్ట్ అయిన ఇంటెలిజెన్స్ మాజీ బాస్ పీఎస్ఆర్ ఆంజనేయులు రిమాండ్ రిపోర్టులో సంచలన విషయాలు వెలుగులోకి వచ్చాయి. ముంబై నటి జెత్వాని కేసులో ఆమె, ఆమె తల్లిదండ్రులను పథకం ప్రకారమే ఆంజనేయులు అరెస్ట్ చేయించారని పోలీసులు తెలిపారు. ఆయన అప్పటిలో ఇంటెలిజెన్స్ బాస్‌గా ఉండటంతో ఆయన ఆదేశాలు మేరకే అక్రమ అరెస్టులు జరిగాయని.. ముందుగా నిర్ణయించిన ప్రణాళిక ప్రకారమే ఈ అక్రమ అరెస్టులు జరిగాయని వెల్లడించారు. ఇందుకు సంబంధించి పీఎస్ఆర్ ఆంజనేయులు, అప్పటి సీపీ కాంతి రాణా తాతా, విశాల్ గున్ని కాల్ రికార్డ్ డేటా కూడా స్పష్టంగా ఉందన్నారు. 2024 జనవరి 30 నుంచి 2024 ఫిబ్రవరి 3 వరకు వీరి ముగ్గురి కాల్ డేటా కూడా సేకరించినట్లు ఇన్వెస్టిగేషన్ ఆఫీసర్ తెలిపారు. పీఎస్ఆర్ ఆంజనేయులు ముంబై పోలీస్ అధికారులతో కూడా ఆ సమయంలో టచ్‌లో ఉన్నారని తేలిందన్నారు. ముందుగా నిర్ణయించడం వల్లే అసలు జెత్వానీపై కేసు రిజిస్టర్ చేయకముందే అంటే రెండు రోజులు ముందు ముంబై ఫ్లైట్ టికెట్స్ కొన్నారన్నారు. అసలు కుక్కల విద్యాసాగర్ ముంబై నటి జెత్వానీపై చేసిన ఫిర్యాదులో కూడా నిజం లేదని తేలిందని పోలీసులు పేర్కొన్నారు. దీనికి సంబంధించి న్యాయమూర్తి ముందు ఇచ్చిన 164 వాంగ్మూలం కూడా ఉన్నాయన్నారు. పైగా తనను విశాల్ గున్ని ఇచ్చిన స్టేట్‌మెంట్‌ను కూడా రిమాండ్ రిపోర్ట్‌లో దర్యాప్తు అధికారి పేర్కొన్నారు. తనని పీఎస్ఆర్ ఆంజనేయులు సీఎంవోకు పిలిపించి జెత్వానీని అరెస్ట్ చేసే టాస్క్ అప్పగించారని విశాల్ గున్ని చెప్పారు. తనకు అసలు ఈ కేసుతో సంబంధం లేకపోయినప్పటికీ టాస్క్ అప్పగించారని విశాల్ గున్ని చెప్పారు. తాను ఈ టాస్క్ పూర్తి చేస్తేనే తనను విశాఖకు రిలీవ్ చేస్తామని చెప్పారని కూడా వివరించారు. అప్పటి ఇంటెలిజెన్స్ బాస్‌గా ఉండటం, తన అధికారాన్ని అడ్డం పెట్టుకొని ఈ అక్రమ అరెస్ట్ చేయించారని.. ఒక మహిళ వ్యక్తిగత స్వేచ్ఛ ను హరించారని.. అప్పటి



డీజీపీ రాజేంద్రనాథ్ రెడ్డికి కూడా ఈ విషయం అప్పటి సీపీ కాంతి రాణా తాతా చెప్పారని.. ఆయన గో ఎహెడ్ అన్నారని రిమాండ్ రిపోర్ట్‌లో తెలిపారు. పీఎస్ఆర్ ఆంజనేయులు అసలు విచారణకు సహకరించలేదని.. ఆయన వద్ద నుంచి ఐఫోన్‌ను సీజ్ చేశామన్నారు. ఆయనను విచారించేందుకు మళ్ళీ కస్టడీకి కూడా తీసుకోవాల్సి ఉందని రిమాండ్ రిపోర్ట్‌లో పేర్కొన్నారు. పీఎస్ఆర్ ఆంజనేయులకు విజయవాడలోని కోర్టు రిమాండ్ విధించిన విషయం తెలిసిందే. ముంబయి నటి కాదంబరి జెత్వానీ కేసులో మంగళవారం పీఎస్ఆర్‌ను అరెస్ట్ చేసి కోర్టులో హాజరుపర్చారు. ఆయనకు మే 7 వరకు రిమాండ్ విధిస్తూ కోర్టు ఆదేశాలు జారీ చేసింది. అయితే, రిమాండ్ రిపోర్టులో కీలక విషయాలు వెలుగులోకి వచ్చాయి. పీఎస్ఆర్ ఆదేశాలతో ఫోర్జరీ డాక్యుమెంట్లతో నకిలీ ఆధారాలు సృష్టించారని తేలింది. పీఎస్ఆర్ ఆంజనేయులే కేసు నమోదు చేయాలని కాంతిరాణా, విశాల్ గున్నికి చెప్పినట్లు- రిపోర్టులో పేర్కొన్నారు. పీఎస్ఆర్ అధికార దుర్వినియోగానికి పాల్పడ్డారు. అలాంటి అధికారి సాక్ష్యాలు తారుమారు చేసే, సాక్షులను ప్రభావితం చేసే అవకాశం ఉంది. మహిళపై అక్రమ కేసు నమోదుకు అధికారులను ప్రభావితం చేశారు. కిందిస్థాయి అధికారులకు తప్పుడు దిశానిర్దేశం చేశారని రిపోర్టులో పేర్కొన్నారు.

# డొల్ల కంపెనీలకు వేలకోట్ల భూ పందేరం

**విశాఖలో 99 పైసలకే ఎకరం ఎలా ఇస్తారు**

**తెరపైకి లోకేశ్ బినామీల డొల్ల కంపెనీలు**

**భూ పందేరాలపై విచారణ చేయించాలి**

**వైఎస్సార్‌సీపీ జాయింట్ సెక్రటరీ కారుమూరు వెంకటరెడ్డి**

అమరావతి,ఏప్రిల్ 23(సాక్ష్యం): విశాఖలో రూ.3 వేల కోట్ల విలువైన భూములను 99 పైసలకే డొల్ల కంపెనీ ఉర్సా క్లస్టర్స్‌కు కేటాయించడం వెనుక మంత్రి నారా లోకేష్, ఆయన బినామీలే సూత్రధారులని వైఎస్సార్‌సీపీ జాయింట్ సెక్రటరీ కారుమూరు వెంకటరెడ్డి మండిపడ్డారు. తాడేపల్లిలోని ఆ పార్టీ కేంద్ర కార్యాలయంలో మీడియాతో మాట్లాడుతూ మంత్రి నారా లోకేష్ తన సన్నిహితుడు కిలారు రాజేష్ ద్వారా పెద్ద సంఖ్యలో డొల్ల కంపెనీలను సృష్టించి, వాటికి ప్రభుత్వం ద్వారా కారుచౌకగా విలువైన భూములను కట్టబెడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. సంపద సృష్టిస్తానని చెబుతున్న చంద్రబాబు ప్రజల సంపదను దోచుకుంటున్నారని ధ్వజమెత్తారు. కూటమి ప్రభుత్వం విలువైన భూములను ప్రైవేటు సంస్థలకు దోచిపెడుతోందన్నారు. ఊరు, పేరు లేని ఉర్సా క్లస్టర్స్ అనే సంస్థకు విశాఖలో అత్యంత ఖరీదైన భూమిని కారుచౌకగా కట్టబెట్టింది. గత వారం రోజులుగా దీనిపై రాష్ట్ర ప్రజలు చర్చించుకుంటున్నారు. ఈ డొల్ల కంపెనీ హైదరాబాద్‌లోని ఒక అపార్ట్‌మెంట్‌లో రెండు నెలల కిందటే రిజిస్టర్ అయ్యింది. అటువంటి కంపెనీకి 56 ఎకరాల భూమిని కట్టబెడతారనే దానిపై ప్రజలు ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నారు. కూటమి ప్రభుత్వ అవినీతిపై ఇంత పెద్ద ఎత్తున చర్చ జరుగుతున్నా, దీనిపై రాష్ట్రంలోని ఒక్క మంత్రి కూడా




ధైర్యంగా ప్రజల ముందకు వచ్చి వివరణ ఇవ్వలేదన్నారు. ఇద్దరు డైరెక్టర్లు తప్ప ఒక్క ఉద్యోగి కూడా లేని ఈ కంపెనీకి ఎకరం రూ.50 కోట్ల విలవైన భూములు, అంటే దాదాపు రూ.3 వేల కోట్ల విలువైన భూమిని కేవలం 99 పైసలకే కట్టబెట్టారు. కూటమి ప్రభుత్వం ఏర్పాటైన తరువాత ఇటువంటి సూట్‌కేస్ కంపెనీలను పెద్ద ఎత్తున రిజిస్టర్ చేయించడం, వాటికి కారుచౌకగా ఖరీదైన భూములను కట్టబెట్టించడం చేయిస్తున్నారు. ఇది ఒక ఆర్గనైజ్డ్ స్కామ్. ప్రభుత్వమే బినామీలను ముందు పెట్టి, ఆస్తులను దోచేస్తోందని ఆరోపించారు. వైఎస్ జగన్ ప్రభుత్వ హయాంలోనే టీసీఎస్ ప్రతినిధులతో చర్చలు జరిగాయి. తరువాత కోవిడ్ కారణంగా టీసీఎస్ ఏపీకి రావడం ఆలస్యం అయ్యింది. 2022లో టీసీఎస్‌కు చెందిన చంద్రశేఖరన్ ఏపీకి వచ్చి ప్రభుత్వ అధికారులతో భేటీ అయ్యారు. తరువాత ఎన్నికలు రావడంతో కూటమి ప్రభుత్వం ఏర్పడింది. టీ-సీఎస్‌తో ప్రభుత్వ సంప్రదింపులు కొనసాగాయి. టీ-సీఎస్‌కు విశాఖలో 21.16 ఎకరాల భూమిని కేవలం 99 పైసలకే విక్రయిస్తూ కూటమి ప్రభుత్వం ఈనెల 21వ తేదీన జీవో జారీ చేసింది. ఈ భూముల విలువ వేలకోట్ల రూపాయలు ఉంటుంది. కనీసం వాటి మార్కెట్ విలువపై కొంతశాతం తగ్గించి విక్రయించినా ప్రభుత్వానికి ఆదాయం సమకూరేదని అన్నారు. అలా కాకుండా 99 పైసలకు విక్రయించడం చూస్తే, దేశంలో ఎక్కడైనా ఇలా జరిగిందా అనే అనుమానం కలుగుతోంది. ప్రజాసంపదను ప్రైవేటు- సంస్థలకు ఇచ్చే సమయంలో ప్రోత్సాహకరంగా విధానాలు ఉండాలే తప్ప, పూర్తిగా ఉచితంగా దారాదత్తం చేసేలా ఏ ప్రభుత్వమైనా వ్యవహరిస్తుందా అని ప్రశ్నించారు. ఈ కేటాయింపులను ప్రశ్నిస్తే, పరిశ్రమలను, ఐటీ సంస్థలను అడ్డుకుంటున్నారని మాపైన దుష్ప్రచారం చేస్తున్నారని వెంకట్ రెడ్డి అన్నారు. ఉర్సా ప్రతినిధులు పెందుర్తి విజయ్‌కుమార్, ఆయన కుమారుడు పెందుర్తి కౌశిక్, మరో వ్యక్తి అబ్బూరి సతీష్. వీరు అమెరికాలోని తన సొంత ఇంట్లో ఒక కంపెనీని రిజిస్టర్ చేసుకున్నారు. ఈ కంపెనీని చూపించి ఇటీవల దావోస్‌లో తెలంగాణలో అయిదు వేల కోట్ల రూపాయల పెట్టుబడులు పెడతామంటూ ఎంఓయు చేసుకున్నారు. తరువాత ఎపీలో కూడా ఇదే తరహాలో మరో అయిదు వేల కోట్ల రూపాయల పెట్టుబడులు అంటూ స్కామ్‌ను నడిపించారు.

గతంలో ఐఎంజీ భారత్ పేరుతో వేల కోట్ల రూపాయల విలువైన భూములను బిల్లీరావుకు కట్టబెట్టేందుకు చంద్రబాబు ఏరకంగా ప్రయత్నించాడో అందరికీ తెలుసు. ఇప్పుడు లోకేష్ తండ్రిని మించిన తనయుడిగా ఉర్సా సంస్థను తెరమీదికి తీసుకువచ్చారని ఆరోపించారు. డొల్ల కంపెనీలకు విలువైన భూములను దోచిపెడుతుంటే చూస్తూ ఊరుకోవాలా? వైఎస్సార్‌సీపీ హయాంలో అనేక కంపెనీలను ప్రోత్సహించాం, మీలా ఉచితంగా భూములను ధారాదత్తం చేయలేదన్నారు. . తెలుగుదేశం ప్రభుత్వం దిగిపోయే నాటికి విశాఖలో 161 స్టార్ట్ అప్ ఐటీ- కంపెనీలు ఉంటే, వైయస్‌ఆర్‌సీపీ ప్రభుత్వ హయాంలో కొత్తగా 425 కంపెనీలు ఏర్పాటయ్యాయి. తెలుగుదేశం దిగిపోయే నాటికి ఐటీ- ఉద్యోగులు ఏపీలో 27643 మంది ఉంటే వైయస్ జగన్ ప్రభుత్వ హయాంలో 75,551 మందికి పెరిగారు. మేం అడ్డుకునే వారిమే అయితే వైయస్‌ఆర్‌సీపీ ప్రభుత్వ హయాంలో కంపెనీలు ఎలా పెరిగాయి, ఉద్యోగులు ఎలా పెరిగారు? ఉర్సా, లులూ వంటి సంస్థలకు కారుచౌకగా భూములను కట్టబెట్టడం ద్వారా, పెద్ద ఎత్తున లబ్ధి పొందాలని చంద్రబాబు, లోకేష్ ప్రయత్నిస్తున్నారు. ఇటువంటి విధానాలను ఖచ్చితంగా ప్రశ్నించి తీరుతాం అని అన్నారు.

## నేడు నివేదికలతో అధికారులు హాజరు కావాలి

### అధికారులకు కలెక్టర్ జితేష్ వి పాటిల్ ఆదేశం

భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి, ఏప్రిల్ 23( సాక్ష్యం న్యూస్ ): నేడు మధ్యాహ్నం మూడు గంటలకు ఐ డి ఓ సి కార్యాలయం లో నిర్వహించనున్న దిశా కమిటీ సమావేశం లో అధికారులు తమ




నివేదికలతో హాజరుకావాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఖమ్మం పార్లమెంటు సభ్యులు రామ సహాయం రఘురామిరెడ్డి అధ్యక్షతన జరగనున్న ఈ సమావేశానికి కో చైర్మన్ మహబూబాబాద్ పార్లమెంటు సభ్యులు పోరిక బలరాం నాయక్ , జిల్లాకు చెందిన పార్లమెంటు సభ్యులు, శాసనమండలి, శాసనసభ్యులు, దిశా కమిటీ సభ్యులు అన్ని శాఖల అధికారులు పాల్గొననున్నారని పేర్కొన్నారు. ఈ సమావేశంలో అన్ని శాఖల అధికారులు తమ శాఖలలో చేపడుతున్న పనుల పై నివేదికలతో సమావేశానికి హాజరు కావాలని అధికారులను ఆదేశించారు.

## పైప్లైన్ లీకేజీ కారణంగా నీటి సరఫరా నిలిపివేశాం

### కలెక్టర్ జితేష్ వి పాటిల్ వెల్లడి

భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి ,ఏప్రిల్ 23(సాక్ష్యం న్యూస్): గిందని జిల్లా కలెక్టర్ జితేష్ పాటిల్ ఒక ప్రకటనలో తెలిపారు. బుధవారం ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇల్లందు పట్టణంలో 600 మి. మి వ్యాసం కలిగిన పిసిసిపి పైప్ లైన్ లీకేజ్ కారణంగా మిషన్ భగీరథ నీటి సరఫరా నిలిపివేసినట్లు తెలిపారు. ప్రధాన పైప్లైన్ లో లీకేజ్ కారణంగా ఇల్లందు (69), గార్ల(78), బయ్యారం(89) మండలాల్లోని మొత్తం 236 హ్యాబిటేషన్ లలో నీటి సరఫరా కు అంతరాయం కలిగిందన్నారు. మిషన్ భగీరథ సిబ్బంది మొత్తం యుద్ధ ప్రాతిపదికన మరమ్మత్తు పనుల్లో నిమగ్నమై ఉన్నట్లు తెలిపారు. ప్రజలందరికీ గ్రామ పంచాయతీల ద్వారా తాత్కాలికంగా బోర్వెల్, ఓపెన్ వెల్, ఇతర మార్గాల ద్వారా త్రాగునీటి నీ సరఫరా చేయడం జరుగుతుందని తెలిపారు. త్వరితగతిన పైప్ లైన్ పనులను పూర్తి చేసి నీటి సరఫరాను పునరుద్ధించాలని మిషన్ భగీరథ ఈఈ తిరుమలేష్ ను ఆయన ఆదేశించారు.

## ఎమ్మెల్యేను మర్యాదపూర్వకంగా కలిసిన ఎస్సై

భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి,ఏప్రిల్ 23 సాక్ష్యం న్యూస్ ): పినపాక నియోజకవర్గం శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు ని కరకగూడెం నూతన ఎస్సై పివి రావు బుధవారం మణుగూరు ఎమ్మెల్యే ప్రజాభవన్ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి శ్రీ సీతారామస్వామి వారి చిత్రపటాన్ని బహుకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కరకగూడెం ఎస్సైగా నూతన బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా



ఆయనను మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, తదితరులు , పాల్గొన్నారు.

## ప్రభుత్వంతో సింగరేణి అధికారుల అవగాహన ఒప్పందం..

భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి ,ఏప్రిల్ 23 ,(సాక్ష్యం న్యూస్ ): మణుగూరు సింగరేణి అధికారులు బుధవారం కలెక్టర్ జితేష్ వి పాటిల్ ని



ఐడిఓసీ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. బుధవారం ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మణుగూరు మండలం లో ఉన్న అన్నారం గ్రామంలో తిమారెడ్డి కుంట పూడిక తీత పనికి ఆయనను కలిసి ప్రభుత్వంతో రూ. 70.83 లక్షలు కు గాను ఎం ఓ యు ఒప్పందం చేసుకున్నారన్నారు. సింగరేణి కాలరీస్ వలన సంస్థ చుట్టుపక్కలలో ఉన్న గ్రామాలలో అందరికీ కూడా విద్య, వైద్య సహాయం ఉద్యోగ సౌకర్యాలను కలిపిస్తూ చెరువులు, కుంటలు,వ్యవసాయం, మౌలిక వసతులు తదితర అనేకమైనటువంటి సధుపాయాలు ప్రజలకు కలిపిస్తున్నందుకు సింగరేణి అధికారులను ఆయన అభినందించారు.

## కొవ్వొత్తుల ర్యాలీ

### ముష్కరుల దాడిలో ప్రాణాలు కోల్పోయిన భారతీయుల ఆత్మకు శాంతి చేకూరాలి

ఏటూరు నాగారం ఏప్రిల్ 23(సాక్ష్యం న్యూస్) ములుగు జిల్లా ఏటూరునాగారం లో హిందూ సంఘాలు కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. జమ్మూకాశ్మీర్ రాష్ట్రం పహల్గావ్ లో ముష్కరుల దాడిలో ప్రాణాలు కోల్పోయిన భారతీయుల ఆత్మకు శాంతి చేకూరాలని క్రొవ్వత్తుల ర్యాలీ నిర్వహించి, తీవ్రవాదులకు వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ నిరసన చేపట్టారు. ఈ కార్యక్రమాలో ప్రజా సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు



# భూ సమస్యల శాశ్వత పరిష్కారానికి భూభారతి చట్టం

### భూ భారతితో పొరపాట్ల సవరణకు అవకాశం: అవగాహన సదస్సులో జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్





వాజేడు ఏప్రిల్ 23(సాక్ష్యం న్యూస్) రైతుల భూములకు సంబంధించి పాస్ పుస్తకాల్లో పొరపాట్ల సవరణకు భూభారతి చట్టంలో అవకాశం ఉందని, దీర్ఘకాలిక భూ సమస్యల శాశ్వత పరిష్కారానికి భూ భారతి ఎంతగానో దోహద పడుతుందని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.అన్నారు. బుధవారం వాజేడు మండలం కేంద్రం లోని రైతు వైదిక లో భూ భారతి కొత్త ఆర్ఓఆర్ చట్టం పై జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. రైతులకు అవగాహన సదస్సు నిర్వహించారు.
ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రైతులకు తమ భూముల విషయంలో ఉన్న అభద్రత భావానికి తావు లేకుండా జవాబుదారితనాన్ని పెంచేందుకు భూ భారతి నూతన చట్టాన్ని ప్రభుత్వం ప్రవేశపెట్టిందని కలెక్టర్ తెలిపారు. కొత్త చట్టం ద్వారా లావాదేవీల సేవలు, రిజిస్ట్రేషన్, ముటేషన్, ఆర్ ఓ ఆర్ మార్పులు చేర్పులు, సాదా బైనామా వంటి సేవలు సులభతరం అవుతాయని తెలిపారు. ప్రభుత్వం ప్రజలకు సరళంగా ఉండే విధంగా గ్రామీణ ప్రజల, రైతుల సమస్యలు పరిష్కారం అయ్యేలా భూ భారతి రూపొందించారని తెలిపారు. ప్రజలు ప్రభుత్వ కార్యాలయ చుట్టూ తిరగకుండా గ్రామాల్లోకి ప్రజలు దగ్గరకు అధికారులు వచ్చి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తారని అన్నారు. జిల్లాలో ఉన్న అసైన్మెంట్, సాదా బైనమాలు, పాసు పుస్తకాలలోని సమస్యలను పరిష్కరించేందుకు కొత్త ఆర్ఓఆర్ చట్టం ఎంతగానో దోహదపడుతుందని కలెక్టర్ తెలిపారు.
ఆధార్ తరహాలో భవిష్యత్తులో భూములకు సంబంధించి సర్వే చేసి, హద్దులు, కొలతలు, భూముల వివరాలు ఒకే పుస్తకంలో ఉండేలా 'భూధార్'ను రూపొందించనున్నట్లు తెలిపారు. సాదా బైనామాల పరిష్కారం వేగవంతం అవడంతో పాటు, వారసత్వ మ్యూటేషన్, హక్కుల సంక్రమణను గడువులో పూర్తి చేయడం జరుగుతుందని తెలిపారు. ధరణి వ్యవస్థ ఉన్నప్పుడు ఏదైనా అభ్యంతరం ఉంటే సివిల్ కోర్టుకు మాత్రమే వెళ్లాల్సి వచ్చేదని అన్నారు. భూభారతి ద్వారా భూ సమస్యలు పరిష్కరిస్తూ అధికారులు జారీ చేసిన ఉత్తర్వులపై ఏమైనా అభ్యంతరాలు ఉంటే భూ భారతి చట్టం ప్రకారం అప్పీలు చేసుకునే అవకాశం కూడా ఉందని అన్నారు. తహసీల్దార్ స్థాయిలో దరఖాస్తు చేసుకుంటే న్యాయం జరగలేదని భావిస్తే ఆర్డీవోకు, అక్కడ కూడా సంతృప్తి చెందకపోతే కలెక్టర్ కు అప్పీల్ చేసుకోవచ్చని తెలిపారు. ఈ చట్టం ద్వారా భూముల రికార్డుల్లో తప్పుల సవరణకు అవకాశం కల్పించబడినదని, భూమి రిజిస్ట్రేషన్, మ్యూటేషన్కు ముందు తప్పనిసరిగా భూమి సర్వే జరిపించి మ్యాప్ తయారు చేయాల్సి ఉంటుందని పేర్కొన్నారు. భూభారతి ద్వారా భూమికి సంబంధించిన సమస్యలు జిల్లా స్థాయిలోనే సత్వరం పరిష్కారం అవుతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి సర్దార్ సింగ్, తహసిల్దార్ ఇతర శాఖల అధికారులు, రైతులు ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ జీవితం నుండి ప్రతి ఒక్కరు స్ఫూర్తిని పొందాలి

### విశ్వ మానవుడు అంబేద్కర్
### అంబేద్కర్ యువజన సంఘం నూతన మండల కమిటీ అధ్యక్షులుగా మాదరి మధు ఏకగ్రీవంగా ఎన్నిక

ఏటూరు నాగారం ఏప్రిల్ 23(సాక్ష్యం న్యూస్): అంబేద్కర్ జీవితం నుండి ప్రతి ఒక్కరు స్ఫూర్తిని పొందాలి విశ్వ మానవుడు అంబేద్కర్ అంటూ ఆయన ఆశయాలను కొనియాడారు గత కొన్ని నెలలుగా ములుగు జిల్లాలో పూర్తిస్థాయిలో అంబేద్కర్ యువజన సంఘాలను రద్దు చేయడం జరిగింది. అంబేద్కర్ యువజన సంఘం పునర్నిర్మాణంలో భాగంగా రాష్ట్ర అధ్యక్షుడు సిహెచ్ ఐలయ్య. ప్రధాన కార్యదర్శి బి నాగరాజు. ఉమ్మడి వరంగల్ జిల్లా కోఆర్డినేటర్ మిద్దెపాక ఎల్లయ్య. వ్యవస్థాపకులు డాక్టర్ జె బి రాజు ఆదేశాల మేరకు ములుగు జిల్లాలో అంబేద్కర్ యువజన సంఘం నూతన కమిటీలు ఎన్నిక చేయడం జరుగుతుంది. నూతన కమిటీల ఎన్నికలో భాగంగా బుధవారం ములుగు జిల్లాల్లో మొట్టమొదటిసారిగా అంబేద్కర్ యువజన సంఘం నూతన మండల కమిటీ ఏకాగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఏటూరు నాగారం మండల కేంద్రంలోని శ్రీ సీతారామ స్వామి రామాలయం దేవస్థానంలో అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర ఆర్గనైజర్ కార్యదర్శి దిగొండ కాంతారావు. అంబేద్కర్ యువజన సంఘం ములుగు జిల్లా మాజీ అధ్యక్షులు నక్క బిక్షపతి ఆధ్వర్యంలో అంబేద్కర్ యువజన సంఘం నూతన మండల కమిటీ ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది నూతన మండల అధ్యక్షులుగా మాధురి మధు మండల ప్రధాన కార్యదర్శిగా వావిలాల కిషోర్ ఉపాధ్యక్షులుగా బోయిరి శ్రీధర్ సహాయ కార్యదర్శిగా కందుకూరి రతన్ ప్రచార కార్యదర్శిగా దీపాక సాగర్ కోశాధికారిగా సాధన పల్లి రాజ్ కుమార్ సంస్కృతిక కార్యదర్శిగా కర్రి రవికుమార్ గౌరవ సలహాదారులుగా గంపల శివకుమార్లిగోగు మల్లయ్యలిగోస్కుల



రాంబాబులిగద్దల సత్యంలికుమ్మరి చంద్రబాబులికొండ గొర్ల పోశయ్యలికాళ్ల రామకృష్ణలిదీపాక శ్రీరాములులిఏం పెల్లి రాజులిమాదరి రాంబాబులిలను ఏకాగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది ఈ సందర్భంగా నూతన కమిటీ ఉద్దేశించి నాయకులు మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ మహోన్నత స్థితికి చేరుకోవడంలో కేవలం ఆయన స్వయం కృషి వల్లనే స్వీయ ప్రతిభ వల్లనే .విద్య విజ్ఞానాలలో ప్రజా ప్రాభవాలలో ఆయనను మించిన వారు లేరని చెప్పడం అతిశయోక్తి కాదు. దళితుల కోసం అణనగారిన వర్గాల వారి కోసం ఎవరో వచ్చి ఏదో చేస్తారని ఆశ పెట్టుకోకుండా వారి విముక్తికి , అభివృద్ధికి స్వయం శక్తితో కృషిచేసిన విజ్ఞానవంతులై చైతన్యవంతులై ఆత్మ అభిమానాన్ని నిలబెట్టుకోగలిగిన నాడే నిజమైన అభివృద్ధిని సాధించుకోగలుగుతారన్న జీవన సత్యాన్ని గ్రహించడానికి అంబేద్కర్ జీవితమే మనకు ప్రబల నిదర్శనం. బానిసత్వం కంటే అతి నీచమైన నికృష్టమైన అమానుష్యమైనది ప్రపంచంలో ఎక్కడ కానరాదు. తరతరాలుగా యుగయుగాలుగా. రాజ్యాలు మారిన రాజులు వచ్చిన. పోయిన. సామ్రాజ్యాలు కూలిన దళితుల చరితలు ఎందుకు మారడం లేదని ఆలోచన చేసిన నాయకుడు అంబేద్కర్. దళితులను చైతన్యవంతులను చేసి నవ సమాజ నిర్మాణానికి నడుము కట్టించిన వైతాళికుడు అంబేద్కర్. దళితులు దేశభక్తిలో ఎవరికి తీసుకోరని. దేశ స్వతంత్రం తో పాటు దళితుల విముక్తి కూడా సాధించుకోవలసిందని. పిలుపునిచ్చిన మహా వ్యక్తి అంబేద్కర్. మానవ హక్కులను సాధించడానికి బాబా సాహెబ్ అంబేద్కర్ అవిశ్రాంత పోరాటం జరిపారని ఆయన ఆశయాలను కొనియాడారు. మనిషి మనిషిగా జీవించాలి సంఘంలో గౌరవంగా స్వేచ్ఛగా జీవించాలి. ఆర్థిక రాజకీయ సాంఘిక సమానత్వాల కోసం ఆయన చేసిన విమోచన ఉద్యమం నుండి మానవులంతా ప్రేరణ పొందాలన్నారు. చట్టం ప్రతిపాదించిన హక్కులను సమాజం గుర్తించి అమలు జరిపినప్పుడు మాత్రమే హక్కులు పదిలంగా ఉంటాయని. అంబేద్కర్ అభిప్రాయపడ్డాడన్నారు. మానవ హక్కులతొ పాటు మహిళల హక్కుల కోసం. కార్మికుల హక్కుల కోసం. అంబేద్కర్ పాటుపడ్డారు. పీడిత. తాడిత. జాతి విమోచన కోసం రాజీలేని పోరాటాన్ని జరిపి భారత జాతినే గాక యావత్ ప్రపంచాన్ని జాగృతం చేసిన మహానుభావుడు అంబేద్కర్. ఆయన పోరాటం ప్రతి ఒక్కరికి మార్గదర్శకమైనదన్నారు. దేశభక్తుడు ప్రముఖ జాతీయవాది బహుముఖ ప్రజ్ఞాశాలి. మహా మేధావైన అంబేద్కర్ ప్రజ్ఞ పాటవాలను పూర్తిగా వినియోగించుకోలేకపోవటం ఈ దేశ దురదృష్టకరం. నవ భారత రాజ్యాంగ నిర్మాతగా ఆయన కృషికి చేసిన సేవకు ఈ దేశం ఈ దేశ ప్రజలు జన్మజన్మలకు రుణపడి ఉంటారు. ఎన్ని భారత రత్నాలు ఇస్తే ఆ రుణం తీరుతుంది? అలాంటి పురస్కారాలన్నింటికీ కచ్చితంగా మహోన్నతమైన స్థానానికి దిగారు అంబేద్కర్. అంబేద్కర్ ను ఒక దళిత నాయకుడిగా ముద్ర వేయడం భావ్యం కాదు. అది ఆయన మహోన్నత వ్యక్తిత్వాన్ని చిన్న బుచ్చటమే అవుతుంది. గొప్ప జాతీయ నాయకుడే గాక విశ్వ మానవాళికి విమోచన మార్గాన్ని నిర్దేశించిన నవయుగ వైతాలకుడు విశ్వ మానవుడు అంబేద్కర్ ఈనాడు దళితులు సమస్త జాతీయులు గౌరవంగా బ్రతుకుతున్నారు అంటే సమాజంలో తీరుగ గలుగుతున్నారు అంటే దేశంలోనే అత్యున్నత పదవులను చేపట్టగలుగుతున్నారంటే అది అంబేద్కర్ పెట్టిన భిక్షా ప్రతి ఒక్కరూ దీన్ని మరువ వద్దన్నారు. అంబేద్కర్ చూపిన మార్గంలో పయనించి ఆయన ఆశయ సాధన కోసం కృషి చేయడమే అంబేద్కర్ కు మనం అందించే నిజమైన నివాళు అన్నారు. అందరూ ఐక్యంగా అంబేద్కర్ జీవితం నుండి ప్రతి ఒక్కరు స్ఫూర్తిని పొందాలన్నారు.

# ఉన్నత చదువులు చదివి జిల్లాకు మంచి పేరు తేవాలి

**చదువు తో పాటు సేవాభావం కలిగి ఉండాలి**

**పుట్టిన వాడు గిట్టక తప్పదు**

**సేవ భావం చేసినప్పుడే ప్రతి ఒక్కరికి గుర్తింపు లభిస్తుంది**

**ప్రతి ఒక్కరూ మంచితనాన్ని నేర్చుకోవాలి**

**ఇంటర్ విద్యార్థినీ, విద్యార్థులకు సన్మాన కార్యక్రమం లో రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా మహిళ, శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క**





ములుగు ప్రతినిధి ఏప్రిల్ 23 (సాక్ష్యం న్యూస్): ఉన్నత చదువులు చదవడం గొప్పకాదని, ఉన్నత చదువులు చదివిన వారు సేవాభావం కలిగి ఉండి సేవ చేసినప్పటికీ వారి ప్రతిభకు గుర్తింపు లభిస్తుందని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా మహిళ, శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క అన్నారు. ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం ఇంటర్మీడియట్ పరీక్ష ఫలితాలను ప్రకటించిన సందర్భంలో ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరంలో జిల్లాను మొదటి స్థానంలో నిలిపిన విద్యార్థినీ, విద్యార్థులకు సన్మాన కార్యక్రమాన్ని బుదవారం కలెక్టరేట్ సమావేశం మందిరంలో జిల్లా కలెక్టర్ దివాకర్ టి.ఎస్. అధ్యక్షతన సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ జిల్లాలోని విద్యార్థిని విద్యార్థులు మొదటి స్థానంలో నిలవడం ఆశించదగ్గ విషయమని, ఎంత నేర్చుకున్నాం అనేది ముఖ్యం కాదని నేర్చుకునే విషయాలు అనేకంగా ఉంటాయని అన్నారు. ఎవరైనా సముద్రాన్ని దాటగలరు కానీ జ్ఞానం ఎంత నేర్చుకున్న సరిపోదని అన్నారు. పోటీ పరీక్షల్లో నెగ్గడానికి జ్ఞానం పెంపొందించుకోవాలని, ఉన్నత చదువులు చదివిన వారు సేవ భావం లేనప్పుడు వారి చదువుకు గుర్తింపు ఉండదని అభిప్రాయపడ్డారు. ఉన్నత చదువులు చదివిన వారు మారుమూల గ్రామాలలోని ప్రజలకు సేవలు అందించడానికి ముందుకు రావాలని, తాను సైతం భీకరమైన కరోనా సమయంలో ఏజెన్సీ గ్రామాలలో పలు కార్యక్రమాలు నిర్వహించడంతోనే తనకు గుర్తింపు లభించిందని వివరించారు. పిల్లలను పెద్దలను గౌరవించడం నేర్చుకోవడంతో పాటు సమాజ సేవ బాధ్యతలను నేర్చుకోవాలని, హాయ్ అనే పలకరింపు పదం మన సంస్కారం కాదని, నమస్కారం అని తెలిపారు. ములుగు జిల్లా విద్యార్థులలో పాటు తాను బాధ్యతలు వహిస్తున్న అసిఫాబాద్ జిల్లా విద్యార్థులు రెండవ స్థానంలో ఉండడం తనకు గర్వకారణంగా ఉందని హర్షం వ్యక్తం చేశారు. ప్రతి విద్యార్థి రాష్ట్రంలో దేశంలో ఉన్నత స్థానాలకు ఎదగాలని, ములుగు జిల్లా విద్యార్థిని విద్యార్థులు ప్రథమ స్థానంలో నిలపడానికి కలెక్టర్, విద్యాశాఖ అధికారులు చొరవ చూపడం అభినందనీయమని హర్షం వ్యక్తం చేశారు. ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థిని, విద్యార్థులకు ప్రత్యేక బహుమతులు అందజేయడంతో పాటు సన్మాన కార్యక్రమాన్ని, పలు స్వచ్ఛంద సంస్థల ద్వారా అవార్డులు ఇప్పిస్తామని అన్నారు. ప్రతి ఒక్కరు క్రమ శిక్షణతో ఎదుగుతూ సమాజ స్థితిగతులపై అవగాహన కలిగి ఉండాలని సూచించారు. ఈ సమావేశం లో గ్రంథాలయ సంస్థ చైర్మన్ రవి చందర్, జిల్లా ఇంటర్మీడియట్ విద్య శాఖ అధికారి చంద్రకళ, లెక్చరర్లు, విద్యార్థిని, విద్యార్థులు, తల్లిదండ్రులు, తదితరులు పాల్గొన్నారు.

## సొంత మనుషుల కోసం లిక్కర్ పాలసీ

### చంద్రబాబుపై మాజీ మంత్రి చెల్లుబోయిన విమర్శలు

అమరావతి,ఏప్రిల్ 23(సాక్ష్యం): తన మనుషులకు లబ్ధి చేకూర్చటానికి ముఖ్యమంత్రి చంద్రబాబు లిక్కర్ పాలసీనే మార్చారని మాజీ మంత్రి చెల్లుబోయిన వేణుగోపాల కృష్ణ విమర్శించారు. దీని వల్ల సంవత్సరానికి 1100 కోట్ల రూపాయల చొప్పున ఐదేళ్లలో 5500 కోట్లు- ఖజానాకు నష్ట వచ్చిందని తెలిపారు. చంద్రబాబుకు విచారణ ఎదుర్కొనే ధైర్యం లేదు.. ఎప్పుడూ కోర్టుకెళ్లి స్టే తెచ్చుకుంటారని ఆరోపించారు. ఇక, లిక్కర్ స్కామ్ అనేది డైవర్షన్ పాలిటిక్స్ లో భాగమేనని మాజీ మంత్రి వేణు గోపాలకృష్ణ వ్యాఖ్యానించారు. అయితే, సీఎం చంద్రబాబు గతంలోనే డీస్టిలరీలకు పెట్టించి లబ్ధి పొందారని మాజీ మంత్రి చెల్లుబోయిన వేణు పేర్కొన్నారు. విశాఖ డీస్టిలరీలకు, మాజీ మంత్రి యనమల వియ్యంకుడు పుట్టా సుధాకర్ యాదవ్ కు చెందిన డీస్టిలరీలు ఈ కోవకు చెందినవే అని తెలిపారు. ఈ విషయం ప్రజలకు తెలియదని చంద్రబాబు అనుకుంటున్నారు.. ఇక, రాష్ట్రంలో ప్రతి రోజు అత్యాచారాలు, అఘాయిత్యాలు జరుగుతున్నాయి.. కానీ, ఈ ప్రభుత్వ ఎక్కడా స్పందించడం లేదని ఆరోపించారు. గతంలోనే టీ-డీపీ హయాంలో రాష్ట్ర వ్యాప్తంగా 43 వేల బెల్ట్ షాపులు ఉన్నాయి.. 4,300 పర్మిట్ రూములు ఉండేవి.. దీంతో రాష్ట్రాన్ని మద్యాంధ్ర ప్రదేశ్ గా చంద్రబాబు మార్చేశారని విమర్శించారు. ఈ పరిస్థితి నుంచి రాష్ట్ర ప్రజలను వైయస్ జగన్ కాపాడారని అన్నారు.

## ఉగ్రదాడికి నిరసనగా వైసిపి క్యాండిల్ ర్యాలీ

### జగన్ పిలుపుతో కొవ్వొత్తుల ప్రదర్శన
### దాడిని తీవ్రంగా ఖండించిన మాజీసీఎం జగన్

అమరావతి,ఏప్రిల్ 23(సాక్ష్యం): పహల్గాం ఉగ్రదాడికి నిరసనగా వైఎస్సార్‌సీపీ తాడేపల్లి పార్టీ కేంద్ర కార్యాలయం నుంచి శాంతి ర్యాలీ చేపట్టింది. వైఎస్సార్‌సీపీ నేతలు, కార్యకర్తలు కొవ్వొత్తులతో శాంతి ర్యాలీ లో పాల్గొన్నారు. పార్టీ స్టేట్ కో-ఆర్డినేటర్ సజ్జల రామకృష్ణారెడ్డి, ఎమ్మెల్సీ లేళ్ల అప్పిరెడ్డి, పార్టీ రాష్ట్ర కార్యదర్శి నారాయణమూర్తి, అధికార ప్రతినిధులు కారుమూరి వెంకటరెడ్డి, శివశంకర్, మాజీ ఎంపీ నందిగం సురేష్, ఎన్.చంద్రశేఖర్ రెడ్డి, మంగళగిరి ఇన్‌ఛార్జి వేమారెడ్డి, అనుబంధ సంఘాల నేతలు, కార్యకర్తలు హాజరయ్యారు. కశ్మీర్‌లోని పహల్గామ్‌లో టూరిస్టులపై ఉగ్రవాదుల దాడిని ఖండిస్తూ వైఎస్సార్‌సీపీ.. రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లా కేంద్రాల్లో క్యాండిల్ ర్యాలీలు చేపట్టింది. ఉగ్రవాద దాడిని ఖండిస్తూ ఆ పార్టీ అధ్యక్షుడు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి క్యాండిల్ ర్యాలీలు నిర్వహించాలని పార్టీ నాయకులకు, పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. ఉగ్రవాదుల దాడిని అమానుష చర్యగా పేర్కొన్న వైఎస్ జగన్.. దేశం అంతా ఒక్కతాటిపై నిలవాలన్నారు. పహల్గాం ఘటనలో పలువురు మరణించడం అత్యంత



బాధాకరమన్నారు. వారి కుటుంబాలకు ప్రగాఢ సంతాపాన్ని తెలియజేశారు. ఏపీకి చెందిన ఇద్దరు వ్యక్తులు మరణించడం అత్యంత బాధాకరమన్నారు. జమ్మూకశ్మీర్‌లోని పహల్గాం ఉగ్రదాడిని ఖండిస్తూ వైఎస్సార్‌సీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి శాంతిర్యాలీకి పిలుపునిచ్చారు. ఈ మేరకు, పహల్గాం ఉగ్రదాడిని ఖండిస్తూ బుధవారం సాయంత్రం అన్నీ జిల్లా కేంద్రాల్లోనూ వైఎస్సార్‌సీపీ శ్రేణులు క్యాండీల్ ర్యాలీ నిర్వహించాలని ఆదేశించారు. వైఎస్ జగన్ పిలుపుతో సాయంత్రం పార్టీ శ్రేణులు క్యాండిల్ ర్యాలీలు నిర్వహించారు. పహల్గాం ఉగ్రదాడిలో తెలుగు ప్రజల మృతిపై వైఎస్ జగన్ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలియజేసిన జగన్.. బాధిత కుటుంబాలను ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు. పహల్గాంలో జరిగిన ఉగ్రదాడి గురించి విని షాకయ్యా. ఈ పిరికిపందల హింసాత్మక చర్యను తీవ్రంగా ఖండిస్తున్నాను. మృతుల కుటుంబాలకు నా ప్రగాఢ సానుభూతి. గాయపడిన వారు త్వరగా కోలుకోవాలని ప్రార్థిస్తున్నానని ట్వీట్‌లో పేర్కొన్నారు.

## అమరావతిలో మోడీ సభకు ముమ్మర ఏర్పాట్లు

### మరోమారు పరిశీలించిన మంత్రి నారాయణ

అమరావతి,ఏప్రిల్ 23(సాక్ష్యం): రాజధాని అమరావతి ప్రాంతంలో ఏపీ మంత్రి నారాయణ పర్యటించారు. ప్రధాని నరేంద్ర మోడీ సభకు వచ్చే రహదారులను ఆయన పరిశీలించారు. గుంటూరు, ఏలూరు, విజయవాడ ఇతర జిల్లాల నుంచి వచ్చే ప్రజలకు సంబంధించి రహదారి మార్గాల విషయంలో అధికారులకు మంత్రి సూచనలు చేశారు. కొన్ని రోడ్లు వెంటనే వెడల్పు చెయ్యాలని ఆదేశాలు జారీ చేశారు. ట్రాఫిక్ ఇబ్బందులు లేకుండా ప్రత్యేక దృష్టి పెట్టాలని మంత్రి నారాయణ అధికారులకు చెప్పారు. ప్రధాని మోడీ మే 2న అమరావతి రాజధాని పనుల పునఃప్రారంభం కోసం వస్తున్న విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో రోడ్లు, ట్రాఫిక్‌పై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెట్టింది. రాజధాని ప్రాంతంలో 64 వేల కోట్ల విలువైన టెండర్లు పిలిచాము. వచ్చే నెల 2న మరలా రాజధాని పనులు ప్రధాని మోడీ చేతుల మీదుగా రీ లాంచ్ జరుగు తుంది. వచ్చే నెల 2న ప్రధాని సాయంత్రం 4 నుంచి 5 గంటల వరకు బహిరంగ సభలో పాల్గొంటారు. 5 లక్షల మంది ప్రజలు బహిరంగ సభకు హాజరవుతారని అంచనా. రాజధానిలో కొన్ని రోడ్ల నిర్మాణం ఇంకా పూర్తి కాలేదు. పోలీసు శాఖ సమన్వయంతో సీఆర్డీఏ సిబ్బందితో రాజధాని ప్రాంతంలో పర్యటన చేశాం. 8 రోడ్డు మార్గాల్లో సభకు చేరుకోవచ్చు. తాడికొండ, హరిశ్చంద్రపురం, ప్రకాశం బెరేజ్.. ఇలా కొన్ని మార్గాల్లో సభకు చేరుకునే విధంగా ఏర్పాటు- జరుగుతుంది. 11 ప్రాంతాల్లో పార్కింగ్ సౌకర్యం ఏర్పాటు- చేసాము. ప్రధాని హెలిప్యాడ్లో దిగిన తర్వాత సెక్యూరిటీ- సూచనల ప్రకారం ఒక కిమి రోడ్ షో ఉంటుందని మంత్రి నారాయణ తెలిపారు.

## కాశ్మీర్ కాల్పులతో కావలిలో విషాదం

### స్థానిక యువకుడి హత్యతో తల్లడిల్లిన కుటుంబం

నెల్లూరు,ఏప్రిల్ 23(సాక్ష్యం): జమ్ము కశ్మీర్ పహల్గాంలో -టె-ర్రరిస్టులు సృష్టించిన మారణహోమం దేశాన్ని తీవ్ర విషాదంలో ముంచేసింది. విహారయాత్రకు వెళ్లిన టూరిస్టులను అత్యంత కిరాతకంగా కాల్చి చంపిన ఘటన ప్రపంచ వ్యాప్తంగా సంచలనంగా మారింది. చంపొద్దు అని వేడుకున్నా ఏ మాత్రం కనికరం లేకుండా దారుణంగా పొట్టనపెట్టుకున్నారు దుర్మార్గులు. ఈ ప్రమాదంలో తెలుగు రాష్ట్రాలకు చెందిన ముగ్గురు మరణించారు. ఈ ప్రమాదంలో నెల్లూరు జిల్లాకు చెందిన సాఫ్ట్ వేర్ మృతి చెందడంతో కావలిలో విషాదఛాయలు అలుముకున్నాయి. జమ్మూ కాశ్మీర్ పర్యటనకు వెళ్లిన కావలి వాసి సోమిశెట్టి మధుసూదన్ ఉగ్రదాడిలో ప్రాణాలు కోల్పోయాడు. బెంగళూరులో స్థిరపడ్డ మధుసూదన్ కుటుంబ సభ్యులతో విహారయాత్రకు వెళ్ళగా ఈ ఘటన జరిగింది. సాఫ్ట్ వేర్ కంపెనీలో సీనియర్ ఆర్కిటెక్ గా విధులు నిర్వహిస్తున్నా మధుసూదన్ కావలి అన్నాల వారి వీధిలో నివాసముండే సోమిశెట్టి తిరుపాలు, పద్మ దంపతుల కుమారుడిగా గుర్తించారు. మృతుడు మధుసూదన్ కు భార్య మీనాక్షి, ఇద్దరు పిల్లలు ఉన్నారు. ఇవాళ (ఏప్రిల్ 23) ప్రత్యేక విమానంలో మృతదేహాన్ని చెన్నైకి తరలించనున్నారు. అక్కడి నుంచి సాయంత్రానికి అతని పార్థివదేహాన్ని కావలికి తీసుకొస్తారు. తల్లిదండ్రులు హృద్రోగ రోగులు కావడంతో విషయం రహస్యంగా ఉంచారు బంధువులు.

# తీవ్ర దిగ్భ్రాంతిని గురిచేసిన ఉగ్రమూకల దాడులు

## మాజీ ఎంపీ సీతారాంనాయక్

నర్సంపేట ఏప్రిల్ 23(సాక్ష్యం న్యూస్ ) : జమ్మూకాశ్మీర్ లోని అనంతనాగ్ జిల్లా పహల్గామ్ లో పర్యాటకులపై ఉగ్రమూకలు చేసిన దాడులు తీవ్ర దిగ్భ్రాంతిని కలిగిస్తున్నాయని మాజీ ఎంపి ప్రొఫెసర్ అజ్మీరా సీతారాంనాయక్ ,బీజెపి వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ గోగుల రాణా ప్రతాప్ రెడ్డి అన్నారు.జమ్మూ కాశ్మీర్ లోని పహల్గామ్ లో జరిగిన దారుణమైన ఉగ్రవాద దాడిని నిరసిస్తూ బీజేపీ యువ మోర్చా ఆధ్వర్యంలో బుధవారం రాత్రి నర్సంపేట పట్టణంలో వరంగల్ క్రాస్ రోడ్డు నుండి అంబేద్కర్ సెంటర్ వరకు నిరసన ప్రదర్శన నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ పహల్గామ్ లో ఉగ్రవాదులు చేసిన దాడిలో పలువురు మృతి చెందగా కొంతమంది పర్యాటకులు గాయాల పాలు కావడం తీవ్ర బాధాకరం.ఉగ్ర మూకల రూపంలో ఉన్న మత ఉన్మాదులు ఇస్లామిక్ తీవ్రవాదులు జమ్మూ కాశ్మీర్ లో అస్థిరత సృష్టించి అభివృద్ధిని అడ్డుకోవడం కోసం పర్యాటకులపై ఉగ్రదాడులకు పాల్పడడం విచారకరం.



ఈ ఘటనలో ప్రాణాలు కోల్పోయిన వారి కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. క్షతగాత్రులు త్వరగా కోలుకోవాలని మనస్ఫూర్తిగా ఆ భగవంతున్ని ప్రార్థిస్తున్నాను. ఈ ఘటనకు కారణమైన ఏ ఒక్కరిని నరేంద్ర మోదీ ప్రభుత్వం వదిలిపెట్టదు. ఈ మారణ హోమానికి సమాధానం చెప్పి తీరుతుంది. ఏ ఒక్క తీవ్రవాది కూడా ప్రాణాలతో మిగిలి ఉండరు. అని ముక్తకంఠంతో ఖండించారు. ఇకపై భారత్ పై కన్ను వేయాలన్న శత్రువుల గుండెల్లో ఉగ్రముఖ వెన్నులో వణుకు పుట్టే విధంగా ప్రతికారాం తీసుకుంటుందని హెచ్చరించారు. అంబేద్కర్ రచించిన రాజ్యాంగాన్ని గౌరవిస్తూ శాంతియుతంగా వెళుతున్నాం కాబట్టే ప్రపంచ పటంలో పాకిస్తాన్ అనే దేశం ఉంది పది నిమిషాలు సిద్ధాంతాన్ని పక్క పెడితే ప్రపంచ చిత్రపటంలో పాకిస్తాన్ అనే దేశం నామరూపాలు లేకుండా భారతదేశ హిందువులు చేయగలరు అని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ వద్దేపల్లి నరసింహారాములు, పార్లమెంట్ కో కన్వీనర్ కట్ల రామచందర్ రెడ్డి, బిజెపి సీనియర్ నాయకులు, జిల్లా నాయకులు, వివిధ మండలాల అధ్యక్షులు, సీనియర్ నాయకులు, యువ మోర్చా జిల్లా నాయకులు యువమోర్చా వివిధ మండల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



# భూ భారతి చట్టం చారిత్రాత్మక నిర్ణయం:జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి

## ఆధార్ కార్డు మాదిరిగానే రైతులకు భూ ఆధార్ కార్డు

## 99% భూ సమస్యలు ఎమ్మార్వో ఆఫీస్ లో పరిష్కారం అవుతాయి

## భూభారతి చట్టం తో రైతుల సమస్యలు పరిష్కరించబడతాయి :ఎమ్మెల్యే వీరేశం

## భూభారతి చట్టం తో సివిల్ కోర్టుకు వెళ్లాల్సిన అవసరం లేదు

ఏప్రిల్ 23 నకిరేకల్ (సాక్ష్యం): భూ భారతి ద్వారా రైతులకు భూములపై అన్ని రకాల హక్కులు కల్పించబడతాయని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు.భారతి చట్టంపై రైతులకు అవగాహన కల్పించేందుకు నిర్వహిస్తున్న అవగాహన సదస్సులలో భాగంగా బుధవారం నల్గొండ జిల్లా, నకిరేకల్ నియోజకవర్గం లో కేతేపల్లి, నకిరేకల్,చిట్యాల మండలాలలో తహసిల్దార్ కార్యాలయ ఆవరణలో ఏర్పాటు చేసిన భూ భారతి అవగాహన సదస్సులో నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశంతో కలిసి పాల్గొన్నారు అనంతరము ఆమె మాట్లాడుతూ గతంలో ఉన్న ధరణి పోర్టల్ లో కొన్ని భూములు నిషేధంలో ఉంచి పార్ట్ బి లో ఉంచడం జరిగిందని, వాటికి పరిష్కారం లేకుండేదని,అయితే భూ భారతిలో భూములను నిషేధం లో ఉంచడానికి లేదని తెలిపారు. ఏదైనా వివాదాలు ఉన్న భూములకు హద్దులను నిర్ణయించి జియో కో-ఆర్డినేట్ ఏర్పాటు చేయవచ్చన్నారు. భూములకు సంబంధించిన వివరాలు ఆన్లైన్లో ఉంటాయని, రైతులకు ఆధార్ కార్డుల మాదిరిగానే భూదార్ కార్డు ఇవ్వడం జరుగుతుందని, దీని ఆధారంగా భూముల వివరాలను ఎక్కడినుండి అయినా తెలుసుకోవచ్చు అని అన్నారు. ఒక రైతు భూమిని కొనేముందు ఆన్లైన్లో పూర్తి వివరాలు తెలుసుకున్న తర్వాత ఎలాంటి భయం లేకుండా భూములను కొనుగోలు చేయవచ్చన్నారు.భూదార్ ఐ డి కార్డు వల్ల మోసాలు జరగడానికి అవకాశం లేదని, అలాంటి చట్టాన్ని రాష్ట్రప్రభుత్వం తీసుకువచ్చిందని, ఇది ఒక చారిత్రాత్మక నిర్ణయమని అన్నారు .ఒకవేళ పొరపాటున మ్యుటేషన్లు తప్పుగా జరిగినట్లయితే గతంలో సీసీఎల్ ఏ కమీషనర్ ఆఫీసుకు వెళ్లాల్సి వచ్చేదని, ఇప్పుడు అలాంటి అవసరం లేదని ,ఆర్డిఓ కు అప్పీళ్లు ఇచ్చే అధికారం ఉందని తెలిపారు. భూముల సర్వేలకు సంబంధించి ప్రభుత్వమే సర్వే చేయించి ఇస్తుందని ,ఇందుకుగాను లైసెన్స్ సర్వేయర్లను నియమించనుందని తెలిపారు. 99 శాతం భూ సమస్యలన్నీ తహసిల్దార్ తోనే పరిష్కారం అవుతాయని, కొన్ని సివిల్ వివాదాలకు సైతం భూ భారతిలో సమాధానం దొరుకుతుందన్నారు. భూముల రికార్డులను ప్రతి సంవత్సరం అప్డేట్ చేసే అధికారం, సవరించే అధికారం, రికార్డులను భద్రపరిచే అధికారం అధికారులకు ఉందన్నారు. రైతు మోక మీద ఉండి భూదార్ ఐ డి కార్డు ఉంటే ఎలాంటి ఇబ్బంది ఉండదని తెలిపారు. ఆన్ సైడ్ ఖాతాలను కూడా భూభారత్ చట్టంలో సవరించే అవకాశం ఉందన్నారు ఎవరైనా మ్యుటేషన్ కు దరఖాస్తు చేసుకుంటే 30 రోజుల్లో తహసీల్దార్ చేయకపోతే 31 వ రోజు ఆటోమేటిక్ గా అవుతుందని తెలిపారు .సాదా బైనమాల సవరణలకే కాకుండా వివిధ రకాల సవరణలకు భూ భారతిలో అవకాశం ఉందని తెలిపారు. ఎమ్మెల్యే వేముల మాట్లడుతు ధరణిలో ఉన్న సమస్యలను గుర్తించి ధరణి స్థానంలో రైతులకు మేలైన చట్టం తేవాలన్న ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం ధరణిని రద్దుచేసి రైతు సంఘాలు, రెవెన్యూ అధికారులు, మేధావులతో చర్చలు జరిపి ధరణి స్థానంలో భూ భారతి చట్టాన్ని తీసుకొచ్చిందన్నారు. భూ భారతి చట్టం ద్వారా రైతులకు సంబంధించిన అన్ని భూ సమస్యలను పరిష్కరించడమే కాకుండా, వారికి భూధార్ కార్డును ఇవ్వడం జరుగుతుందన్నారు. ధరణిలో అధికారులకు అధికారాలను తొలగించడం వల్ల భూ సమస్యల పరిష్కారం నిమిత్తం రైతులు, సివిల్ కోర్టుకు వెళ్లాల్సి వచ్చేదని, భూ భారతిలో అలాంటి అవసరం లేదని తెలిపారు.

కింది స్థాయి అధికారుల వద్ద పొరపాట్లు జరిగితే లేదా పని కాకపోయినా పై స్థాయి అధికారులు న్యాయం చేసే అవకాశం భూ భారతిలో ఉందన్నారు. అంతేకాక భూ భారతిలో ప్రతి సంవత్సరం రికార్డులను అప్డేట్ చేయడమే కాకుండా, భద్రపరచడం జరుగుతుందన్నారు.

రైతులకు అన్యాయం జరగకుండా చూడాల్సిన బాధ్యత అధికారుల పై ఉందని అన్నారు . అధికారులు చట్టాన్ని పకడ్బందీగా అమలు చేయాలని, అలాగే రైతులు సైతం భూ భారతి చట్టం అమలులో అధికారులకు పూర్తి సహకారం అందించాలని కోరారు. భూముల సర్వేకు రాష్ట్ర ప్రభుత్వం లైసెన్స్ సర్వేయర్లను నియమించనుందని, భూ భారతి చట్టం దేశానికి ఆదర్శం కానున్నదని తెలిపారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ జే. శ్రీనివాస్, నల్గొండ ఆర్డీవో వై. అశోక్ రెడ్డి, ఉమ్మడి నల్లగొండ జిల్లా డీసీసీబీ వైస్ చైర్మన్ ఏసి రెడ్డి దయాకర్ రెడ్డి, ఎమ్మార్వో జీ కృష్ణనాయక్, ఎంపీడీవో ఎస్పీ జయలక్ష్మి,ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం అధ్యక్షులు నర్రా వినోద మోహన్ రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ కోమటిరెడ్డి చిన్న వెంకటరెడ్డి, వెలిమినేడు పిఎస్సిఎస్ చైర్మన్ ఏనుగు రఘుమారెడ్డి,ఏవో గిరిబాబు,జిల్లా కాంగ్రెస్ నాయకులు పోకల దేవదాస్, మాజీ ఏఎంసీ చైర్మన్ కాటం వెంకన్న,మండల కాంగ్రెస్ అధ్యక్షులు గుడిపాటి లక్ష్మీనరసింహ, పట్టణాధ్యక్షుడు చిన్న మల్లయ్య, దుబ్బాక రజనీకాంత్ రెడ్డి,అద్దెల లింగారెడ్డి, అద్దెల నర్సిరెడ్డి, జనగాం రవీందర్ గౌడ్, యాకరి లింగస్వామి, పలువురు రైతులు తదితరులు పాల్గొన్నారు.







# లిక్కర్ కేసులో బిగ్‌బాస్‌ను బయటపెడతాం: మంత్రి కొల్లు రవీంద్ర వెల్లడి

అమరావతి,ఏప్రిల్ 23(సాక్ష్యం): రాష్ట్రంలో గత ప్రభుత్వంలో జరిగిన మద్యం కుంభకోణం కేసు హాట్ టాపిక్‌గా నడుస్తోంది. ఈ స్కామ్‌లో నిందితులను పట్టుకునేందుకు సిట్ అధికారులు తీవ్రంగా ప్రయత్నిస్తున్నారు. ఇప్పటికే పలు ఆధారాలను సేకరించిన సిట్... ఈ స్కామ్‌లో ప్రధాన నిందితుడు రాజ్ కసిరెడ్డిని అరెస్ట్ చేసి విచారించగా.. షాకింగ్ విషయాలు బయటకు వచ్చాయి. జగన్ చెప్పడం వల్లే తాను చేసినట్లు అంగీకరించారు రాజ్ కసిరెడ్డి. ఇదిలా ఉండగా.. మద్యం కుంభకోణానికి సంబంధించి ఒక్కొక్కటిగా వాస్తవాలు బయటకు వస్తుండటంపై మంత్రి కొల్లు రవీంద్ర స్పందించారు. గత ప్రభుత్వంపై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. రాష్ట్రాన్ని సర్వనాశనం చేశారంటూ మండిపడ్డారు. అంతేకాకుండా అరాచక శక్తులకు స్థానం లేదంటూ వైసీపీకి మంత్రి మాస్ వార్నింగ్ ఇచ్చారు. బిగ్ బాస్ బండారం మొత్తం బయటపెడతామని హెచ్చరించారు. ఐదేళ్ల పాలనలో రాష్ట్రాన్ని సర్వనాశనం చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఒక్కో ఇటుక పేర్చుకుంటూ రాష్ట్రాన్ని కూటమి ప్రభుత్వం నిర్మిస్తోందన్నారు. అభివృద్ధి సంక్షేమాన్ని చూసి ఓర్వ లేక వైసీపీ కుట్రలు చేస్తోందని ఆరోపించారు. మద్యం స్కాంలో బాగోతాలన్నీ బయటకొస్తున్నాయని తెలిపారు. పేదల బియ్యాన్ని బొక్కిన పేర్ని నాని నేడు బీరాలు పోతున్నాడంటూ విమర్శించారు. మచిలీపట్నంలో కనీ వినీ ఎరుగని అభివృద్ధి చేసి చూపిస్తానన్నారు. ప్రజాస్వామ్యంలో అరాచక శక్తులకు స్థానం లేదని మంత్రి కొల్లు రవీంద్ర మాస్ వార్నింగ్ ఇచ్చారు. కాగా.. లిక్కర్ స్కామ్ కేసులో గత కొద్దిరోజులుగా తప్పించుకు తిరుగుతున్న రాజ్ కసిరెడ్డిని ఎట్టకేలకు పోలీసులు అరెస్ట్ చేశారు. హైదరాబాద్‌లో అరెస్ట్ చేసిన పోలీసులు విజయవాడకు తీసుకొచ్చి.. లిక్కర్ స్కామ్‌పై సుదీర్ఘంగా విచారించారు. ఈ విచారణలో పలు కీలక విషయాలను సిట్ అధికారులు రాబట్టారు. అనంతరం కసిరెడ్డిని కోర్టుకు తరలించగా రిమాండ్ విధించడంతో విజయవాడ జైలుకు తరలించారు. మద్యం కుంభకోణం కేసులో మొత్తం 29 మందిని నిందితులగా చేర్చారు. ఈ కేసులో రాజ్ కసిరెడ్డి ఏ1గా ఉన్నారు. అలాగే కసిరెడ్డి రిమాండ్ రిపోర్టులోనూ సంచలన విషయాలు బయటకు వచ్చాయి. ప్రభుత్వానికి, పార్టీకి బాగా నిధులు వచ్చేలా మద్యం పాలసీపై వర్కవుట్ చేసే బాధ్యతను అప్పటి సీఎం జగన్ తనకు చెప్పినట్లు- కసిరెడ్డి ఒప్పుకున్నారు. అందరూ కలిసే మద్యం నుంచి ముడుపులు రాబట్టేందుకు పథకం రచించినట్లు- చెప్పుకొచ్చారు. అయితే ఈ కేసులో తన పాత్ర, కుట్ర, నేరాన్ని అంగీకరించిన కసిరెడ్డి నేరాంగీకారపత్రంపై సంతకం చేసేందుకు అంగీకరించనట్లు- సిట్ అధికారులు తెలిపారు.



## సీసీరోడ్డు నూతన నిర్మాణం పనులు ప్రారంభం



**ఏటూరు నాగారం ఏప్రిల్ 23 (సాక్ష్యం న్యూస్)** ఏటూరునాగారం మండల కేంద్రం లోని హరిజనవాడ లో ఎస్సి సబ్ ప్లాన్ ద్వారా మంజూరైన 2 కోట్ల నాలుభై లక్షల రూపాయల సీసీ రోడ్స్ నూతన పనులను ప్రారంభించిన మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు మంత్రివర్యులు ధనసరి అనసూయ సీతక్క కి కృతజ్ఞతలు, ధన్యవాదములు తెలుపుతున్న ఏటూరునాగారం గ్రామస్తులు ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఇర్సవడ్ల వెంకన్న,జిల్లా మైనారిటీ సెల్ అధ్యక్షులు ఎండీ అయూబ్ ఖాన్,జిల్లా ఉపాధ్యక్షులు ఎండీ ఖలీల్ ఖాన్,జిల్లా అధికార ప్రతినిధి ముక్కెర లాలయ్య, బ్లాక్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి వావిలాల నర్సింహారావు, మండల ఉపాధ్యక్షులు ఎండీ రియాజ్,మండల ప్రధాన కార్యదర్శి వావిలాల ఎల్లయ్య,జిల్లా యూత్ కార్యదర్శి ఎండీ గౌస్ పాషా,టౌన్ అధ్యక్షులు ఎండీ సులేమాన్,టౌన్ ఉపాధ్యక్షులు మామిడి రాంబాబు, సునార్కని శ్రీనివాస్,తదితరులు పాల్గొన్నారు.

## జమ్మూ కాశ్మీర్ ఘటనను ఖండించిన బార్ అసోసియేషన్



**భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి ,ఏప్రిల్ 23,( సాక్ష్యం న్యూస్ )**,జమ్మూ కాశ్మీర్లో పర్యాటకులపై జరిగిన ఉగ్రదాడిని మణుగూరు బార్ అసోసియేషన్ సభ్యులు తీవ్రంగా ఖండించారు.బుధవారం సందర్భంగా వారు మాట్లాడుతూ ఇలాంటి చర్యలు తిరిగి భవిష్యత్తులో పునరావృతం కాకుండా భారత ప్రభుత్వం తగిన రక్షణ చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ ఘటనలో చనిపోయిన ప్రతి ఒక్కరికి ప్రగాఢ సానుభూతిని సంతాపం తెలిపారు. ఈ ఘటనలో తీవ్ర గాయాలైన కుటుంబాలకు ప్రభుత్వం వెంటనే అన్ని రకాల సహాయ సహకారాలను అందించాలన్నారు . అనంతరం ఐదు నిమిషాలు మౌనం పాటించారు.ఈ కార్యక్రమంలో బద్దం శ్రీనివాస్ రెడ్డి , సర్వేశ్వరరావు ,నాగార్జున రెడ్డి ,ఏర్లా రాము, గద్దల సాంబ , రమేష్ ,వాసవి , ఇతర న్యాయవాదులు, తదితరులు , పాల్గొన్నారు.

## పహల్గాం ఘటన దుర్మార్గపు చర్య

**– బీజేపీ ఖానాపురం మండల అధ్యక్షుడు అశోక్**



**ఖానాపురం ఏప్రిల్ 23 (సాక్ష్యం న్యూస్ ) :** జమ్ము కాశ్మీర్ పహల్గాం లో జరిగిన ఉగ్ర దాడి చాలా బాధాకరమని వరంగల్ జిల్లా ఖానాపురం మండల బీజెపి అధ్యక్షుడు రాధారపు అశోక్ తీవ్రంగా ఖండించారు. ఈసందర్భంగా అయన మాట్లాడుతూ ఉగ్రవాదులు జరిపిన నరమేధానికి 27 మంది మృతి చెందడమే కాక పదుల సంఖ్యలో పర్యాటకులు గాయపడ్డారని ఆవేదన వ్యక్తం చేశారు. పాకిస్తాన్ ప్రేరేపిత ఉగ్రవాదులు హిందువులను లక్ష్యంగా చేసుకుని సాధారణ పౌరులను పొట్టన పెట్టుకోవడం దుర్మార్గపు చర్య అని దుయ్యబట్టారు. బైసరిన్ వ్యాలిని సందర్శించడానికి పర్యాటకులను టార్గెట్ చేసుకుని విచక్షణారహితంగా కాల్పులు జరిపిన దుర్మార్గులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ఉగ్ర దాడిలో మరణించిన కుటుంబాలకు తన ప్రగాఢ సంతాపం వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వం అల్లరిమూకలను మట్టుపెట్టడానికి కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. జమ్ము కాశ్మీర్ ప్రశాంత వాతావరణం నెలకొన్న తరుణంలో ఉగ్రవాదులు దాడులకు పాల్పడిన సంఘటన యావత్ ప్రపంచాన్ని దిగ్భ్రాంతికి గురిచేసిందని ఆవేదన వ్యక్తం చేశారు.

## కార్పొరేట్ వద్దు ప్రభుత్వ బడే ముద్దు..





**కోదాడ ఏప్రిల్ 23 (సాక్ష్యం)** కోదాడ మండల పరిధిలోని కాపుగల్లు పి యం శ్రీ జడ్ పి హెచ్ ఎస్ పాఠశాల వార్షికోత్సవం ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రిటైర్డ్ ప్రధానోపాధ్యాయులు ముత్తవరపు రామారావు పాల్గొని మాట్లాడుతూ కార్పొరేట్ పాఠశాలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలలో ఉన్నత విద్యా బోధన జరుగుతుందని అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులు ప్రభుత్వ బడిలో విద్యార్థుల ఉన్నత అభివృద్ధికి బాటలు వేస్తున్నారని అన్నారు. దూరపు కొండలు నునుపు ఎక్కువ అన్న చందంగా తల్లిదండ్రులు చిన్నారులను ప్రైవేట్ పాఠశాలకు పంపిస్తున్నారని అక్కడ కనీసం క్రీడా ప్రాంగణం విశాలమైన తరగతి గదులు నిష్ణాతులైన ఉపాధ్యాయులు ఉండరని అన్నారు.తల్లిదండ్రులు ప్రభుత్వ బడిలో కల్పించే సౌకర్యాలను సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు వసుకుల రామారావు, మాజీ ప్రధానోపాధ్యాయులు ఉపేందర్ రావ్, బజా రి వెంకటేశ్వర్లు రామ్మోహన్ రమేష్ సుధాకర్ పద్మావతి జ్యోతి రామచంద్రయ్య రాము సైదులు తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వార్షికోత్సవం



**చిట్యాల ఏప్రిల్ 23(సాక్ష్యం)బీ** చిట్యాల పట్టణంలో పి ఎం శ్రీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు గోగికార్ మాధవి పాల్గొని మాట్లాడుతూ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పిఎంసి యోజన పథకం కింద ఎంపిక కావడం ఎంతో గర్వించదగ్గ విషయమని ఈ పథకంలో భాగంగా పాఠశాలలో డిస్కవరీ ఓరియెంటెడ్ లెర్నింగ్ సెంట్రిక్ నేర్చుకోవటం వాటిని బోధించడం లాంటి నూతన విద్యా విధానంలో బోధన జరుగుతుందని దీనివల్ల విద్యార్థులకు నాణ్యమైన ఆధునిక విద్యార్దించడానికి కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ చూపిస్తుందని అన్నారు. పాఠశాలలో ఎక్కువ సంఖ్యలో విద్యార్థులను చేర్పించే విధంగా తాము కృషి చేస్తున్నామని విద్యా విధానంలో మార్పులు పాఠశాలలకు చిట్యాల పిఎంశ్రీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల శవంతంగా నిలిచి మిగతా పాఠశాలకు మార్గదర్శకత్వం వహించే విధంగా ప్రతి ఒక్కరం కృషి చేయాల్సిన అవసరం ఉందని అన్నారు.మునిసిపల్ చైర్మన్ కోమటిరెడ్డి చిన్న వెంకటరెడ్డి మాట్లాడుతూ పిఎంసి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల తమ సహకారం ఎల్లవేళలా ఉంటుందని విద్యార్థులు పాఠశాలల విద్యను అభ్యసించి ఉన్నతశ్రేణిలో ఎదగాలని ఆకాంక్షించారు. విద్యార్థుల విద్యార్థులు సంస్కృతిక కార్యక్రమాలతో అలరించారు.ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి పానుగోతు సైదా నాయక్,పాఠశాల ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు సిహెచ్ శ్రీనివాసులు,కే పద్మజ,కే శ్రీనివాసులు,జి ఇందిర,కె కవిత,జి శైలజా,జే మంజులా,ఏన్ సైదులు ఎండి సాదిక్,ఏం సౌమ్య,జే ప్రసన్న, సి హెచ్ శంకరయ్య,బోధనేతర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఇసుక లారీ డి ద్విచక్ర వాహనదారుడు అక్కడికక్కడే మృతి

– ఒక్కరికి తీవ్ర గాయాలు.. వరంగల్ ఆస్పత్రికి తరలింపు

– మేడారం తిరుగు ప్రయాణంలో 63 జాతీయ రహదారిపై రోడ్డు ప్రమాదం

– ఏటూరు నాగారం ఎస్సై తాజుద్దీన్



**ఏటూరు నాగారం ఏప్రిల్ 23 (సాక్ష్యం న్యూస్)** ఏటూర్ నాగారం మండల కేంద్రంలోని జంపన్న వాగు రెండో బ్రిడ్జి వద్ద 163వ ప్రధాన జాతీయ రహదారిపై బుధవారం రాత్రి 9 గంటల సమయంలో రాంగ్ రూట్లో వస్తున్న ఇసుక లారీ ద్విచక్ర వాహనం ను వేగంగా వచ్చి ఢీకొట్టడంతో చిరుతపల్లికి చెందిన రవి కిరణ్ అక్కడికక్కడే మృతి చెందారు. ద్విచక్ర వాహనం వెనుక కూర్చున్న బర్లగూడెం కు చెందిన మట్టి రవి శంకర్ కి తీవ్ర గాయాలు కాగా వరంగల్ ఆస్పత్రికి తరలించారు. బర్లగూడెం కు చెందిన ద్విచక్ర వాహనదారులు మేడారం సమ్మక్క సారలమ్మలను దర్శించుకుని కుటుంబ సమేతంగా మొక్కులు చెల్లించుకుని ఇంటికి తిరిగి వస్తుండగా. రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. సమాచారం అందుకున్న ఎస్ఐ తాజుద్దీన్ ఆధ్వర్యంలో పోలీస్ సిబ్బంది సంఘటన స్థలానికి చేరుకున్నారు ప్రమాదం జరిగిన వివరాలు సేకరించారు. నుగూరు వెంకటాపురం. వాజేడు ప్రాంతాలనుండి ఇసుక లారీ వేగంగా రాంగ్ రూట్లో ప్రయాణిస్తూ ఎదురుగా వస్తున్న ద్విచక్ర వాహనాన్ని ఢీ కొట్టాడు. దీంతో ద్విచక్ర వాహనం నుజ్జునుజ్జాయి అక్కడికక్కడే ఒకరు మృతి చెందారు. ఒకరికి తీవ్ర గాయాలు కాగా ఆంబులెన్స్ లో ఏటూరు నాగారం సామాజిక వైద్యశాలకు తరలించారు. ప్రథమ చికిత్స నిర్వహించిన వైద్యులు పరిస్థితి విషమించడంతో మెరుగైన వైద్య సేవల కోసం వరంగల్ ఆసుపత్రికి తరలించారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం స్థానిక సామాజిక వైద్యశాలకు తరలించారు. ఇసుక లారీని పోలీస్ స్టేషన్కి తరలించారు. లారీ డ్రైవర్ లారీ వదిలిపెట్టి పరారయ్యాడు కేసు నమోదు చేసుకొని విచారణ చేపట్టారు. ఈ సందర్భంగా ఎస్సై తాజుద్దీన్ మాట్లాడుతూ ఇసుక లారీలు అతివేగంగా వాహనాలు నడపవద్దన్నారు. మద్యం సేవించి వాహనాలు ఓవర్టేక్ చేస్తూ రాంగ్ రూట్లో వెళ్లవద్దన్నారు. నిబంధనలు ఉల్లంఘించి డ్రైవింగ్ చేయడం ద్వారా నిండు ప్రాణాలు కోల్పోవాల్సిన పరిస్థితి ఏర్పడుతుందని అన్నారు. నిబంధన ఉల్లంఘించిన మద్యం సేవించి వాహనాలు నడిపిన రాంగ్ రూట్లో అతివేగంగా వాహనాలు నడిపిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది తదిరులు పాల్గొన్నారు.

### నిశ్చితార్థ కార్యక్రమంలో పాల్గొన్న ఖేడ్ శాసనసభ్యులు

## డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి, ఎంపీ సురేష్ కుమార్ శెట్కార్





**సంగారెడ్డి ఏప్రిల్ 23 (సాక్ష్యం న్యూస్)** సంగారెడ్డి పట్టణ కేంద్రంలో ఈరోజు తెలంగాణ రాష్ట్ర టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ తూర్పు జయప్రకాష్ రెడ్డి (జగ్గా రెడ్డి) సంగారెడ్డి నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు కుమార్తె తూర్పు జయశ్రీ రెడ్డి నిశ్చితార్థ కార్యక్రమంలో పాల్గొన్న తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి , తెలంగాణ రాష్ట్ర పౌర సరఫరా శాఖ మంత్రి కెప్టెన్ ఉత్తమ్ కుమార్ రెడ్డి , తెలంగాణ రాష్ట్ర వైద్యరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహగారు, తెలంగాణ రాష్ట్ర సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి , జహీరాబాద్ పార్లమెంట్ సభ్యులు సురేష్ కుమార్ శేట్కర్ నారాయణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి పాల్గొని వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు అనంతరం రామాలయంలోని సీతారాముల స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వారితోపాటు నీలం మధు ముదిరాజ్ మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ ఇన్చా%శీ%ర్జ్, తెలంగాణ రాష్ట్ర ఫిషరీస్ చైర్మన్ మేట్టు సాయికుమార్ గారు,ఆవుల రాజి రెడ్డి నర్సాపూర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మరియు సహచర ఎమ్మెల్యేలు కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు..

## ఉగ్రదాడి పిరికిపంద చర్య

భారత్ ఐక్యతను దెబ్బతీయలేరు: హాఫీజ్

**అమరావతి,ఏప్రిల్ 23(సాక్ష్యం):** పహల్గామ్ ఉగ్రవాద దాడిని మాజీ ఎమ్మెల్యే, వైయస్ఆర్ సీపీ పీఏసీ సభ్యులు హాఫీజ్ ఖాన్ తీవ్రంగా ఖండించారు. జమ్ము కాశ్మీర్లోని పహల్గామ్ వద్ద పర్యాటకులపై జరిగిన ఉగ్రవాద దాడిని పిరికిపంద చర్యగా అఇవర్ణించారు. ఈ దాడిని అమాయక పర్యాటకులపై కిరాతకమైన చర్యగా ఆయన అభివర్ణించారు. ముష్కర మూకల పిరికిపంద చర్యగా పేర్కొంటూ, దేశ సమైక్యతను దెబ్బతీసే ఉగ్రవాద చర్యలను ఎట్టి పరిస్థితుల్లో కూడా సహించరాదని ఆయన చెప్పారు. పర్యాటకులను లక్ష్యంగా చేసుకుని ఉగ్రవాదులు చేపట్టిన ఈ దాడిని దేశ శాంతి భద్రతలను భంగపరిచే చర్యగా ఆయన అభిప్రాయ పడ్డారు. ఈ దాడికి మతాలు, రాజకీయాలు, లేదా ఏ ఇతర భేదాలను పైకి తీసుకోకుండా, దేశవ్యాప్తంగా అందరు ఐక్యంగా పోరాడాలని హాఫీజ్ ఖాన్ గారు అన్నారు. ఈ దాడిలో మరణించిన బాధిత కుటు-ంబాలకు ఆయన ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ, బాధితులకు తగిన న్యాయం జరిగే విధంగా కేంద్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు. అలాగే, ముష్కరులపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన హితవు పలికారు. క్షతగాత్రులందరూ త్వరగా కోలుకోవాలని హాఫీజ్ ఖాన్ ఆకాంక్షించారు మరియు ఈ దారుణ దాడికి తగిన శిక్షలు కల్పించేందుకు సంబంధిత అధికారులపై ఒత్తిడి పెంచాలని సూచించారు.

## ఉగ్రదాడి తీవ్రంగా కలచివేసింది

– భారత్ ఐక్యతను విచ్ఛిన్నం చేసే కుట్ర – ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్

**అమరావతి,ఏప్రిల్ 23(సాక్ష్యం):** పహల్గాం సమీప బైసరన్ లోయలో జరిగిన ఉగ్రదాడి తనను తీవ్రంగా కలచివేస్తోందని ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ అన్నారు. ఉగ్రదాడి మృతుల కుటుంబాలకు జనసేన అధినేత ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ క్లిష్ట సమయంలో అందరం దృఢంగా ఉందాం అని, మన భారత ఐక్యతను ఉగ్రవాదం విచ్ఛిన్నం చేయలేదని పేర్కొన్నారు. ఉగ్రదాడిలో మరణించిన వారి గౌరవార్థం జనసేన పార్టీ తెలుగు రాష్ట్రాల్లో మూడు రోజుల పాటు సంతాప నాలను పాటిస్తుందని పవన్ కల్యాణ్ చెప్పారు. మంగళవారం మధ్యాహ్నం 3 గంటల సమయంలో బైసరన్ లోయలోకి సైనిక దుస్తుల్లో వచ్చిన ముష్కరులు.. పర్యాటకులపై కాల్పులు జరిపారు. ఈ ఘటనలో 30 మంకి పైగా ప్రాణాలు కోల్పోగా, పదుల సంఖ్యలో గాయపడ్డారు. ఉగ్రదాడిని ఖండిస్తూ మంగళగిరిలోని జనసేన కార్యాలయంలో పార్టీ జెండాను పవన్ కల్యాణ్ అవనతం చేశారు. 'పహల్గాంలో జరిగిన దాడి నన్ను తీవ్రంగా కలచివేస్తోం. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నా. చనిపోయిన వారి గౌరవార్థం జనసేన పార్టీ తెలుగు రాష్ట్రాల్లో మూడు రోజుల పాటు- సంతాప దినాలను పాటిస్తుం. పార్టీ జెండాను అవనతం చేస్తున్నాం. ఈ క్లిష్ట సమయంలో అందరం దృఢంగా ఉందాం, మన భారత ఐక్యతను ఉగ్రవాదం విచ్ఛిన్నం చేయలేదు. ఎప్పటి-కై-నా న్యాయమే గెలుస్తుం. ఇలాంటి దారుణాలు మరలా జరగకుండా చూడాలి. భారత సాయుధ దళాలపై పూర్తి నమ్మకం ఉం. సమష్టిగా మనం దీన్ని అధిగమిద్దాం, కలిసి కట్టుగా ఉందాం' అని పవన్ కల్యాణ్ టీ-÷-వట్ చేశారు.

## సైబర్ క్రైమ్ నేరాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలి: ఎస్సై



**భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి, ఏప్రిల్ 23,( సాక్ష్యం న్యూస్),** సైబర్ క్రైమ్ నేరాలపై ప్రజల అవగాహన కలిగి ఉండాలని ఎస్సై మేడే ప్రసాద్ అన్నారు. బుధవారం మణుగూరు పోలీస్ స్టేషన్ ఆవరణంలో స్థానిక ప్రజలకు సైబర్ క్రైమ్ నేరాలపై నిర్వహించిన అవగాహన సదస్సులో ఆయన మాట్లాడుతూ ప్రజలు సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో ప్రజలు,సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## కోదాడ విద్యార్థికి స్టేట్ ర్యాంక్



**కోదాడ ఏప్రిల్ 23 (సాక్ష్యం)** కోదాడలోని నయానగర్ కు చెందిన నరగిరి నాధుడిని గోకుల్ సీతారామ్ కి మంగళవారం విడుదల చేసిన ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరంలో ఎంపీసీ విభాగం నందు 470 మార్కులకు గాను 467 మార్కులు సంపాదించారు. దీంతో ఆ కాలనీలో ఉన్న పలువురు నేతలు అభినందించారు. కాగా విద్యార్థి పదవ తరగతి కోదాడలోని ఎస్ఆర్ఎం విద్యాసంస్థలో అభ్యసించారు. మార్కులు సాధించిన విద్యార్థికి తల్లితండ్రులు రంగాచార్యులు, చైతన్య కమల కుమారి, అమ్మమ్మ తాతయ్య కళాశాల సిబ్బంది అభినందించారు...

## యంయస్ విద్యార్థుల ప్రభంజనం




**కోదాడ ఏప్రిల్ 23 (సాక్ష్యం)** మంగళవారం ప్రకటించిన ఇంటర్ ఫలితాల్లో యం యస్ విద్యార్థులు ప్రభంజనం సృష్టించారు. పెండెం స్వాతిక్ ఎంపీసీ విభాగంలో 1000 మార్కులకు గాను 957 మార్కులు సాధించారు. రేగండ్ల రోహిణి 1000 మార్కులకు గాను 963, నిహారిక 961 ఎం పి హెచ్ డబ్ల్యు ద్వితీయ సంవత్సరంలో ఫలితాలు సాధించారు. ద్వితీయ సంవత్సరంలో ఇదేవిధంగా ఎస్కే అయోష 500 మార్కులకు గాను 486 మార్కులు ఎం పి హెచ్ డబ్ల్యు కోర్సు ద్వారా మార్పులు సాధించినట్లు ప్రిన్సిపాల్ ప్రసాద్ తెలిపారు. అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులను కళాశాల సీఈవో ఎస్-ఎస్ రావు, చైర్మన్ పందిరి నాగిరెడ్డిలు అభినందించారు.

## 30న అప్పన్న నిజరూప దర్శనం

### నేటినుంచి టిక్కెట్ల విక్రయం

**విశాఖపట్టణం,ఏప్రిల్23(సాక్ష్యం):** అప్పన్న నిజరూప దర్శనం కోసం భక్తులు ఏటా ఎదురు చూస్తుంటారు. ఇప్పుడా సమయం రానేవచ్చిం. సింహాచలం క్షేత్రంలో ఈ నెల 30న అప్పన్నస్వామి నిజరూప దర్శనం, చందనోత్సవాన్ని అత్యంత వైభవంగా నిర్వహించేందుకు భారీగా ఏర్పాట్లు చేస్తున్నారు. ఇందులోభాగంగా సింహగిరిపై అప్పన్నస్వామి నిజరూపదర్శనానికి టికెట్ల విక్రయాలు గురువారం నుంచి ప్రారంభమవు తాయని దేవస్థానం ఈవో కె. సుబ్బారావు వెల్లడించారు. దేవస్థానం నిర్దేశిరచిన ప్రాంతాలతో పాటు- ఆన్లైన్లో ఈ నెల 29వ తేదీ వరకు రూ.300, రూ.1000 టికెట్లు భక్తులకు అందుబాటులో ఉంటాయన్నారు. 29వ తేదీ తర్వాత ఎలాంటి విక్రయాలు జరగవని స్పష్టం చేశారు. చందనోత్సవం రోజు కూడా టికెట్లు- విక్రయం జరగదన్నారు. భక్తుల కోసం ఉచిత దర్శనాల క్యూలైన్ ఏర్పాటు చేసినట్లు ఈవో తెలిపారు. సింహగిరిపై పాత పీఆర్వో కార్యాలయం వద్ద ఉదయం 7గంటల నుంచి రాత్రి 7గంటల వరకు..టిక్కెట్ల విక్రయం జరుగుతం. సింహాచలంలోని యూనియన్ బ్యాంకు, స్టేట్ బ్యాంకు శాఖల్లో ఉదయం 9గంటల నుంచి రాత్రి 7గంటల వరకు..ఉంటుంది. అక్కయ్యపాలెం, మహారాణిపేట యూనియన్ బ్యాంకు శాఖలు, బిర్లా కూడలి, సాలిగ్రామపురంలోని స్టేట్ బ్యాంక్ శాఖల్లో పనివేళల్లో టికెట్లు- తీసుకోవచ్చు.

## పోలీస్ కస్టడీకి గోరంట్ల మాధవ్

### నల్లపాడు పోలీస్ స్టేషన్కు తరలింపు

**గుంటూరు,ఏప్రిల్ 23(సాక్ష్యం):**వైసీపీ నేత, మాజీ ఎంపీ గోరంట్ల మాధవ్ పోలీసుల విచారణ మొదలయ్యిం. పోలీసుల అదుపులో ఉన్న టీడీపీ నేత చేబ్రోలు కిరణ్ పై దాడికి ప్రయత్నించిన ఘటనలో గోరంట్ల మాధవ్ పై కేసు నమోదయ్యిం. ఈ కేసు విచారణలో భాగంగా ఐదు రోజుల పోలీస్ కస్టడీకి ఇవ్వాలంటూ నగరంపాలెం పోలీసులు కోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. రెండు రోజులు పోలీసుల కస్టడీకి కోర్టు అనుమతించింది. దీంతో రాజమండ్రి సెంట్రల్ జైలులో ఉన్న గోరంట్ల మాధవ్ను అక్కడనుంచి గుంటూరుకు తీసుకొచ్చారు. గుంటూరు ప్రభుత్వాసుపత్రిలో వైద్య పరీక్షల అనంతరం విచారణ కోసం నల్లపాడు పోలీస్ స్టేషన్ కు తరలించారు. కిరణ్ పై దాడికి ప్రయత్నించిన ఘటనకు సంబంధించి పూర్తిస్థాయిలో విచారించనున్నారు. గుంటూరు ప్రభుత్వాసుపత్రిలో వైద్య పరీక్షల అనంతరం విచారణ కోసం నల్లపాడు పోలీస్ స్టేషన్ కు తరలించారు. కిరణ్ పై దాడికి ప్రయత్నించిన ఘటనకు సంబంధించి పూర్తిస్థాయిలో విచారించనున్నారు. కిరణ్ పోలీసు వాహనంలో వస్తున్న విషయం ఎవరైనా మాధవ్ కు సమాచారం ఇచ్చారా... కిరణ్ పైదాడి ప్రయత్నం వెనుక ఎవరి ప్రమేయం అయినా ఉందా అన్న కోణంలో పోలీసులు గోరంట్ల మాధవ్ ను విచారించనున్నారు. ఈ రోజు, రేపు గోరంట్ల మాధవ్ ను పోలీసులు విచారించనున్నారు.



# కారణాలు గుర్తించాలి!

అభిమన్యుని వాళ్ల అమ్మానాన్న స్కూల్ మారుస్తామనుకుంటే ససేమిరా అంటూ గొడవ పెడుతున్నాడు. అలాగే తండ్రి ఉద్యోగరీత్యా ట్రాన్స్‌ఫర్ అయినప్పుడు అక్కడి కొత్త స్కూల్‌కి వెళ్లనంటూ పదేళ్ల రమ్య పేచీ మొదలుపెట్టింది.అభిమన్యుని వాళ్ల అమ్మానాన్న స్కూల్ మారుస్తామనుకుంటే ససేమిరా అంటూ గొడవ పెడుతున్నాడు. అలాగే తండ్రి ఉద్యోగరీత్యా ట్రాన్స్‌ఫర్ అయినప్పుడు అక్కడి కొత్త స్కూల్‌కి వెళ్లనంటూ పదేళ్ల రమ్య పేచీ మొదలుపెట్టింది. మెరుగైన విద్య లేదా ప్రాంతాలు మారేటప్పుడు కొందరు పిల్లలు ఇలా బడి విషయంలో అయిష్టత చూపించడానికి కారణాలు అనేకం అంటున్నారు నిపుణులు.

అప్పటివరకు అలవాటైన ఉపాధ్యాయులు, వాతావరణం, స్నేహితులను వదిలి వెళ్లడమంటే పిల్లల్లో తెలియని బాధ మొదలవుతుంది. కొత్త బడి, అక్కడి వాతావరణంవంటివి ఎలా ఉంటాయో అనే సందేహం వాళ్లలో భయాన్ని కలిగిస్తుంది. దీంతో అక్కడ చేరడానికి తీవ్ర అనాసక్తి ప్రదర్శిస్తారు. వెళ్లం అంటూ మారాం చేస్తారు. ఆ తర్వాత కూడా కొత్త స్కూల్‌కి వెళ్లాల్సి వచ్చిందంటే వాళ్లలో ఒత్తిడి మొదలవుతుంది. అంతేకాదు, గతంలో స్కూల్ మారినప్పుడు తోటిపిల్లలు చేసిన ర్యాగింగ్, కొత్త టీచర్స్ పెట్టిన పరీక్షలువంటివన్నీ గుర్తొస్తాయి. ఈ ఇబ్బందులు తిరిగి ఎదురవుతాయని ఆందోళనకు లోనవుతారు. అలాగే తన పాత స్నేహితులను మిస్ చేయడం, అటువంటివాళ్లు కొత్త ప్రాంతంలో ఉండరేమో అనుకుంటూ నిరాశపడతారు. ఇవన్నీ వాళ్లను సోషల్ యాంగ్జైటీకి గురయ్యేలా చేస్తాయి. ఇది వాళ్లను చదువులో వెనకబడేలా చేయడమే కాదు, శారీరకంగా, మానసికంగా తీవ్ర అనారోగ్యానికి లోనవడానికీ కారణమవుతుంది.

**అవగాహనతో...**

పిల్లలెందుకు కొత్త స్కూల్ అంటే అయిష్టత చూపిస్తున్నారని పెద్దవాళ్లు ఆలోచించాలి. వాళ్ల భావోద్వేగాలను అర్థం చేసుకోవాలి. సమస్య ఏంటో చెప్పమని పూర్తిగా వినాలి. ఆ తర్వాత కొత్త ప్రాంతానికి వెళ్లాల్సిన ఆవశ్యకతను అర్థమయ్యేలా చెప్పాలి. మెరుగైన విద్య కోసం లేదా ఉద్యోగరీత్యా ప్రాంతం మారాల్సి వస్తోందన్న విషయాన్ని వివరించాలి. అంతేకాదు, ఇష్టం లేకుండా పిల్లలను కొత్త స్కూల్‌కు బలవంతంగా తీసుకెళ్లకుండా, దానికన్నా ముందు ఆ బడిపై అవగాహన కలిగించాలి. అక్కడి వాతావరణాన్ని అలవాటు చేయడానికి ప్రయత్నించాలి. ఉపాధ్యాయులను కలిసి మాట్లాడి వాళ్ల గురించి పిల్లలకు చెప్పాలి. కొత్తప్రాంతంలోనూ మంచి స్నేహితులను సంపాదించుకోవచ్చనే ధైర్యాన్నివ్వాలి. దీంతో వాళ్లలో ఆసక్తి కలగడం మొదలవుతుంది. అలాగే పాత స్నేహితులను మరవకుండా కమ్యూనికేట్ చేయించడం మంచిది. అంతేకాదు, స్కూల్‌లో చేరిన తరువాత కూడా ఆ వాతావరణంలో పిల్లలు యిమిడిపోయారా లేదా అనేది చెక్ చేసుకుంటూ ఉంటే చాలు.



# ఇలా నిద్రపోతే మొటిమలొస్తాయట!



**నిద్రలేమి ఆరోగ్యాన్నే కాదు.. అందాన్నీ దెబ్బతీస్తుంది. ముఖ్యంగా చర్మంలో సీబమ్ ఉత్పత్తి పెరిగి.. మొటిమలకు కారణమవుతుంటుంది. అయితే ఇలా సరిగ్గా నిద్రపోకపోవడం వల్లే కాదు.. నిద్ర విషయంలో మనం చేసే కొన్ని పొరపాట్ల వల్ల కూడా మొటిమలొచ్చే అవకాశాలు ఎక్కువంటున్నారు నిపుణులు. అవేంటో తెలుసుకుందాం రండి..**

నిద్రలేమి ఆరోగ్యాన్నే కాదు.. అందాన్నీ దెబ్బతీస్తుంది. ముఖ్యంగా చర్మంలో సీబమ్ ఉత్పత్తి పెరిగి.. మొటిమలకు కారణమవుతుంటుంది. అయితే ఇలా సరిగ్గా నిద్రపోకపోవడం వల్లే కాదు.. నిద్ర విషయంలో మనం చేసే కొన్ని పొరపాట్ల వల్ల కూడా మొటిమలొచ్చే అవకాశాలు ఎక్కువంటున్నారు నిపుణులు. అవేంటో తెలుసుకుందాం రండి..

**వాటిని మారుస్తున్నారా?**

దిండు కవర్లను ఎప్పటికప్పుడు మార్చే విషయంలో చాలామంది నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుంటారు. కానీ ఈ నిర్లక్ష్యమే మొటిమలు రావడానికి ప్రధాన కారణమవుతుందంటున్నారు నిపుణులు. సాధారణంగా మన చర్మం విడుదల చేసే నూనెలు, చెమట, బ్యాక్టీరియాతో పాటు మృతకణాలూ దిండు పైకి చేరతాయి. రోజూ ఈ ప్రక్రియ జరుగుతుంటుంది. ఇక ఇదే దిండును రోజుల తరబడి ఉపయోగించడం వల్ల అవి చర్మ రంధ్రాల్లోకి చేరి.. వాటిని మూసేస్తాయి. ఫలితంగా మొటిమలొస్తాయి. ఇలా జరగకుండా ఉండాలంటే.. వారానికోసారి తప్పకుండా దిండు కవర్లను మార్చడం, దిండ్లను వాక్యూమ్ క్లీనర్‌తో శుభ్రం చేయడం, సిల్క్ బెడ్‌షీట్లు, దిండు కవర్లను ఉపయోగించడం.. తప్పనిసరి! అలాగే ఒకరు ఉపయోగించిన దిండ్లు మరొకరు వాడకుండా జాగ్రత్తపడడమూ ముఖ్యమే. ఫలితంగా మొటిమల సమస్యకు దూరంగా ఉండచ్చంటున్నారు నిపుణులు.

**మేకప్ తొలగించుకోకపోయినా..!**

నిద్రించే సమయంలో శరీరంలో ఒత్తిడి హార్మోన్ కార్టిసాల్ స్థాయులు పూర్తిగా పడిపోతాయి. తద్వారా చర్మంలో ఎక్కువ కొలాజెన్ ఉత్పత్తై.. చర్మాన్ని రిపేర్ చేస్తుంది. ఫలితంగా సౌందర్యం ఇనుమడిస్తుంది. అయితే ఈ ప్రక్రియ విజయవంతంగా పూర్తి కావాలంటే.. నిద్రపోయే ముందు చర్మంపై ఎలాంటి మేకప్ ఉత్పత్తులు లేకుండా, క్రీమ్‌లు వాడకుండా ఉండడం మంచిదంటున్నారు నిపుణులు. కొంతమంది ఓపిక లేదనో, నిర్లక్ష్యంతోనో.. మేకప్ తొలగించకుండా లేదంటే పైపైన తొలగించుకొని నిద్రపోతారు. ఫలితంగా చర్మ రంధ్రాల్లో మేకప్ అవశేషాలు ఉండిపోయి.. మూసుకుపోతాయి. తద్వారా మొటిమలొస్తాయి. కాబట్టి ఈ సమస్య రాకుండా ఉండాలంటే.. మేకప్ పూర్తిగా తొలగించుకున్నాకే నిద్రపోవాలంటున్నారు నిపుణులు. అప్పుడే చర్మానికి రక్తప్రసరణ కూడా మెరుగై.. మేను కాంతివంతంగా మారుతుందంటున్నారు.

**జుట్టుకు దట్టంగా నూనె!**

కొంతమంది ఉదయాన్నే తలస్నానం చేయచ్చన్న ఉద్దేశంతో.. రాత్రి పడుకునే ముందే జుట్టుకు నూనె పెడుతుంటారు. అయితే ఈ అలవాటు క్రమంగా మొటిమలకు దారితీస్తుందంటున్నారు నిపుణులు. అదెలాగంటే.. కుదుళ్లలోని జిడ్డుదనం పరోక్షంగా ముఖ చర్మంపై సీబమ్ ఉత్పత్తిని పెంచుతుంది. ఇలా అవసరానికి మించి ఎక్కువ నూనెలు ఉత్పత్తవడం వల్ల ముఖంపై మొటిమలొస్తాయి. కాబట్టి పడుకునే ముందు ఈ అలవాటును మానుకోమంటున్నారు నిపుణులు. దీనికి ప్రత్యామ్నాయంగా.. తలస్నానం చేయడానికి రెండు గంటల ముందు జుట్టుకు నూనె పట్టించి.. ఆపై గాఢత తక్కువగా ఉండే షాంపూతో తలస్నానం చేయడం మంచిదంటున్నారు. ఫలితంగా మొటిమల ముప్పు తప్పుతుందంటున్నారు.

**వాతావరణమూ ముఖ్యమే!**

కొంతమందికి బెడ్‌రూమ్‌లో వాతావరణం వెచ్చగా ఉంటే నిద్ర పడుతుంది.. మరికొందరు ఏ కాలమైనా ఏసీ వేసుకొని పడుకుంటారు. నిజానికి నిద్రించే సమయంలో పడకగది వాతావరణం కూడా మొటిమలకు కారణమవుతుందంటున్నారు నిపుణులు. గాల్లో తేమ ఎక్కువగా ఉండడం, గదిలో ఉష్ణోగ్రత పెరిగిపోవడం వల్ల.. చర్మం ఎక్కువ సీబమ్‌ను ఉత్పత్తి చేస్తుంది. ఫలితంగా జిడ్డుదనం పెరిగిపోయి మొటిమలొస్తాయి. అదే చల్లటి వాతావరణం ఉంటే.. చర్మం పొడిబారిపోతుంది. ఫలితంగా చర్మాన్ని తేమగా మార్చుకోవడానికి ఎక్కువ క్రీమ్‌లు, మాయిశ్చరైజర్లు రాసుకోవాల్సి వస్తుంది. దీనివల్ల కూడా చర్మం జిడ్డుగా మారి మొటిమల సమస్య వేధిస్తుంది. కాబట్టి పడకగదిలోని వాతావరణం మరీ వేడిగా, మరీ చల్లగా లేకుండా చూసుకోవాలి. అలాగే ఏసీలు, హ్యూమిడిఫైయర్ల వినియోగం ఎంత తగ్గిస్తే అంత మంచిదంటున్నారు.నిపుణులు.వీటితో పాటు రాత్రి పడుకునే ముందు కాఫీ/టీ వంటివి తాగకపోవడం; చక్కెర ఎక్కువగా ఉండే పదార్థాలు తీసుకోకపోవడం, నిపుణుల సలహా మేరకు కొన్ని రకాల నైట్ క్రీమ్‌లు వాడడం.. ఇలాంటి అలవాట్ల వల్ల కూడా మొటిమలకు దూరంగా ఉండచ్చంటున్నారు నిపుణులు.

# పిల్లల పెంపకంలో.. ఏనుగుల్ని చూసి నేర్చుకోవాలట..!



ఎంతసేపూ చదువులు, మార్కులు అంటూ పిల్లలపై ఒత్తిడి తెస్తారే కానీ.. వాళ్ల భావోద్వేగాల్ని చాలామంది పేరెంట్స్ అర్థం చేసుకోరు. ఇది వారిలో ఒక రకమైన భయాన్ని, అభద్రతా భావాన్ని రేకెత్తిస్తుంది. దీనివల్ల తల్లిదండ్రులు-పిల్లలకు మధ్య కమ్యూనికేషన్ లోపించి.. తమకున్న సమస్యల్ని, ఇబ్బందుల్నీ పేరెంట్స్‌తో పంచుకోలేకపోతారు.ఎంతసేపూ చదువులు, మార్కులు అంటూ పిల్లలపై ఒత్తిడి తెస్తారే కానీ.. వాళ్ల భావోద్వేగాల్ని చాలామంది పేరెంట్స్ అర్థం చేసుకోరు. ఇది వారిలో ఒక రకమైన భయాన్ని, అభద్రతా భావాన్ని రేకెత్తిస్తుంది. దీనివల్ల తల్లిదండ్రులు-పిల్లలకు మధ్య కమ్యూనికేషన్ లోపించి.. తమకున్న సమస్యల్ని, ఇబ్బందుల్నీ పేరెంట్స్‌తో పంచుకోలేకపోతారు. ఇది పిల్లల ఎదుగుదలపై ప్రతికూల ప్రభావం చూపుతుందంటున్నారు నిపుణులు. కాబట్టి పిల్లల మార్కులు, ఆటల్లో పెర్ఫార్మెన్స్ ఎలా ఉన్నా.. వారికి తామున్నామన్న భరోసా కల్పించడం, ఎమోషనల్‌గా దగ్గరవడం ముఖ్యమంటున్నారు. దీన్నే 'ఎలిఫెంట్ పేరెంటింగ్' అంటారు. మరి, దీనివల్ల పిల్లలకు కలిగే ప్రయోజనాలేంటో తెలుసుకుందాం రండి..

పిల్లల పెంపకంలో ఒక్కొక్కరిదీ ఒక్కో స్టైల్. కొంతమంది తల్లిదండ్రులు తమ పిల్లల్ని అతి గారాబం చేస్తే.. మరికొందరు తమ పిల్లలే చదువులో ముందుండాలనుకుంటారు.. ఇంకొందరిని ఆటల్లో ప్రోత్సహిస్తుంటారు. అయితే వీటన్నింటి కంటే పిల్లలకు తమ తల్లిదండ్రులు ఎమోషనల్‌గా దగ్గరవడం ముఖ్యమంటున్నారు. వారి భావోద్వేగాల్ని అర్థం చేసుకొని దానికి తగ్గట్లు నడుచు కుంటే.. ఇద్దరి మధ్య అనుబంధం దృఢమవడంతో పాటు.. పిల్లలూ మంచి వ్యక్తులుగా ఎదుగుతారంటున్నారు. ఇందుకు 'ఎలిఫెంట్ పేరెంటింగ్'నే ఉదహరిస్తున్నారు.

**పిల్లలకు తోడూ-నీడగా!**

ఏనుగుల్ని పరిశీలిస్తే.. అవి వాటి పిల్లల్ని ఎంతో ముద్దు చేస్తాయి. ఎప్పుడూ వాటికి దగ్గరగా ఉంటూనే వాటిని సంరక్షిస్తుంటాయి. ఇలా పిల్లల్ని మన రక్షణ వలయంలో ఉంచుకోవడం వల్ల వారిలో ఒక రకమైన ధైర్యం అలవడుతుంది. దీనివల్ల జీవితంలో ఎలాంటి ఆపద వచ్చినా వారు ధైర్యంగా ఎదుర్కోగలుగుతారంటున్నారు నిపుణులు.

గున్న ఏనుగు తన తల్లితోనే కాదు.. ఇతర ఏనుగులతోనూ ప్రేమగా ఉంటుంది. ఇందుకు ఆ పిల్ల ఏనుగు తల్లే కారణం. ఎందుకంటే తల్లి ఏనుగు చిన్న వయసు నుంచే తన పిల్లల్ని ఇతర ఏనుగులతో కలిసిపోయేలా ప్రోత్సహిస్తుందట! ఇలా మనమూ మన పిల్లల్ని.. మన బంధువులు, స్నేహితులతో కలుపుగోలుగా ఉండడం నేర్పితే.. వారిలో సామాజిక నైపుణ్యాలు అలవడతాయంటున్నారు. ఇది నలుగురిలోనూ దూసుకుపోయే శక్తిని వారికి అందిస్తుందంటున్నారు.

చిన్నారుల ఎదుగుదలలో తల్లిదండ్రులే కాదు.. వాళ్ల గ్రాండ్‌పేరెంట్స్ పాత్ర కూడా కీలకమే! కాబట్టి ఎలాగైతే పిల్ల ఏనుగులు వాళ్ల కుటుంబంతో గడిపే అవకాశం వాటి తల్లులు తమకు ఇస్తాయో.. అలాగే మన పిల్లల్ని వాళ్ల అమ్మమ్మ, నానమ్మ, తాతయ్య, అత్తలు, మామలు, ఇతర కుటుంబ సభ్యులతో గడిపేలా ప్రోత్సహించాలంటున్నారు నిపుణులు. దీనివల్ల అనుబంధాల విలువేంటో చిన్నారులు తెలుసుకోగలరని చెబుతున్నారు.

ఏనుగులు తమ తోటి జంతువులు చేసే పనుల్ని సునిశితంగా పరిశీలిస్తాయట! ఈ క్రమంలోనే పిల్ల ఏనుగులు చాలా విషయాలు నేర్చుకుంటాయట! కాబట్టి తల్లిదండ్రులు తమ పిల్లలకు ఇలాంటి అలవాటును అలవర్చాలంటున్నారు నిపుణులు. ఎప్పుడూ మొబైల్స్‌తో గడపడం కాకుండా.. పుస్తకాలు చదవడం, ఇతర మంచి పనుల్ని తాము చేస్తూ.. పిల్లలూ చేసేలా ప్రోత్సహించాలంటున్నారు. ఫలితంగా పిల్లలకు మంచి నడవడిక అలవడుతుంది.

ఏనుగులు ఎంత ఓపిగ్గా, ప్రశాంతంగా ఉంటాయో మనం చూస్తుంటాం. తల్లి ఏనుగులోని ఈ లక్షణాల్నే పిల్ల ఏనుగులూ పుణికిపుచ్చుకుంటాయి. ఇదే విధంగా పేరెంట్స్ కూడా ప్రశాంతంగా ఉంటూ, పిల్లలు చెప్పేది ఓపిగ్గా వింటూ.. వారి సమస్యలు తీర్చాలి. అప్పుడే వాళ్లూ ఏదీ దాచుకోకుండా పంచుకోగలుగుతారు. ఈ పారదర్శకత పేరెంట్స్‌కి-పిల్లలకు మధ్య అనుబంధాన్ని పెంచుతుంది. అలాగే ఓపిక, ప్రశాంతత.. పిల్లలూ భవిష్యత్తులో మంచి నిర్ణయాలు తీసుకునేందుకు సహకరిస్తాయి.

ఏదైనా జంతువు ఒక్క ఏనుగు మీద దాడి చేస్తే.. అన్ని ఏనుగులు గుమిగూడి ప్రతిదాడి చేయడం కొన్ని వీడియోల్లో చూస్తుంటాం. ఇలా కుటుంబంలోనూ అందరూ సమష్టిగా ఉండడం వల్ల ఎలాంటి ఆపదనైనా కలిసికట్టుగా ఎదుర్కోవచ్చని పిల్లలకు అర్థమవుతుంది. కాబట్టి పిల్లల ముందు భార్యాభర్తలిద్దరూ కీచులాడుకోవడం కాకుండా.. స్నేహితుల్లా మెలగాలి. దీనివల్ల వారూ పెద్దయ్యాక వారి భాగస్వామితో ప్రేమగా ఉండగలుగుతారు.

**అతి వద్దు!**

అయితే ఏనుగుల్ని చూసి నేర్చుకోమన్నారు కదా అని.. ఎప్పుడూ పిల్లల వెంటే ఉంటూ వారిని అతి గారాబం చేయడం, ప్రతి విషయంలో వారిని అదుపు చేసి వారి స్వేచ్ఛను హరించడం, ఆసక్తి ఉన్న అంశాల్లో ప్రోత్సహించకపోవడం.. వంటి పొరపాట్లు అస్సలు చేయకూడదంటున్నారు నిపుణులు. దీనివల్ల వాళ్లు మరీ సున్నిత మనస్కులుగా తయారయ్యే అవకాశాలూ ఉన్నాయంటున్నారు. కాబట్టి మనం నేర్పే ఏ విషయమైనా వారిలో అభద్రతను తొలగించి.. ధైర్యంగా ముందుకు సాగేలా ఉండాలంటున్నారు.

# నేలపైనే కూర్చొని తినాలట!





**ఈరోజుల్లో నేల మీద కూర్చొని భోజనం చేసేవారు చాలా తక్కువమందే! ఎందుకంటే ప్రతి ఇంట్లోనూ డైనింగ్ టేబుల్ ఓ భాగమైపోయింది. కానీ దీని కంటే నేలపై కూర్చొని తినడమే ఆరోగ్యకరం అంటున్నారు నిపుణులు. కాళ్లు ముడుచుకొని నేల మీద కూర్చోవడం వల్ల ఆరోగ్యపరంగా పలు ప్రయోజనాలు చేకూరతాయని చెబుతున్నారు.ఈరోజుల్లో నేల మీద కూర్చొని భోజనం చేసేవారు చాలా తక్కువమందే! ఎందుకంటే ప్రతి ఇంట్లోనూ డైనింగ్ టేబుల్ ఓ భాగమైపోయింది. కానీ దీని కంటే నేలపై కూర్చొని తినడమే ఆరోగ్యకరం అంటున్నారు నిపుణులు. కాళ్లు ముడుచుకొని నేల మీద కూర్చోవడం వల్ల ఆరోగ్యపరంగా పలు ప్రయోజనాలు చేకూరతాయని చెబుతున్నారు. అవేంటో తెలుసుకుందాం రండి..**

**కండరాలు దృఢంగా!**

నేల మీద కూర్చొని తినడం చాలా సౌకర్యంగా ఉంటుంది. అలాగే దీనివల్ల పొట్ట చుట్టూ ఉండే కండరాల్లో నొప్పి ఉంటే తొలగిపోతుంది. ఇలా రోజూ కింద కూర్చొని తినడం అలవాటు చేసుకుంటే కండరాల్లో కదలిక పెరిగి అవి ఫ్లెక్సిబుల్‌గా, దృఢంగా మారతాయి. అలాగే ఈ భంగిమ వివిధ రకాల శారీరక నొప్పుల నుంచి కూడా ఉపశమనం కలిగిస్తుందంటున్నారు నిపుణులు.

**జీర్ణక్రియ సాఫీగా..**

కింద కూర్చొని నేలపై ప్లేట్ పెట్టుకుని తినడం వల్ల జీర్ణక్రియ సాఫీగా సాగుతుందంటున్నారు నిపుణులు. ఈ ప్రక్రియలో భోజనం నోట్లో పెట్టుకోవడానికి ముందుకు వంగడం, తిరిగి వెనక్కి రావడం.. ఇలా వెంటవెంటనే చేసే భంగిమల వల్ల ఆహారం జీర్ణం కావడానికి అవసరమైన ఆమ్లాలు శరీరంలో ఉత్పత్తవుతాయట. తద్వారా జీర్ణ సంబంధిత సమస్యలు రాకుండా జాగ్రత్తపడచ్చు. అలాగే శరీరానికి కావాల్సిన శక్తి కూడా అందుతుంది.

**బరువు తగ్గచ్చు..**

నేలమీద కూర్చొని భోంచేయడం వల్ల బరువు కూడా తగ్గచ్చుట! అదెలాగంటే.. సాధారణంగా మనకు సరిపోయేంత తిన్నామా? లేదా? అనే విషయం తెలియడానికి పొట్ట నుంచి మెదడుకు సిగ్నల్స్ అందించే నాడి ఒకటి ఉంటుంది. డైనింగ్ టేబుల్‌పై తినడం కంటే కింద కూర్చొని తినడం వల్ల ఈ నాడి మరింత సమర్థంగా పనిచేస్తుందట! కాబట్టి మనకు సరిపోయేంత ఆహారం మాత్రమే తీసుకుంటాం.. ఫలితంగా బరువును అదుపులో ఉంచుకోవచ్చని నిపుణులు చెబుతున్నారు.

**బంధాలు పటిష్టం..**

ఒకసారి మీ కుటుంబ సభ్యులందరితో కలిసి హాయిగా కింద కూర్చొని తినండి.. మనసుకు ఎంత ప్రశాంతంగా ఉంటుందో మీకే అర్థమవుతుంది. ఇది పరోక్షంగా అనుబంధాల్నీ పెంచుతుందని నిపుణులు చెబుతున్నారు.అయితే నడుమునొప్పి, కీళ్ల నొప్పులు ఉన్న వారు మాత్రం.. వైద్యుల సలహా, తమ సౌకర్యం మేరకు ఎక్కడ కంఫర్ట్‌గా ఉంటే అక్కడ కూర్చొని తినడం మేలు!

# ఎస్ఆర్‌హెచ్‌పై ముంబై ఘన విజయం



## కొనసాగుతున్న సన్‌రైజర్స్ పరాజయాల పరంపర
## హైదరాబాద్ 7 వికెట్ల తేడాతో ఓటమి



ఐపీఎల్‌లో ఐదుసార్లు ఛాంపియన్ అయిన ముంబై ఇండియన్స్ విజయాలతో దూసుకుపోతోంది. మరోవైపు సన్‌రైజర్స్ హైదరాబాద్ పరాజయాల పరంపర అలాగే కొనసాగుతోంది. ఇవాళ ఉప్పల్ లోని రాజీవ్ గాంధీ స్టేడియం వేదికగా జరిగిన మ్యాచ్ లో హైదరాబాద్ 7 వికెట్ల తేడాతో ఓటమి పాలైంది. 144 పరుగుల లక్ష్యంతో బ్యాటింగ్ ఆరంభించిన ముంబై ఇండియన్స్ 15.4 ఓవర్లలో 3 వికెట్లు కోల్పోయి లక్ష్యాన్ని పూర్తి చేసింది. రోహిత్ శర్మ 46 బంతుల్లోనే 70 పరుగులతో అద్భుతంగా ఆడాడు. సూర్యకుమార్ యాదవ్ 19 బంతుల్లోనే 40 పరుగులు చేశాడు. ఈ సీజన్ లో తొలి రెండు మ్యాచ్ ల్లో ఓడిపోయిన ముంబై జట్టు పాయింట్ల పట్టికలో చివరి స్థానంలో నిలిచి ఇప్పుడు మళ్లీ మూడో స్థానానికి చేరుకుంది. మొదట బ్యాటింగ్ చేసిన హైదరాబాద్ జట్టు 8 వికెట్లకు 143 పరుగులు మాత్రమే చేయగలిగింది. ముంబై జట్టు 16వ ఓవర్లో కేవలం మూడు వికెట్లు మాత్రమే కోల్పోయి మ్యాచ్ గెలిచింది. 8 మ్యాచ్‌ల్లో హైదరాబాద్‌కు ఇది ఆరో ఓటమి. హెన్రిచ్ క్లాసెన్ 44 బంతుల్లో 71 పరుగులు, అభినవ్ మనోహర్ 43 పరుగులు సన్‌రైజర్స్ హైదరాబాద్ ఈ స్కోరును చేరుకోవడానికి సహాయపడ్డారు. సన్‌రైజర్స్ జట్టు తొలి ఇన్నింగ్స్‌లో 35 పరుగులకే ఐదు వికెట్లు కోల్పోయి దారుణంగా ఆడింది. దీని తర్వాత క్లాసెన్ ఇన్నింగ్స్ బాధ్యతను స్వీకరించాడు. క్లాసెన్ తన ఇన్నింగ్స్‌లో తొమ్మిది ఫోర్లు, రెండు సిక్సర్లు బాదాడు. హెన్రిచ్ క్లాసెన్ ఇంపాక్ట్ ప్లేయర్ గా వచ్చిన అభినవ్ మనోహర్ తో కలిసి 99 పరుగుల భాగస్వామ్యాన్ని పంచుకున్నాడు. అభినవ్ 37 బంతుల్లో రెండు ఫోర్లు, మూడు సిక్సర్లతో 43 పరుగులు చేశాడు. ట్రెంట్ బౌల్ట్ 4 ఓవర్లలో 26 పరుగులకు 4 వికెట్లు పడగొట్టగా, దీపక్ చాహర్ 4 ఓవర్లలో 12 పరుగులకు 2 వికెట్లు పడగొట్టాడు. సన్‌రైజర్స్ టాప్ ఆర్డర్ బ్యాట్స్‌మెన్ పూర్తిగా విఫలమయ్యారు. ఇషాన్ కిషన్ (1) బ్యాట్‌ను తాకకపోయినా, బంతి వికెట్ కీపర్ చేతుల్లోకి వెళ్లినా మైదానం విడిచి వెళ్లాలని నిర్ణయించుకున్నాడు. దీపక్ చాహర్ వేసిన బంతి లెగ్ సైడ్ వెలుపలికి వెళుతుండగా, అంపైర్ వైడ్ గా ప్రకటించాడు కానీ కిషన్ వెనక్కి వెళ్లడం చూసి,అంపైర్ తన వేలును పైకెత్తాడు. ట్రావిస్ హెడ్ (0) ట్రెంట్ బౌల్ట్ వేసిన బంతిని థర్డ్ మ్యాన్ దిశగా ఆడగా.. నమన్ ధీర్ క్యాచ్ తీసుకోవడంతో ఔటయ్యాడు. అభిషేక్ శర్మ (ఎనిమిది) సిక్స్ తో ఆరంభించాడు కానీ బౌల్ట్ బౌలింగ్ లో విఘ్నేష్ పుతూర్ కు క్యాచ్ ఇచ్చి ఔటయ్యాడు. ఇంతలో దీపక్ చాహర్ బౌలింగ్‌లో మిడ్-ఆన్‌లో మిచెల్ సాంట్నర్‌కు నితీష్ కుమార్ రెడ్డి క్యాచ్ ఇచ్చాడు. పవర్ ప్లేలో సన్‌రైజర్స్ 24 పరుగులకే నాలుగు వికెట్లు కోల్పోయింది. 144 పరుగుల సులభమైన లక్ష్యాన్ని ఛేదించే క్రమంలో ముంబై జట్టుకు ఆరంభం పేలవంగా ముగిసింది. ర్యాన్ రికెల్టన్ 8 బంతుల్లో 11 పరుగులు చేసి పెవిలియన్‌కు తిరిగి వచ్చాడు. కానీ దీని తర్వాత బ్యాటింగ్ కు వచ్చిన విల్ జాక్స్ రోహిత్ శర్మకు బాగా సపోర్ట్ చేశాడు. విల్ జాక్స్ 19 బంతుల్లో 22 పరుగులు చేశాడు. కానీ హిట్‌మ్యాన్‌తో కలిసి అతను 64 పరుగుల భాగస్వామ్యాన్ని నెలకొల్పాడు. రోహిత్ శర్మ అద్భుతమైన హాఫ్ సెంచరీ ఇన్నింగ్స్ ఆడాడు. తన %%-20 కెరీర్‌లో 12 వేల పరుగులు కూడా పూర్తి చేశాడు. రోహిత్ శర్మ 46 బంతుల్లో 70 పరుగులు చేశాడు. 8 ఫోర్లు కాకుండా, అతను 3 సిక్సర్లు కూడా కొట్టాడు. ముంబై 15.4 ఓవర్లలో 3 వికెట్లు కోల్పోయి లక్ష్యాన్ని చేరుకుంది. సన్ రైజర్స్ బౌలర్లలో జయదేవ్ ఉనద్కత్, జీషన్ అన్సారీ, ఎషాన్ మలింగ తలో వికెట్ తీశారు.

### ఏ దశలోనూ దూకుడుగా రాణించలేకపోయాం: కమిన్స్

మ్యాచ్ అనంతరం కెప్టెన్ పాట్ కమిన్స్ కూడా నిరాశ చెందాడు. భవిష్యత్ సన్నాహాల గురించి పాట్ కమిన్స్ మాట్లాడుతూ.. ఇప్పటివరకు పరిస్థితులు జట్టుకు అనుకూలంగా లేవని.. కానీ మిగిలిన మ్యాచ్‌లలో దాడి చేస్తామని అన్నారు. మ్యాచ్‌లో క్లాసెన్, అభినవ్ మనోహర్ అద్భుతమైన ప్రదర్శన కనబరిచారని కమిన్స్ ప్రశంసలు కురిపించాడు. టీ20 క్రికెట్ అనేది అనిశ్చితుల ఆట అని, దానిలో ఏదైనా జరగవచ్చని ఆయన అన్నారు. క్లాసెన్, అభినవ్ మాకు గౌరవప్రదమైన స్కోరును చేరుకోవడంలో బాగా రాణించారని కమిన్స్ అన్నాడు. మేము ఈ మ్యాచ్ లో ఏ దశలోనూ దూకుడుగా రాణించలేకపోయినట్లు ఒప్పుకున్నాడు. కొన్ని ప్రారంభ వికెట్లు కోల్పోయిన తర్వాత ఇన్నింగ్స్ ను నిర్వహించడానికి ఒక మార్గాన్ని కనుగొనాలని.. కానీ తాము అలా చేయలేకపోయామని కమిన్స్ చెప్పుకొచ్చాడు. కష్ట సమయాల్లో జట్టును నడిపించగల ఆటగాడు అవసరమని తెలిపాడు. మ్యాచ్ కు ముందు తాము పిచ్ గురించి మాట్లాడుకున్నామని.. ప్రతిసారి పిచ్ ను బాగా అర్థం చేసుకోవడం చాలా ముఖ్యమన్నాడు. మొదటి మ్యాచ్ లో 280 కంటే ఎక్కువ పరుగులు సాధించామని.. ఇప్పుడు అదే పిచ్ లో ఓడియామని పేర్కొన్నాడు. టీ20లో గెలుపు ఓటములు తేడా చాలా తక్కువ అని.. కాబట్టి మ్యాచ్ రోజున బాగా ఆడటం ముఖ్యమని అన్నాడు. ఇప్పుడు బయట కొన్ని మ్యాచ్ లు ఆడాలి.. కాబట్టి ప్రతి వికెట్ పరిస్థితిని అర్థం చేసుకోవడం చాలా ముఖ్యమన్నాడు. రాబోయే మ్యాచ్ లలో శక్తినంతా ఉపయోగించి ఆడతామన్నాడు. కొన్నింటిలో జాగ్రత్తగా వ్యూహాన్ని అవలంభిస్తామని చెప్పాడు.

# ప్లేఆఫ్స్ రేసులో ముందంజలో ఢిల్లీ

ఈ సీజన్‌లో అత్యంత విజయవంతమైన జట్టుగా ఢిల్లీ క్యాపిటల్స్ దూసుకెళ్తోంది. లక్నో సూపర్ జియాంట్స్‌ను చిత్తుగా ఓడించి మరో ఘన విజయాన్ని ఢిల్లీ ఖాతాలో వేసుకుని ప్లేఆఫ్స్ రేసులో ముందంజలో నిలిచింది. అంచనాలకు మించి రాణిస్తూ అత్యంత విజయవంతమైన జట్టుగా ఈ సీజన్‌లో గుర్తింపు పొందుతున్న ఢిల్లీ క్యాపిటల్స్ మరో విజయాన్ని ఖాతాలో వేసుకుంది. లక్నో సూపర్ జియాంట్స్‌ను ఢిల్లీ మట్టికరిపించింది. అతి తక్కువ స్కోర్ నమోదైన మ్యాచ్‌ను సునాయాసంగా ఢిల్లీ మ్యాచ్‌ను చేజిక్కించుకుంది. అభిషేక్ పరేల్, కేఎల్ రాహుల్ చక్కటి భాగస్వామ్యంతో ఢిల్లీకి కీలక విజయం దక్కింది. లక్నోను 13 బంతులు మిగిలి ఉండగానే 8 వికెట్ల తేడాతో ఢిల్లీ మ్యాచ్‌ను కైవసం చేసుకుంది. టాస్ ఓడి మొదట బ్యాటింగ్‌కు దిగిన లక్నో సూపర్ జియాంట్స్ అతికష్టంగా 159 పరుగులు చేసింది. అది కూడా ఆరు వికెట్ల నష్టానికి కావడం గమనార్హం. ఐడెన్ మర్‌క్రమ్, మిచెల్ మార్ష్ మినహా మిగతా బ్యాటర్లు భారీ తక్కువ పరుగులకు పరిమితం చేశారు. ముకేశ్ కుమార్ నాలుగు వికెట్లు తీసి ప్రత్యర్థిపై ప్రకోపం చూపాడు. చమీరా, మిచెల్ స్టార్క్ తలా ఒక్కో వికెట్ పడగొట్టారు. అతి తక్కువ లక్ష్యాన్ని ఢిల్లీ బ్యాటర్లు ఉఫ్ అని ఊదేశారు. 17.5 ఓవర్లకు 2 వికెట్లు మాత్రమే కోల్పోయి 161 పరుగులు సాధించింది. కరుణ్ నాయర్ 15 పరుగులకే పరిమితమవగా.. అభిషేక్ పరేల్, కేఎల్ రాహుల్ చక్కటి భాగస్వామ్యంతో జట్టుకు విజయాన్ని అందించారు. అభిషేక్ 36 బంతుల్లో 51 పరుగులు చేసి సత్తా చాటగా.. 42 బంతుల్లో 57 స్కోర్‌ను కేఎల్ రాహుల్ నమోదు చేశాడు. కెప్టెన్ అక్షర్ పటేల్ చక్కటి భాగస్వామ్యాన్ని రాహుల్‌తో నెలకొల్పుతూనే 34 పరుగులు చేసి జట్టుకు విజయాన్ని అందించాడు. భారీ స్కోర్ చేయలేక బ్యాటర్లు విఫలమవగా.. వికెట్లు తీయలేక లక్నో సూపర్ జియాంట్స్ బౌలర్లు తుస్సుమనిపించారు. ఐడెన్ మర్‌క్రమ్ 2 వికెట్లు మాత్రమే తీసి సత్తా చాటాడు. ప్లేఆఫ్స్ దశకు సమయం ముంచుకొస్తుండడంతో జట్లు తమ ప్రదర్శనపై



స్కోర్ చేయలేకపోయారు. 33 బంతుల్లో 2 ఫోర్లు, మూడు సిక్సర్లతో మర్‌క్రమ్ 52 పరుగులు చేయగా.. 36 బంతుల్లో 45 పరుగులు మార్ష్ చేశాడు. ఆఖరులో ఆయూశ్ బదౌనీ 36 పరుగులతో రాణించడం కారణంగా జట్టు గౌరవప్రదమైన స్కోర్ చేసింది. పూరన్ (9), అబ్దుల్ సమద్ (2), డేవిడ్ మిల్లర్ (14) తక్కువ పరుగులకే ఔటవగా.. కెప్టెన్ రిషబ్ పంత్ డకౌట్ కావడం గమనార్హం. ఢిల్లీ బౌలర్లు లక్నో బ్యాటర్లను చెడుగుడు ఆడేసుకున్నారు. ఎవరూ కూడా భారీ ఇన్నింగ్స్ చేయడానికి బౌలర్లు అవకాశం ఇవ్వలేదు. చక్కటి బౌలింగ్‌తో ప్రత్యర్థిని భారీ వ్యూహాలు రచిస్తున్నారు. ఈ క్రమంలో ఢిల్లీ క్యాపిటల్స్ అదరగొడుతూ తాజా మ్యాచ్ విజయంతో ఆరు గెలుపులను ఖాతాలో వేసుకుంది. ఆడిన 8 మ్యాచుల్లో రెండు పరాజయం పొందింది. లక్నో సూపర్‌జియాంట్స్ మ్యాచ్‌లు తగ్గిపోతుండగా జట్టు మాత్రం ముందుకుపోనంటోంది. ఆడిన 9 మ్యాచ్‌ల్లో 4 ఓటములు పొందగా.. ఐదు విజయాలను అందుకుంది. తాజా మ్యాచ్‌లో ఓడిపోయినా కూడా తర్వాతి మ్యాచ్‌ల్లో అదరగొడతామని లక్నో ఆటగాళ్లు చెబుతుండగా.. మరికొన్ని విజయాలు తోడయితే లక్నోను ఎవరూ ఆపేతరం కాదు.

# పాకిస్థాన్‌తో మనం క్రికెట్ ఆడవద్దు

- ఇప్పుడే కాదు ఇంకెప్పటికీ వద్దు
- మాజీ క్రికెటర్ శ్రీవాత్సవ్ గోస్వామి
- పాకిస్థాన్ చర్యలపై మండిపాటు

జమ్మూకశ్మీర్ పహల్గాంలో జరిగిన ఉగ్రదాడితో దేశం ఉలిక్కిపడింది. ఉగ్రవాద చర్యపై యావత్ క్రీడా లోకం విచారం వ్యక్తం చేసింది. పలువురు టీమ్‌ఇండియా క్రికెటర్లు బాధితులకు సంతాపం ప్రకటించారు. ఈ నేపథ్యంలో మాజీ క్రికెటర్ శ్రీవాత్సవ్ గోస్వామి పాకిస్థాన్ చర్యలపై మండిపడ్డాడు. ఇక పాకిస్థాన్‌తో భారత్ క్రికెట్



సంబంధాలు తెంచుకోవాలని అన్నాడు. భవిష్యత్‌లో పాక్‌తో టీమ్‌ఇండియా క్రికెట్ ఆడకూడదని బీసీసీఐకి లేఖ రాశాడు. ఈ మేరకు సోషల్ మీడియాలో పోస్ట్ షేర్ చేశాడు. వాళ్లతో క్రికెట్‌కు నో చెప్పండి. పాకిస్థాన్‌తో మనం క్రికెట్ ఆడవద్దు. ఇప్పుడే కాదు ఇంకెప్పటికీ వద్దు. పాకిస్థాన్ ఆతిథ్యమిచ్చిన ఛాంపియన్స్ ట్రోఫీకి టీమ్‌ఇండియాను అక్కడకి పంపనందుకు కొందరు ఏదో ఏదో మాట్లాడారు. రాజకీయాల కంటే క్రీడలే ఎక్కువ అని అన్నారు. మరి ఇప్పుడు జరిగిందేంటి? ఇండియన్స్‌ను చంపడమే వాళ్లకు జాతీయ క్రీడ అయ్యింది. వాళ్లు అలాగే ఆడితే మనం కూడా అదే భాషలో సమాధానం చెప్పాలి. అంతేకానీ బ్యాట్‌లు, బంతులతో కాదు. సంకల్పం, సహనంతో సమాధానం చెప్పాలి"నాకు చాలా కోపంగా ఉంది. ఎంతో బాధపడుతున్నాను. కొన్నినెలల కిందట లెజెండ్స్ లీగ్ ఆడేందుకు నేను కశ్మీర్ వెళ్లాను. పాహల్గామ్‌ను కూడా సందర్శించాను. స్థానికులతో మాట్లాడాను. వాళ్లలో మళ్లీ చిగురించిన ఆశను చూశాను. అక్కడ శాంతి తిరిగివచ్చిందనిపించింది. కానీ ఇప్పుడు మళ్లీ రక్తపాతం. ఇది మనసును కుదిపేస్తుంది. మనవాళ్లు చనిపోతుంటే ఎన్నిసార్లు మానంగా, క్రీడా భావనతో ఉండమంటారా? ఇక చాలు. ఈసారి అలా ఉండదు' అని శ్రీవాత్సవ్ రాసుకొచ్చాడు. అయితే ఇరుదేశాల మధ్య భద్రతా కారణాల వల్ల భారత్- పాక్ మధ్య 2013 నుంచి ద్వైపాక్షిక సిరీస్‌లు లేవు. ఈ దాయాది దేశాలు కేవలం ఐసీసీ టోర్నమెంట్‌ల్లోనే పోటీ పడుతున్నాయి. ఇక టీమ్‌ఇండియా చివరిసారిగా 2008లో పాకిస్థాన్‌లో పర్యటించింది. కాగా, కశ్మీర్ పహల్గామ్ ప్రాతంలోని బైసరన్ లో మంగళవారం పర్యాటకులపై ఉగ్రవాదులు కాల్పులకు తెగబడ్డారు. ఈ దాడిలో 28మంది టూరిస్టులు మృతి చెందగా, మరో 20 మందికి పైగా గాయపడ్డారు. ఈ దాడిని రాష్ట్రపతి ముర్ము, ప్రధాని మోదీ సహా పలువురు తీవ్రంగా ఖండించారు.



# బ్రేకుల్లేని బుల్డోజర్.. సాయి సుదర్శన్

కాటేరమ్మ కొడుకులు వస్తుంటారు.. పోతుంటారు.. కానీ ఈ సలారోడు మాత్రం వస్తే పాతుకుపోతాడు. ఫామ్ కోల్పోవడం అన్న మాటుండదు. బరిలోకి దిగితే ప్రత్యర్థులు బెంబేలెత్తిపోవాల్సిందే. మరి మేము ఎవరి గురించి మాట్లాడుతున్నాం అని అనుకుంటున్నారా.? అతడు మరెవరో గుజరాత్ ఓపెనర్ సాయి సుదర్శన్. ఐపీఎల్ 2025లో గుజరాత్ వరుస విజయాలు సాధిస్తోందంటే.. దానికి మూలకారణం సాయి సుదర్శన్. ఓపెనర్‌గా దిగి మంచి ఇన్నింగ్స్‌లు ఆడుతూ.. తన జట్టుకు అద్భుత విజయాలను అందించడంలో కీలక పాత్ర పోషిస్తున్నాడు ఈ లెఫ్ట్ హ్యాండ్ బ్యాటర్. మంగళవారం కోల్‌కతా నైట్ రైడర్స్‌తో జరిగిన మ్యాచ్‌లో ఈ లెఫ్ట్ హ్యాండ్ బ్యాటర్ మరో అర్ధ సెంచరీతో అదరగొట్టాడు. ఇప్పటిదాకా మొత్తం 8 మ్యాచ్‌లు ఆడిన గుజరాత్ 6 మ్యాచ్‌లు గెలిచి.. కేవలం 2 మ్యాచ్‌లు మాత్రమే ఓడిపోయింది. పాయింట్ల పట్టికలో 12 పాయింట్లతో అగ్రస్థానంలో నిలిచింది. 74, 63, 49, 5, 82, 56, 36, 52.. సుదర్శన్ ఈ సీజన్‌లో మొత్తంగా 8 మ్యాచ్‌లు ఆడి.. 417 పరుగులు చేశాడు. ఇందులో 5 అర్ధ సెంచరీలు ఉండగా.. అత్యధిక వ్యక్తిగత స్కోర్ 82గా ఉంది. అలాగే

ఈ ఇన్నింగ్స్‌లలో మొత్తంగా 42 ఫోర్లు, 15 సిక్సర్లు బాదాడు. ఆరెంజ్ క్యాప్‌ను సొంతం చేసుకున్నాడు. మిగిలిన డొమెస్టిక్ ఆటగాళ్ల కంటే సుదర్శన్ మిస్టర్ కన్సిస్టెంట్‌గా ఐపీఎల్‌లో కొనసాగుతున్నాడని మాజీ క్రికెటర్లు ప్రశంసలు కురిపించారు. కచ్చితంగా ఇంగ్లాండ్‌తో టెస్టు సిరీస్‌కు బీసీసీఐ సాయి సుదర్శన్‌ను ఎంపిక చేయాలని క్రికెట్ ఫ్యాన్స్ కోరుకుంటున్నారు.

# రాహుల్ అద్భుతమైన బ్యాటింగ్

ఇండియన్ ప్రీమియర్ లీగ్ 2025లో భాగంగా 40వ మ్యాచ్‌లో, ఢిల్లీ క్యాపిటల్స్ లక్నో సూపర్ జెయింట్స్‌ను 8 వికెట్ల తేడాతో ఓడించింది. టాస్ ఓడిపోయి ముందుగా బ్యాటింగ్ చేసిన లక్నో సూపర్ జెయింట్స్, ఐడెన్ మార్క్రామ్ తుఫాను హాఫ్ సెంచరీతో 20 ఓవర్లలో 6 వికెట్ల నష్టానికి 159 పరుగులు చేసింది. ఇక ఛేజింగ్‌లో అభిషేక్ పోరెల్, కేఎల్ రాహుల్ అద్భుతమైన బ్యాటింగ్ ఆధారంగా ఢిల్లీ 160 పరుగుల లక్ష్యాన్ని సులభంగా చేరుకుంది. ఈ విజయంతో ఢిల్లీ క్యాపిటల్స్ పాయింట్ల పట్టికలో భారీ ఆధిక్యాన్ని సాధించింది.అక్షర్ పటేల్ కెప్టెన్సీలో, ఢిల్లీ క్యాపిటల్స్ ప్రదర్శన అద్భుతంగా ఉంది. ఐపీఎల్ 2025లో తమ 8వ మ్యాచ్ ఆడుతున్న ఢిల్లీ.. ఈ సీజన్‌లో ఆరో విజయాన్ని సాధించింది. ఇప్పటి వరకు ఆడిన 8 మ్యాచ్‌ల్లో కేవలం రెండు మ్యాచ్‌ల్లో మాత్రమే ఓడిపోయింది. ఈ విజయంతో ఢిల్లీ ఇప్పుడు 12 పాయింట్లకు చేరుకుంది. కానీ, ఇప్పటికీ రెండవ స్థానంలో ఉంది. ఎందుకంటే, గుజరాత్ మొదటి స్థానంలో ఉంది. దీని నికర రన్ రేట్ ప్రస్తుతం ఢిల్లీ కంటే కొంచెం మెరుగ్గా ఉండడమే ఇందుకు కారణం. ఈ టోర్నమెంట్‌లో లక్నో సూపర్ జెయింట్స్ కెప్టెన్ రిషబ్ పంత్ మిశ్రమ ప్రదర్శన కనబరిచాడు. ఈ సీజన్‌లో పంత్ సేన ఇప్పటివరకు 9 మ్యాచ్‌లు ఆడింది. ఇందులో 5 మ్యాచ్‌లు గెలిచి 4 మ్యాచ్‌ల్లో ఓడిపోయింది. పాయింట్ల పట్టికలో ( 10 పాయింట్లతో ఐదవ స్థానంలో కొనసాగుతోంది. లక్నోకు ప్లేఆఫ్స్‌కు అర్హత సాధించాలంటే, ఆ జట్టు మిగిలిన మ్యాచ్‌లలో కనీసం 4 మ్యాచ్‌లను గెలవాల్సి ఉంటుంది. అయితే, ఇది అంత సులభం కాదు. ఎందుకంటే, తదుపరి కొన్ని మ్యాచ్‌లు లక్నో వెలుపల జరగనున్నాయి. ఢిల్లీ క్యాపిటల్స్ విజయంతో, ప్లేఆఫ్స్ కోసం రేసు గతంలో కంటే మరింత ఆసక్తికరంగా మారింది. గుజరాత్ టైటాన్స్, ఢిల్లీ జట్లు 12 పాయింట్లతో మొదటి, రెండవ స్థానాల్లో ఉన్నాయి. అయితే నంబర్ 3, నంబర్ 4 స్థానాల కోసం పోరాటం ఇంకా కొనసాగుతోంది. ముంబై ఇండియన్స్, లక్నో సూపర్ జెయింట్స్, పంజాబ్ కింగ్స్, రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు జట్లు ఇంకా అగ్రస్థానానికి చేరుకునే అవకాశం ఉండగా, డిఫెండింగ్ ఛాంపియన్స్ కోల్‌కతా కూడా ప్లేఆఫ్ రేసులో కొనసాగుతోంది. అదే సమయంలో, రాజస్థాన్ రాయల్స్, చెన్నై సూపర్ కింగ్స్ ఇప్పటివరకు 6 మ్యాచ్‌ల్లో ఓడిపోయాయి. దీంతో ప్లేఆఫ్స్‌కు చేరుకోవాలనే ఈ రెండు జట్ల కల దాదాపుగా ముగిసినట్లే.



# ముక్కురాజు మాస్టర్ వేసిన పునాది చాలా గొప్పది: ఆర్ నారాయణమూర్తి

**ముక్కురాజు మాస్టర్ లేకపోతే ఫిల్మ్ ఫెడరేషనే లేదు: తమ్మారెడ్డి భరద్వాజ**

**ఘనంగా ముక్కురాజ్ మాస్టర్ విగ్రహావిష్కరణ వేడుక**

**టీఎఫ్‌టీడీడీఏ ఏర్పాటై 35 ఏళ్లు పూర్తయిన సందర్భంగా విగ్రహావిష్కరణతో వ్యవస్థాపక అధ్యక్షుడిని గౌరవించుకున్న సభ్యులు**

**తెలుగు ఫిల్మ్ అండ్ టీవీ డాన్సర్ అండ్ డాన్స్ డైరెక్టర్స్ అసోసియేషన్(టీఎఫ్‌టీడీడీఏ) వ్యవస్థాపక అధ్యక్షుడు సాయిరాజు రాజంరాజు**

అలియాస్ ముక్కురాజు మాస్టర్ విగ్రహ ఆవిష్కరణ వేడుక బుధవారం ఉదయం ఘనంగా జరిగింది. టీఎఫ్‌టీడీడీఏ కార్యాలయం వద్ద ఏర్పాటు చేసిన ముక్కు రాజు మాస్టర్ విగ్రహాన్ని ప్రముఖ దర్శకని ర్మాత ఆర్ నారాయణ మూర్తి ముఖ్య అతిథిగా హాజరై ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఫిల్మ్ ఛాంబర్ అధ్యక్షుడు భరత్ భూషణ్, దర్శకుల సంఘం అధ్యక్షుడు వీరశంకర్, ఫిల్మ్ ఛాంబర్ ప్రధాన కార్యదర్శి దామోదర ప్రసాద్, దర్శక నిర్మాత తమ్మారెడ్డి భరద్వాజ, వల్లభనేని అనిల్ కుమార్, టీఎఫ్‌టీడీడీ అధ్యక్షుడు జోసెఫ్ ప్రకాశ్, ప్రధాన కార్యదర్శి దేవర శ్రీనివాస్, ఇతర కమిటీ సభ్యులు పాల్గొన్నారు. డాన్సర్స్ యూనియన్ ఏర్పాటై 35 ఏళ్లు పూర్తయిన సందర్భంగా ముక్కురాజు మాస్టర్ విగ్రహాన్ని ఆవిష్కరించినట్లు టీఎఫ్‌టీడీడీఏ అధ్యక్షుడు జోసెఫ్ ప్రకాష్ తెలిపారు.

విగ్రహ ఆవిష్కరణ అనంతరం.. ముఖ్య అతిథి ఆర్ నారాయణమూర్తి మాట్లాడుతూ..''ఈ మహానుభావుడి విగ్రహాన్ని ఆవిష్కరించే మహాభాగ్యాన్ని నాకు కల్పించిన అసోసియేషన్ పెద్దలు ప్రెసిడెంట్ జోసెఫ్ ప్రకాష్ గారికి, ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్ దేవర గారికి, ట్రెజరర్ బి. మనోహర్ గారికి, మొత్తం సభ్యులందరికీ నా వందనాలు. ఈ అసోసియేషన్ ఇంత గొప్పగా అవడానికి కారణం ముక్కురాజు మాస్టర్. కొత్తవాళ్లను ఎంకరేజ్ చేయడంలో ముక్కురాజు మాస్టర్ నంబర్ వన్. ఆయనలోని మానవీయకోణానికి శిరస్సువంచి నమస్కారం చేస్తున్నా. ఎంతోగొప్పతనం ఉన్న మంచి మనిషి. 24 క్రాఫ్ట్ వస్తేనే ఇండస్ట్రీ అభివృద్ధి సాధ్యం. తెలుగు సినిమా హాలీవుడ్ సినిమాలను తలదన్నే స్థాయికి వచ్చిందంటే దానికి కారణం ఇలాంటి మహానుభావులే. 24 క్రాఫ్ట్స్ ఫెడరేషన్ ఏర్పాటు కోసం 1991లో ముక్కురాజు మాస్టర్ వేసిన పునాది డ్యాన్సర్స్ అసోసియేషన్ స్థాపించడం. ఆ తర్వాత ఒక్కో యూనియన్ వచ్చాయి. నా ప్రతి సినిమాలోనూ ముక్కురాజు మాస్టర్ పని చేశారు. అందుకే నాకు ఇవాళ ఆయన విగ్రహాన్ని ఆవిష్కరించే అదృష్టం కలిగింది. అసోసియషన్‌లో ప్రస్తుతం 600 మంది డ్యాన్సర్స్ ఉన్నారంటే ముక్కురాజు మాస్టర్ వేసిన బలమైన పునాదే కారణం. సినీ పరిశ్రమలోని కార్మికులందరికీ చిత్రపురి



కాలనీలో పక్కా ఇళ్లు కట్టించి ఇవ్వాలని సీఎం రేవంత్ రెడ్డికి విన్నవిస్తున్నా.'' అని చెప్పారు.

ఈ సందర్భంగా దర్శకనిర్మాత తమ్మారెడ్డి భరద్వాజ మాట్లాడుతూ..''ముక్కురాజు మాస్టర్ లేకపోతే ఈరోజు ఫిల్మ్ ఫెడరేషన్ లేదు. డ్యాన్సర్స్ యూనియన్, ఫైటర్స్ యూనియన్ లేకుండా ఫెడరేషన్ పూర్తి అయ్యేది కాదు.
ఆ టైమ్‌లో ఏ నమ్మకంతోనో ముక్కురాజు మాస్టర్ వచ్చి డ్యాన్సర్స్ యూనియన్ స్టార్ట్ చేశారు. వీళ్ల కష్టంతోనే ఇవాళ అసోసియేషన్ ఉంది. ముక్కురాజు మాస్టర్ గారిని ప్రతి సినిమాతో ఆర్. నారాయణమూర్తి గారు ఎంకరేజ్ చేశారు. అలాంటి ముక్కురాజు గారికి అసోసియేషన్ ఆఫీస్ వద్ద విగ్రహం పెట్టడం సంతోషంగా ఉంది. మన డ్యాన్సర్స్ ప్రస్తుతం జాతీయస్థాయిలో పేరు తెచ్చుకుంటున్నారు. ముక్కురాజు మాస్టర్ విగ్రహాన్ని ఏర్పాటు చేసిన ఈ కమిటీకి అభినందనలు.'' అని చెప్పారు.

దామోదర్ ప్రసాద్ మాట్లాడుతూ..''ముక్కురాజు మాస్టర్ గారిని నేను 1986లో కలిశాను. నాకున్న టెంపర్‌కు ఒక డ్యాన్సర్‌తో గొడవ జరిగితే ఆయన వచ్చి సెటిల్ చేశారు. అప్పటి నుంచి ఆయనతో పరిచయం ఏర్పడింది. ముక్కురాజు మాస్టర్ గారు పూనుకోవడంతోనే ఇప్పుడు అసోసియేషన్ ఇక్కడ ఉంది. వాళ్లు గొప్ప ఆశయాలతో పని చేశారు. వాళ్ల ఆశయాలను ముందుకు తీసుకెళ్లాలని కోరుతున్నా. అందరూ ఏకతాటిపైకి వచ్చి సమస్యలను పరిష్కరించుకోవాలంటే ఛాంబర్ సహకారం మీకు ఎప్పుడూ ఉంటుంది.'' అని తెలిపారు.

దర్శకుల సంఘం అధ్యక్షుడు వీరశంకర్ మాట్లాడుతూ..''చరిత్రను మర్చిపోకుండా చరిత్రకారులను స్మరించుకోవడం నిజంగా డాన్సర్ యూనియన్ అభినందనీయులు. ముక్కురాజు మాస్టర్ లేకపోతే ఈ యూనియన్ లేదు. అలాంటి మహాపురుషుడిని ఈ విగ్రహం పెట్టి అమరుడిని చేశారు. మనస్ఫూర్తిగా డ్యాన్సర్ యూనియన్ అందరికీ అభినందనలు'' అని తెలిపారు.

ఫిల్మ్ ఛాంబర్ అధ్యక్షుడు భరత్ భూషణ్ మాట్లాడుతూ..''ఈ కార్యక్రమాన్ని చేపట్టిన ఈ డ్యాన్సర్స్ అసోసియేషన్‌కు ఫిల్మ్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ అసోసియేషన్ సంపూర్ణ సహకారం ఉంటుంది. ఎలాంటి సమస్య వచ్చినా ఆదుకుంటాం'' అని తెలిపారు.

అమ్మిరాజు మాట్లాడుతూ..''ఇండస్ట్రీలోని 24 క్రాఫ్ట్‌లో చాలా తక్కువ యూనియన్స్‌కు ఇలాంటి అద్భుతమైన సొంత భవనాలున్నాయి. ఇదంతా డాన్సర్స్ అసోసియేషన్ గొప్పతనం.
ఆర్ నారాయణమూర్తి గారి చేతుల మీదుగా ముక్కురాజు మాస్టర్ విగ్రహావిష్కరణ చేయడం సంతోషంగా ఉంది. డాన్సర్స్ యూనియన్‌కు నా అభినందనలు.'' అని తెలిపారు.

ముక్కురాజు మాస్టర్ విగ్రహావిష్కరణ అనంతరం ఆయన పేరుతో క్రికెట్ టోర్నమెంట్ నిర్వహిస్తామని అసోసియేషన్ సభ్యులు ప్రకటించారు. ఈ కార్యక్రమంలో టీఎఫ్‌టీడీడీఏ ఉపాధ్యక్షులు M. బసవరాజు, K. సురేష్, జాయింట్ సెక్రెటరీలు సిరిగినేడి రామకృష్ణ, G.బాల కృష్ణ, కార్యవర్గ సభ్యులు K. కోకిల, K. శ్రీదేవి, K. సతీష్ గౌడ్, K. చిన్నా, P. సదానందం, P. సురేష్, P. నరసింహుడు, G. మహేశ్ కుమార్ పాల్గొన్నారు.

# జింఖానా' కంటెంట్ అదిరిపోయింది. తెలుగులో కూడా బిగ్గెస్ట్ హిట్ అవుతుంది

## ప్రీరిలీజ్ ఈవెంట్ లో బ్లాక్ బస్టర్ డైరెక్టర్ హరీష్ శంకర్

మలయాళ బ్లాక్‌బస్టర్ ప్రేమలుతో అలరించిన నస్లెన్ 'జింఖానా'తో ప్రేక్షకుల ముందుకు వస్తున్నారు. ఖలీద్ రెహమాన్ దర్శకత్వం వహించిన ఈ



చిత్రం ఇప్పటికే మలయాళంలో బాక్సాఫీస్ వద్ద బిగ్ హిట్ అయ్యింది. ఖలీద్ రెహమాన్, జోబిన్ జార్జ్, సమీర్ కారత్, సుబీష్ కన్నంచెరి ఈ చిత్రాన్ని నిర్మించారు.
ఇప్పుడీ స్పోర్ట్స్-ప్యాక్డ్, యూత్‌ఫుల్ ఎంటర్‌టైనర్ ఏప్రిల్ 25న తెలుగు థియేటర్లలోకి రానుంది. ఈ సందర్భంగా మేకర్స్ ప్రీరిలీజ్ ఈవెంట్ నిర్వహించారు. బ్లాక్ బస్టర్ డైరెక్టర్ హరీష్ శంకర్ చీఫ్ గెస్ట్ గా హాజరైన ఈ వేడుక చాలా గ్రాండ్ గా జరిగింది.

ప్రీరిలీజ్ ఈవెంట్ లో బ్లాక్ బస్టర్ డైరెక్టర్ హరీష్ శంకర్ మాట్లాడుతూ.. అందరికీ నమస్కారం. 'జింఖానా' టీం అందరికీ కంగ్రాట్స్. ఈ సినిమా మలయాళంలో బ్లాక్ బస్టర్. ఈ సినిమాని సుబ్బారెడ్డి గారు తెలుగులో రిలీజ్ చేస్తున్నారు. ఆల్ ది బెస్ట్. డైరెక్టర్ ఖలీద్ రెహమాన్ బాక్సర్. కాబట్టే ఇలాంటి సినిమాని అద్భుతంగా తీయగలిగాడు. ట్రైలర్ లో షాట్స్ చాలా బావున్నాయి. తన ఫస్ట్ సినిమా చాలా బావుంటుంది. అది నా ఆల్ టైం ఫేవరేట్. ఈ సినిమా కూడా పెద్ద హిట్. నైజాం శశిగారు చేస్తున్నారు కాబట్టి ఇంక తిరుగువుండదు. ఈ సినిమాని పెద్ద హిట్ చేయాలని కోరుకుంటున్నాను. నాకు సినిమా కంటెంట్ నచ్చితే భాష, చిన్న సినిమా పెద్ద సినిమా అనే తేడా లేకుండా ప్రమోట్ చేయడానికి ముందు వుంటాను. ఈ సినిమా ట్రైలర్ నాకు చాలా నచ్చింది. నస్లెన్ అద్భుతమైన పెర్ఫార్మ్. ఈ సినిమాని అందరూ థియేటర్స్ కి వెళ్లి చూడాలని కోరుకుంటున్నాను. ఏప్రిల్ 25న థియేటర్స్ లో చూడండి. తప్పకుండా ఎంజాయ్ చేస్తారు'అన్నారు.

డైరెక్టర్ అనుదీప్ మాట్లాడుతూ.. అందరికీ నమస్కారం. నస్లెన్ కి కంగ్రాట్స్. ఈ సినిమా చాలా బావుంది. నేను చూశాను. స్పోర్ట్స్ కామెడీ చాలా బాగా తీశారు. తప్పకుండా మీరంతా మిస్ కాకుండా చూస్తారని కోరుకుంటున్నాను'అన్నారు.

మైత్రీ డిస్ట్రిబ్యూటర్ శశిధర్ రెడ్డి మాట్లాడుతూ.. అందరికీ నమస్కారం. సుబ్బారెడ్డి గారు ఈ సినిమా నైజం డిస్ట్రిబ్యూషన్ కి మాకు అవకాశం కల్పించడం ఆనందంగా వుంది. మంజుమల్ బాయ్స్ తర్వాత అంతటి విజయం సాధిస్తుందని నమ్ముతున్నాం. తెలుగు ఆడియన్స్ మంచి సినిమాని ఆదరిస్తారు. మలయాళంలో ఈ సినిమా ఎంతటి ఘన విజయం సాధించిందో ఇక్కడ కూడా అలాంటి పెద్ద విజయం సాధిస్తుంది'అన్నారు

డైరెక్టర్ ఖలీద్ రెహమాన్ మాట్లాడుతూ.. అందరికీ నమస్కారం. నా గత సినిమాని ఎలా ఆదరించారో ఈ సినిమాని కూడా అలానే ఆదరిస్తారని కోరుకుంటున్నాను. ఇది స్పోర్ట్స్ కామెడీ ఫిల్మ్. చాలా మంచి యాక్షన్ సీక్వెన్స్ లు పాటలు వుంటాయి. ఖచ్చితంగా ఆడియన్స్ ఎంజాయ్ చేస్తారు. ఈ సినిమాని డిస్ట్రిబ్యూషన్ చేస్తున్న సుబ్బారెడ్డి గారికి థాంక్ యూ.

హీరో నస్లెన్ మాట్లాడుతూ..అందరికీ నమస్కారం. ప్రేమలు సినిమాకి తెలుగు ప్రేక్షకులు ఇచ్చిన సపోర్ట్ మర్చిపోలేను. ఈ వేడుకకు వచ్చిన హరీష శంకర్ గారికి అనుదీప్ గారికి సాగర్ గారికి థాంక్ యూ. 'జింఖానా' స్పోర్ట్స్ కామెడీ ఫిల్మ్. ఇది హీరో సెంట్రిక్ ఫిలిం కాదు.. టీం వర్క్. ఇందులో అందరూ హీరోలే. ఇక్కడ రెస్పాన్స్ కోసం ఈగర్ గా ఎదురుచూస్తున్నాను'అన్నారు.

డైరెక్టర్ సాగర్ కే చంద్ర మాట్లాడుతూ.. అందరికీ నమస్కారం. సుబ్బారెడ్డి గారు ఈ సినిమాని తెలుగులో రిలీజ్ చేస్తున్నారు. ఇది నాకు హోం బ్యానర్ లాంటింది. ఈ సినిమా పెద్ద సక్సెస్ కావాలని కోరుకుంటున్నాను. నస్లెన్ ప్రేమలు నాకు చాలా ఇష్టం. ఈ సినిమా కూడా పెద్ద విజయం సాధించాలి. ఖలీద్ రెహమాన్ గత సినిమాలు చూశాను. ఈ సినిమా కూడా అక్కడ పెద్ద హిట్ అయ్యింది. ఇక్కడ కూడా పెద్ద హిట్ కావాలని కోరుకుంటున్నాను'అన్నారు.

డైరెక్టర్ సుజీత్ మాట్లాడుతూ.. అందరికీ నమస్కారం. నస్లెన్ ప్రేమలు పెద్ద బ్లాక్ బస్టర్. ఈ సినిమా దాని కంటే పెద్ద బ్లాక్ బస్టర్ కావాలని కోరుకుంటున్నాను' అన్నారు

డైరెక్టర్ సందీప్ మాట్లాడుతూ.. అందరికీ నమస్కారం. ఖలీద్ రెహమాన్ సినిమాలు చాలా ఎంటర్‌టైనింగ్ గా వుంటాయి. నస్లెన్ ప్రేమలు తెలుగులో పెద్ద హిట్ అయ్యింది. ఈ సినిమా కూడా ఇక్కడ బిగ్ బ్లాక్ బస్టర్ అవుతుందనే నమ్మకం వుంది'అన్నారు.

యాక్టర్ బేబీ జీన్ మాట్లాడుతూ.. అందరికీ నమస్కారం. మీ అందరికి ఈ సినిమా నచ్చుతుందని ఆశిస్తున్నాను. ఖచ్చితంగా థియేటర్స్ లో చూడండి'అన్నారు.

యాక్టర్ లుక్మాన్ అవరన్ మాట్లాడుతూ.. అందరికీ నమస్కారం. హైదరాబాదుకి రావడం ఇదే తొలిసారి. మా సినిమాని చూడండి. ఖచ్చితంగా మిమ్మల్ని అలరిస్తుంది'అన్నారు.

యాక్టర్ సందీప్ ప్రదీప్ మాట్లాడుతూ..ఇది నాకు నాలుగో సినిమా. చాలా స్పెషల్ ఫిలిం. ఇందులో చాలా ఫన్ క్యారెక్టర్ ప్లే చేశాను. మీ అందరికీ సినిమా నచ్చుతుందని భావిస్తున్నాను. ఈ ఈవెంట్ లో మూవీ టీం అంతా పాల్గొన్నారు

# కోలీవుడ్ ఎంట్రీ ఇస్తున్న సుహాస్

టాలీవుడ్ యంగ్ హీరో సుహాస్ క్యారెక్టర్ ఆర్టిస్ట్ గా ఎంట్రీ ఇచ్చి అనతి కాలంలోనే బాగానే గుర్తింపు తెచ్చుకున్నాడు. దీంతో తొలిసారిగా 'కలర్ ఫోటో' మూవీతో హీరోగా ఎంట్రీ ఇచ్చాడు. మొదటి చిత్రంతోనే నటన పరంగా తెలుగు ప్రేక్షకులను కట్టిపడేశాడు. అలా వరుస అవకాశాలు అందుకుంటూ, సుహాస్ నటించిన చాలా సినిమాలు కూడా మంచి సక్సెస్ గా నిలిచాయి. దీంతో దర్శక నిర్మాతలు కూడా సుహాస్ తో సినిమాలు చేయడానికి మొగ్గు చూపుతున్నారు. తాజాగా హీరో సుహాస్‌కి సంబంధించిన ఒక వార్త వైరల్ గా మారింది. అదేమిటంటే కోలీవుడ్ నటుడు సూరి హీరోగా 'మండాడి' మూవీలో నటిస్తున్నాడు. ఇంతకు ముందు పలు విజయవంతమైన చిత్రాలను నిర్మించిన ఎల్‌రెడ్ కుమార్ తన ఆర్‌ఎస్ ఇన్ఫోటెయిన్‌మెంట్ పతాకంపై నిర్మిస్తున్న ఈ చిత్రానికి క్రియేటివ్ ప్రొడ్యూసర్ గా వ్యవహరిస్తుండగా, ఆయన శిష్యుడు, మణి మారన్ పుగళేంది కథ, దర్శకత్వం బాధ్యతలను నిర్వహిస్తున్నారు. నటి మహిమా నంబియార్ కథనాయికగా నటిస్తోంది. అయితే ఈ చిత్రం ద్వారా సుహాస్ కోలీవుడ్ కు పరిచయం అవుతున్నారట. ఈ మూవీలో సుహాస్ చాలా ముఖ్యమైన పాత్రలో నటించబోతున్నాడు. కాగా త్వరలో ఈ సినిమా షూటింగ్ ప్రారంభం కానుంది. దీంతో తాజాగా ప్రోమోను కూడా విడుదల చేశారు.



# చౌర్య పాఠం' యూనిక్ కంటెంట్ ఉన్న క్రైమ్-కామెడీ. ఖచ్చితంగా అందరినీ ఎంటర్ టైన్ చేస్తుంది: హీరో ఇంద్ర రామ్



బ్లాక్ బస్టర్ డైరెక్టర్ త్రినాథరావు నక్కిన తన అప్ కమింగ్ క్రైమ్-కామెడీ డ్రామా 'చౌర్య పాఠం'తో మూవీ ప్రొడక్షన్ అడుగుపెడుతున్నారు. యంగ్ ట్యాలెంటెడ్ ఇంద్రా రామ్‌ను హీరోగా పరిచయం చేస్తున్నారు. కార్తికేయ -2 మొదలైన చిత్రాలకు చందూ మొండేటి వద్ద అసోసియేట్ డైరెక్టర్‌గా పని చేసిన నిఖిల్ గొల్లమారి ఈ మూవీతో దర్శకునిగా పరిచయం అవుతున్నారు. నక్కిన నెరేటివ్ బ్యానర్‌పై రూపొందుతున్న ఈ మూవీకి వి చూడమణి సహ నిర్మాత. ఈ చిత్రం టీజర్ ట్రైలర్ థ్రిల్లింగ్ క్రైమ్, డార్క్ హ్యూమర్ బ్లెండ్ తో ఇప్పటికే బజ్ క్రియేట్ చేసింది. సాంగ్స్ సూపర్ హిట్‌అయ్యాయి. సమ్మర్ లో వన్ అఫ్ ది బిగ్గెస్ట్ అట్రాక్షన్ గా 'చౌర్య పాఠం' ఏప్రిల్ 25న థియేటర్లలోకి రాబోతోంది. ఈ సందర్భంగా హీరో ఇంద్ర రామ్ విలేకరుల సమావేశంలో సినిమా విశేషాలు పంచుకున్నారు.

**మీ నేపథ్యం ఏమిటి? ఈ సినిమా ఎలా మొదలైయింది ?**

-మాది విజయవాడ. అక్కడే చదువుకున్నాను. ఢిల్లీ యూనివర్సిటీ ఇంజనీరింగ్ చేశాను. చదువుతో పాటు జిమ్నాస్టిక్స్ డ్యాన్స్ నేర్చుకున్నాను. సినిమాలు అంటే చిన్నప్పటి నుంచి ఇష్టం. ఆ ఇంట్రస్ట్ ఇటు వైపు తీసుకొస్తుందని భావిస్తున్నాను. నక్కిన గారు ఈ ప్రొడక్షన్ హౌస్ పెడుతున్నారని తెలిసి ఆయన్ని కలిశాను. అలా ఈ జర్నీ మొదలైయింది. ఈ సినిమాలో కథే మెయిన్ హీరో. ఈ సినిమాని హానెస్ట్ గా చేశాం. నక్కిన త్రినాథ్ గారు చాలా పాషన్ తో ఈ సినిమాని నిర్మించారు. ఈ సినిమా ప్రమోషన్స్ లో కూడా ఆయన యాక్టివ్ గా వుంటున్నారు.

-ఇది రెగ్యులర్ ఫిల్మ్ కాదు. కథా రచయిత కార్తిక్ వాళ్ళ ఫాదర్ ఐజి గా పని చేశారు. ఇలాంటి కేసుని ఆయన టేకాఫ్ చేశారు. ఒక వీధిలో బ్యాంక్ వుంటే మరో వీధిలో రూమ్ ని తీసుకొని అక్కడ నుంచి టన్నల్ తవ్వి బ్యాంక్ లోకి చొరబడ్డ సంఘటన జరిగింది. దానికి ఫిక్షన్ జోడించి ఈ సినిమాని చేయడం జరిగింది.

**ఈ సినిమా కోసం ఎలాంటి హోం వర్క్ చేశారు?**

-చాలా హోం వర్క్ చేశాం. ఇలాంటి సినిమా చేయడానికి ఎలాంటి రిఫరెన్స్ వుండదు. ఆర్ట్ డైరెక్టర్ నాగేంద్ర ఈ సినిమాలో టన్నల్స్ క్రియేట్ చేయడానికి చాలా కేర్ తీసుకున్నారు. ఇదొక డిఫరెంట్ వరల్డ్. చాలా కష్టపడ్డాం. అది స్క్రీన్ పై కనిపిస్తుంది. ఇందులో ఒక ఫిక్షనల్ విలేజ్ ని క్రియేట్ చేయడం జరిగింది.

-ఇది చాలా డిఫరెంట్ జోనర్ సినిమా. అవుట్ పుట్ అద్భుతంగా వచ్చింది. ఖచ్చితంగా సినిమా ప్రేక్షకులకు నచ్చుతుందనే నమ్మకం వుంది.

**రాజీవ్ కనకాల గారి క్యారెక్టర్ ఎలా ఉండబోతోంది ?**

-రాజీవ్ కనకాల గారికి సినిమా కంటెంట్ చాలా నచ్చింది. ఇందులో ఆయన పాత్ర కూడా స్ట్రాంగ్ గా వుంటుంది. ఆయన కూడా సినిమా ప్రమోషన్స్ లో పార్ట్ కావడం ఆనందంగా వుంది.

**ఇంతకుముందు ఏమైనా సినిమాలు చేశారు?**

-నాకు రామ్ గోపాల్ వర్మ గారు ఇష్టం. సినిమా అవకాశం కోసం ఆయన దగ్గరికి వెళ్లాను. వంగవీటి సినిమా సమయంలో ఓ క్యారెక్టర్ ఇచ్చారు. అలాగే దర్శకుడు అజయ్ భూపతితో నాకు జర్నీ వుంది. ఆర్‌ఎక్స్ 100 నేను చేయల్సిన సినిమా. కానీ కొన్ని కారణాల వలన కుదరలేదు. కార్తికేయ అద్భుతంగా చేశాడు.

-నేను హీరోగానే కాకుండా కీ రోల్స్ చేయడానికి కూడా సిద్ధం. మంచి యాక్టర్ అనిపించుకోవడమ నా లక్ష్యం.

**హీరోయిన్ పాయల్ రాధకృష్ణ గురించి?**

-పాయల్ కి తెలుగు వచ్చు. దాంతో వర్క్ చేయడం ఇంకా ఈజీ అయ్యింది. తను మంచి యాక్టర్. ఇందులో తన పెర్ఫార్మెన్స్ అందరినీ ఆకట్టుకుంటుంది.

**డైరెక్టర్ నిఖిల్ గురించి?**

-డైరెక్టర్ నిఖిల్ చాలా క్లియర్ విజన్ వున్న డైరెక్టర్. ప్రతిది పర్ఫెక్ట్ గా రాసుకున్నారు. ప్రతిది ప్లాన్డ్ గా తీశారు.

-ఈ సినిమాకి విజయ సేతుపతి గారు, నాగచైతన్య గారు, వరుణ్ తేజ్ అన్న అందరూ సపోర్ట్ చేశారు. అలాగే సజ్జనార్ గారి ఇంటర్వ్యూ కూడా చాలా హెల్ప్ అయ్యింది.

-విజయ సేతుపతి గారు ట్రైలర్ చూసి సినిమాని తమిళ్ లో రిలీజ్ చేయమని చెప్పారు. దాదాపు అరగంట పాటు నాతో మాట్లాడారు. ఆయన ఇచ్చిన ప్రోత్సాహంతో తమిళ్ లో కూడా ఈ సినిమాని రిలీజ్ చేస్తున్నాం.

**నిర్మాత త్రినాథ్ నక్కిన గురించి?**

- త్రినాథ్ గారు సినిమాకి కావాల్సిన ప్రతిది ఫుల్ ఫ్లెడ్జ్ గా ఇచ్చారు. ఎక్కడా కాంప్రమైజ్ కాలేదు.

-ఏసియన్ సునీల్ గారు సినిమా ట్రైలర్ కంటెంట్ నచ్చి వాళ్ళే రిలీజ్ చేస్తున్నారు. ఈ రోజు బుకింగ్స్ ఓపెన్ చేస్తున్నాం.

-కోర్ట్, కమిటీ కుర్రాళ్లు సినిమాలు కూడా కొత్త వారితో తీసినవే. అవి మంచి విజయాల్ని సాధించాయి. ఈ సినిమా కూడా అలాంటి సక్సెస్ అవుతుందనే నమ్మకం వుంది. సెన్సార్ సభ్యులు సినిమాని అప్రిషియేట్ చేయడం చాలా ఆనందాన్ని ఇచ్చింది.

# ఘనంగా 'కర్మణి' మూవీ ప్రారంభోత్సవం

నాగమహేష్, రూపాలక్ష్మి, 'బాహుబలి' ప్రభాకర్, రచ్చ రవి తదితరులు ప్రధాన పాత్రల్లో, రమేష్ అనెగౌని దర్శకత్వంలో, మంజుల చవన్, రమేష్‌గౌడ్ అనెగౌని నిర్మాతలుగా, రామారాజ్యం మూవీ మేకర్స్, అనంతలక్ష్మి ప్రొడక్షన్స్ సంయుక్తంగా నిర్మిస్తున్న మూవీ



'కర్మణి'. ఈ మూవీ తాజాగా ఫిలింనగర్ దైవసన్నిధానంలో పూజా కార్యక్రమాలతో ఘనంగా ప్రారంభమైంది.
ఈ సందర్భంగా దేవుని చిత్రపటాలపై సీనియర్ నటుడు నాగమహేష్ క్లాప్ కొట్టారు. నిర్మాత మంజుల చవన్ కెమెరా స్విచాన్ చేశారు.2022లో డైరెక్టర్ రమేష్ అనెగౌని తెరకెక్కించిన 'మన్నించవా..' మూవీకి అప్పట్లో ప్రేక్షకుల నుంచి మంచి ఆధరణ లభించింది. అదే ఉత్సాహంతో, అదే టీమ్‌తో కలిసి చేస్తున్న తాజా క్రేజీ ప్రాజెక్ట్ 'కర్మణి'. ఈ సినిమా ప్రారంభోత్సవం సందర్భంగా ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో దర్శకుడు రమేష్ అనెగౌని మాట్లాడుతూ.. "ఫిలింనగర్ దైవసన్నిధానంలో ప్రారంభోత్సవం జరిగే సినిమాలు సూపర్ హిట్ కొడతాయి. ఈ సెంటిమెంట్ మా 'కర్మణి' సినిమాకు కూడా కలుగుతుందని విశ్వాసం ఉంది. మే మొదటి వారంలో తొలి షెడ్యూల్ ప్రారంభిస్తున్నాం. పూర్తి వివరాలు త్వరలోనే తెలియపరుస్తాం". అని అన్నారు. నిర్మాత మంజుల చవన్ మాట్లాడుతూ.. "ఫిలింనగర్ దైవసన్నిధానంలో మా 'కర్మణి' సినిమా ప్రారంభోత్సవం జరుపుకోవడం చాలా ఆనందంగా ఉంది. మంచి టాలెంట్ ఉన్న టీమ్‌తోనే సినిమా చేస్తున్నాం. ఇండస్ట్రీకి ఒక మంచి సినిమా అందిస్తామని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాం." అని అన్నారు.

Editor, Printed, Published and Owned by Sudheer Kumar, Printed at Ratna Graphics , # 2-3-703/7, Thirumala Nagar Colony, Opposite : Police Line , Amberpet, Hyderabad-500013, Published At H.NO. 6-3-553/G2, ClassicCourt Anexa, opp: NKM Grand, Erramanzil Colony, Somajiguda, Hyderabad-500038, T.S. E-Mail: info.southindiatimes@gmail.com. ,Contact :9000657700. RNI NO. APTEL/2012/46756